ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Khammam, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 213 పేజీలు: 10+4 వెల: 6.50

**1400కు పెరిగిన అఫ్ఘాన్ భూకంప మృతులు**

**నియంతలతో మోడీకి సావాసమా?: అమెరికా** 5లో

# వేగంగా రాజధాని నిర్మాణం

### కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా 'స్పెషల్ పర్పస్ వెహికల్' ఏర్పాటు

### 52వ సిఆర్‌డిఎ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు: సిఎం చంద్రబాబు

### అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్‌లైన్స్ నోటిఫికేషన్‌కు ఆమోదం

### కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం



మంగళవారం సిఆర్‌డిఎ అథార్టీ సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్దంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు.

రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్య మంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే >>2

# ఈస్ట్‌కోస్ట్ గేట్‌వేగా ఏపి సత్వర అభివృద్ధి

### లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళిక

### పోర్టులకు అనుసంధానంగా ఉన్న మూడు పారిశ్రామిక కారిడార్లు

### కార్గో అభివృద్ధికి విస్తృత ప్రణాళికలు: సిఎం చంద్రబాబు

### 62 మంది సిఇఒలతో సిఎం భేటీ

**విశాఖపట్నం సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** తూర్పు తీర మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా ఏపీ మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణా, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, కర్ణాటక తదితర రాష్ట్రాల హింటర్ ల్యాండ్ కార్గోను కూడా ఏపీ పోర్టుల ద్వారా రవాణా చేసేలా కార్యాచరణ చేపడుతున్నామని వివరించారు. మంగళవారం విశాఖలో జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్ కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీని లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపడుతున్నామని సీఎం స్పష్టం చేశారు. ఈస్ట్ కోస్టు గేట్ వేగా ఏపీ అత్యుత్తమ ప్రదేశమని అన్నారు. సదస్సు కంటే ముందు మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశవ్యాప్తంగా వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లిగ్ లో మౌలిక సదుపాయాల కల్పన, రోడ్డు, రైలు కనెక్టివిటీ, ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, షిప్ బిల్డింగ్, మారిటైమ్ లాజిస్టిక్స్ లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలతో పాటు వివిధ అంశాలను ప్రతిపాదించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ పోర్టుల ద్వారా 69 మిలియన్ టన్నుల మేర ఇనుప ఖనిజం, 11 మిలియన్ టన్నుల బొగ్గు, 5.5 మిలియన్ టన్నుల ఎరువుల రవాణా జరుగుతోందని సీఎం తెలిపారు. బల్క్ కార్గో >>2



### అమరావతిలో పర్యటించిన

# టోక్యో వర్సిటీ బృందం

### రాజధానిలో క్యాంపస్ ఏర్పాటుకు స్థలం పరిశీలించిన అధికారులు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబరు 2:** ప్రజారాజధాని అమరావతిలో జపాన్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ టోక్యో బృందం పర్య టించింది. బృందంలో టోక్యో వర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ యోషియుకి కజాయో, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హయాషి కయోరి, ప్రాజెక్టు స్పెషలిస్ట్ జేమ్స్ ఫెగాన్ ఉన్నారు. తొలుత జపాన్ బృందం అమరావతిలోని శాఖమూరు పరిసర ప్రాంతాలను సందర్శించారు. అమరావతిలో యూనివర్సిటీ ఏర్పాటుకు అనుకూలమైన భూములను అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ డ్రోన్, మ్యాప్ సహాయంతో జపాన్ బృందానికి వివరించారు. పూర్తి పర్యావరణసహితంగా, ప్రణాళికాబద్ధంగా ప్రపంచస్థాయి సదుపాయాలతో నిర్మిస్తున్న అమరావతిని గురించి అడిషనల్ కమిషనర్ జపాన్ బృందానికి వివరించారు. రాజధాని అమరావతిలో విద్యాసంస్థల ఏర్పాటుకు అనుకూలమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని జపాన్ బృందం ఈ >>2

# మహిళా శక్తి తెలుసుకోండి..

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మహిళలు, పురుషులు సమానమని నమ్మే పార్టీ, ప్రభుత్వం ఎన్డీయే, తెదేపా అని మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గంలోని కొప్పర్తి ఇండస్ట్రీయల్ హబ్‌లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్ ప్రారంభం అనంతరం అక్కడ పనిచేసే మహిళా సిబ్బందితో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఇక్కడ ఎంత మందికి ఇది మొదటి ఉద్యోగం, రెండోది, మూడోదో చేతులు పైకి ఎత్తాలి నా తొలి ఉద్యోగం బాగా గుర్తుంది. ఎండాకాలం సెలవుల్లో 3నెలలు పని చేయాలని బాబు చెప్పారు. ఇంటికి రానివ్వలేదు. అమెరికాలో జీఈ క్యాపిటల్ కంపెనీలో పనిచేశా. నా మొదటి బాస్ పేరు జాక్ అని కూడా గుర్తుందని తెలిపారు. జీవితంలో ఒకటి సాధించామని, సొంత కాళ్లపై నిలబడ గలనని అప్పుడు అనిపించింది. పాదయాత్రలో 226 రోజుల పాటు 3132కి.మీ నడిచా. చాలా మందిని కలిశా, ఎక్కడికి వెళ్లినా మాకు ఉద్యోగాలు కల్పించాలని అడిగారు. బాబు సూపర్ సిక్స్‌లో మేం ఇచ్చిన తొలి హామీ ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన. దీపం, తల్లికివం దనం, స్త్రీ శక్తి లాంటి హామీలు ఇచ్చాం. గంగాధర నెల్లూరులో నేను యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు ఓ తల్లిని కలిశాను. తన భర్త తాగుడుకు బానిసై చనిపోయాడని బజ్జీ కొట్టు నడుపుకుంటూ తన ఇద్దరు కుమారులను చది వించానని చెప్పారు. తమ కుమారులకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఏమీ వద్దని ఆమె చెప్పారు. కియా ఫ్యాక్టరీ వద్ద ఫొటో దిగేందుకు వెళ్తుండగా ఓ చెల్లి వచ్చి నన్ను కలిసింది. కియా అనుబంధ విభాగాల్లో ఉద్యోగం చేస్తున్నానని ఇప్పుడు తనకు నెలకు రూ.40వేలు జీతం వస్తోందని చెప్పారు. గతంలో గృహిణిగా ఉండగా ప్రస్తుతం కుటుంబాన్ని తానే పోషిస్తున్నానని చెల్లి గర్వంగా చెప్పారు. చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు చెప్పాలని ఆమె కోరారు. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా వంటి మాటలను విడనాడాలి. మహిళలు, పురుషులు సమానమని నమ్మే పార్టీ, ప్రభుత్వం ఎన్డీఏ, తెదేపా తెలుగుదేశం మహిళలను గౌరవించడంలో ఇంట్లోనే మొదలవుతుంది. చంద్రబాబు 1992లో చిత్తూరు జిల్లాలో హెరిటేజ్‌ను స్థాపించారు. సదరు కంపెనీని మా తల్లి భువనేశ్వరి సమర్థవంతంగా నడిపారు. అదే కంపెనీలో బ్రాహ్మణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పుడు నేను రోడ్లపై తిరుగుతున్నానంటే కారణం నారా బ్రాహ్మణి. నాక్రెడిట్ కార్డు బిల్లును >>2



### వారికి భారీగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం

### కొప్పర్తికి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత నాది

### టెక్సానా మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ప్రారంభం అనంతరం మహిళలతో మంత్రి లోకేష్ ముఖాముఖి

# ఇక టీచర్లకు టెట్ పాస్ తప్పనిసరి

### 2009 తర్వాత నియమితులైన వారంతా ఉత్తీర్ణులు కావలసిందే: సుప్రీం

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాహక్కు చట్టం(ఆర్‌టీఈ) అమల్లోకి వచ్చిన 2009 తర్వాత నియమితులైన టీచర్లు ఇక ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టోట్) ఉత్తీర్ణులు కావడం తప్పనిసరి. పదోన్నతి పొందాలన్నా టెట్ పాస్ కావల్సిందే. ఈ మేరకు తమిళనాడుకు సంబంధించిన కేసులో జస్టిస్ దీపాంకర్‌దత్త,జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం సోమవారం తీర్పు ఇచ్చింది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలపై ఈ తీర్పు ప్రభావం పడనుంది. తెలంగాణ విషయంలో 2012 డిఎస్సీనుండి టెట్ అమలవుతోంది. రాష్ట్రంలో 1.10లక్షల మంది టీచర్లు ఉండగా వారిలో 30వేల మంది రెండేళ్ళ లోపు టెట్‌పాస్ కావల్సి ఉంటుందని పాఠశాల విద్యాశాఖ అధికారులు >>2



# పవన్‌ది అడుగడుగునా సామాన్య పక్షం

### ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు సిఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'పవన్ ది అడుగడుగునా సామాన్యుడి పక్షం..,అణువుణువునా సామాజిక స్పృహ మాటల్లో పదును, చేతల్లో చేవ, మాటకు కట్టుబడే తత్వం..జన సైన్యానికి ధైర్యం..రాజకీయాల్లో విలువలకు >>2



తల్లి హీరాబెన్‌తో ప్రధాని మోడీ (ఫైల్)

# నా తల్లిని అవమానిస్తారా?

### ఇది దేశంలోని అందరు తల్లులను అగౌరవించినట్లే

### రాజకీయాలతో ఆమెకు ఏం సంబంధం!

### కాంగ్రెస్, ఆర్జేడిపై మండిపడిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆయన తల్లిపై కొందరు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై ప్రధాని తాజాగా స్పందించారు. ఇటీవలే బీహార్‌లో నిర్వహించిన సమావేశాల్లో >>2

# యూరియాపై ఆందోళన వద్దు

**విజయవాడ, సెప్టెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ప్రప్రధమంగా వాణిజ్య పంట రైతులను ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రత్యేకించి ఉల్లి రైతులు ఏమాత్రమూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం ఇప్పటికే కనీస మద్దతు ధరను ప్రకటించి దాదాపు 580 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేసి అన్ని రైతు బజార్లలో విక్రయాలను చేయడం మొదలు పెట్టిందన్నారు. యూరియా విషయంలో కూడా రైతులు ఏమాత్రము ఆందోళన చెందాల్సిన పనిలేదని, తగిన ప్రమాణంలో రైతులు అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో నేడు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా యూరియా పంపిణీ, ఉల్లి పంట కొనుగోలు, అరకు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన తెగుళ్ల నివారణపై సమగ్రంగా సమీక్షించి పలు ఆదేశాలను జారీ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది అదిక వర్షాల భయంతో కర్నూలు జిల్లాలో ఉల్లి రైతులు 30 రోజుల ముందుగానే ఒకే సారి దాదాపు 5700 మెట్రిక్ టన్నుల ఉల్లిపంటను తీయడం వల్ల ధరలు పడిపోయాయని, ఈ సమస్యపై గత నెల 28 వ తేదీన ముఖ్యమంత్రి సమీక్షించి కనీస మద్దతు ధరను కిలో రూ.12లను ప్రకటించి ఇప్పటి వరకూ దాదాపు 580 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఏ గ్రేడ్ తోపాటు లోగ్రేడ్ ఉల్లిని కూడా కొనుగోలు చేసి ఉల్లి రైతులను ఆదుకోవడం జరుగుచున్నదని, ఉల్లి రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. అదే విధంగా యూరియా విషయంలో కూడా రైతులు ఏమాత్రము >>2



### తగినంతగా రైతులందరికి పంపిణి

### 70% మార్క్‌ఫెడ్ ద్వారా అందజేస్తాం

### ఉల్లికి కనీస మద్దతు ధరతో 580 మె.ట. కొనుగోలు చేశాం

### తెగుళ్లు సోకిన కాఫీ రైతులకు పరిహారం: మంత్రి అచ్చెన్నాయుడు



మంగళవారం పులివెందులలో ఉల్లి రైతులతో మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

# కూటమి పాలనలో ఎవరికీ జరగని మేలు

### ఉల్లి, అరటి, చీనీ రైతులను నట్టేట ముంచుతున్న ప్రభుత్వం: మాజీ సిఎం జగన్

**పులివెందుల, సెప్టెంబరు 2, ప్రభాత వార్త:** పులివెందుల ,ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో దమ్ములేకే అప్రజా స్వామ్య విధానంలో ఎన్నికలు టీడీపీ ప్రభుత్వం నిర్వహించిందని ప్రజల వయోజన ఓటు హక్కును కాల రాసిందని ఖాకీ అండతో కూటమి ప్రభుత్వ అరాచకాలు పెరిగాయని కూటమి పాలనలో ఏ వర్గానికి మేలు జరగలేదు అని ఉల్లి ,అరటి,చీనీ రైతులను ప్రభుత్వం నట్టేట ముంచింది అని వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల రెండో రోజు పర్యటన లో భాగంగా ఉదయం ఇడుపులపాయకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లి తాళ్లపల్లి గ్రామం వద్ద కాన్వాయ్ దిగి ఉల్లి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధర చెల్లించకుండా ఉల్లి రైతుల జీవితాలతో ప్రభుత్వ ఆడుకొంటోందని కనీసం పంట సాగుకు అయ్యే కూలీ ఖర్చులు కూడా రావడంలేదని వెంటనే ప్రభుత్వం పులి రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని అలాగే చీని అరటి రైతులకు కూడా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఇడుపులపాయ లోని వైయస్సార్ సమాధివద్ద పార్టీ నాయకులతో కలిసి దివంగత నేత వైయస్సార్‌కు నివాళులర్పించారు. అనంతరం అంబకపల్లికి వెళ్తూ నల్లపరెడ్డి పల్లి గ్రామంలో ప్రజల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాబుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయనీ,రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్న పట్టించుకోలేదన్నారు.సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. నలుపు రెడ్డిపల్లి, ఎర్రబల్లి,కొత్తపల్లి పంచాయతీకి చెందిన >>2



మంగళవారం ఇడుపులపాయలో వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న వైయస్ షర్మిల

# ప్రజా సంక్షేమమంటేనే వైఎస్ఆర్

## కాంగ్రెస్ ఎపి ఛీఫ్ షర్మిల

**పులివెందుల, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం అంటేనే వైఎస్ఆర్ అని ఆయన ప్రవేశ పెట్టిన పథకాలే ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచేలా చేశాయని,దేశవ్యాప్తంగా రాజకీయనాయకులకు ప్రజా పాలన ఎలా చేయాలో చేసి చూపించి ఆదర్శంగా నిలిచారు అని వైఎస్ఆర్ చని పోయి 16 సంవత్సరాలైన కోట్లాది మంది ప్రజలు వైఎస్ఆర్ ను గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎపి ఛీఫ్ షర్మిలా అన్నారు. మంగళవారం ఇడుపుల పాటలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైయస్ షర్మిల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ది అద్భుతమైన జీవితం అని ఈ లోకం విడిచి 16 ఏళ్లు అయినా నేటికి ప్రజల గుండెల్లో సజీవంగా బ్రతికే ఉన్నారన్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాలు వైఎస్ఆర్ గుండెల్లోంచి పుట్టిన పథకాలు అన్నారు. వైఎస్ఆర్ కు ఇంత ఆదరణ ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలని చెప్పారు. వైఎస్ఆర్ అద్భుతమైన పథకాల వల్ల ఎంతో మంది లబ్ధి పొందారని చెప్పారు. వైఎస్ఆర్ చనిపోయిన వెంటనే ఆ బాధను జీర్ణించలేక రాష్ట్ర వ్యాప్తంగా 700 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు చనిపోయారని చెప్పారు. వైయస్ఆర్ తో పాటు మృతి చెందిన ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, వైఎస్ఆర్ అభిమానులకు తాను నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ బాషా, సింగం రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, శివ మోహన్ రెడ్డి, నరసింహులు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాల గరవం బాబు, సత్యసాయి ఉపాధ్యక్షుడు చిలమర్తురు మోహన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై ఆందోళన వద్దు

>> ఆందోళన చెందాల్సిన పనిలేదని మంత్రి విజ్ఞప్తి చేశారు. దాదాపు 22 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ సాగు ప్రారంభమైందని మరియు బఫర్ స్టాక్ తో కలిపి 6.59 లక్షల టన్నుల యూరియా అందులో ఉందని, ఇప్పటివరకు 5.64 లక్షల టన్నుల యూరియా పంపిణీ జరిగిందన్నారు. గతంలో 50:50 రేషియాలో కేటాయించే విదానానికి బదులుగా మన రాష్ట్రానికి వచ్చే యూరియాలో 70 శాతం మార్కుఫెడ్ ద్వారా రైతులకు అందజేయాలని మిగిలిన 30 శాతం ప్రైవేటు డీలర్లకు కేటాయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఈ విదానాన్ని అనుసరిస్తూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు మరియు ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు అవసరమైన యూరియాను తగిన ప్రమాణంలో పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు ఉందని, అయితే దాదాపు 20 ఎకరాల్లో అరకు కాఫీ తోటలకు కొత్తగా తెగులు సోకిందని, ఈ తెలుగు మరింత సోక కుండా ఈ పంటను వెంటనే నాశనం చేసి సంబందిత రైతులకు నష్టపరిహారాన్ని అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా మిర్చి, కోకో, నల్లబెర్లి, మామిడి తదితర వాణిజ్య పంటల విషయంలో కూడా ప్రభుత్వం కనీస మద్దతను ప్రకటించి ఆయా రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. మిర్చి పంట విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా కేంద్ర వ్యవసాయ మంత్రితో మాట్లాడి మిర్చి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ దాదాపు రూ.54కోట్లను నల్లబెర్లి రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని, మరో రూ.59 కోట్లను జమచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

త అదే విధంగా చిత్తూరు జిల్లాలో మామిడి రైతులను కూడా ఆదుకోవడం జరిగిందని, కోకో విషయంలో కూడా కేజీకి 50 పైసలు చొప్పున కొంత మేరకు రైతులకు సహాయం అందజేయడం జరిగిందని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే అన్ని వర్గాలకు చెందిన రైతులను ఆదుకోవడం జరుగుతుంటే, ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రతినిధులు అవగాహన లేకుండా ఇష్టానుసారం మాట్లాడుతూ రైతుల విషయంలో మెసలికన్నీరు కారుస్తుందన్న విషయాన్ని రాష్ట్రలోని రైతులు అందరూ గుర్తించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ఎవరికీ జరగని మేలు

>> ప్రజలు ప్రజాస్వామ్యం కూని మా ఓటు వేయనీయలేదు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్లకార్డును చూసిన జగన్మోహన్ రెడ్డి టిడిపి గతంలో నంద్యాల ఉప ఎన్నికల్లో ఇలానే దౌర్జన్యాలు చేసి గెలవడం జరిగింది అన్నారు. నంద్యాల లో ఒకటిన్నర సంవత్సరాల తర్వాత జరిగిన సాధారణఎన్నికల్లో 30 వేల మెజార్టీతో వైసిపి గెలుపొందడం జరిగిందన్నారు. అరా చకాలు దౌర్జన్యాలు అన్యాయం చేయాలని చూస్తే వచ్చే ఎన్నికల్లో దేవుడు ప్రజలు టిడిపిని బంగాళా ఖాతంలో కలిపేస్తారన్నారు. అంబకపల్లి గ్రామం నందు గంగమ్మ కుంట వద్ద ఎంపీ అవినాష్ రెడ్డి తో కలిసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జలహారతి నిర్వహించారు. అనంతరం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు రాత్రి 9గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎవరు అధైర్యపడవద్దు మీ కండగా నేను ఉండా ఈ అరాచకాలు దౌర్జన్యాలకు భయపడేది లేదని రానున్నవి మంచి రోజులని కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు.

# ఇక టీచర్లకు టెట్ పాస్ తప్పనిసరి

>> చెబుతున్నారు. ఈ నిర్దేశిత గడువులోపు టెట్ పాస్ కాకుండాఏ వారు ఉద్యోగం వదులుకోవాల్సి ఉంటుందని, అలాంటి వారిని విధిగా ఉద్యోగ విరమణ చేయించి, సంబంధిత బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాలను న్యాయ స్థానం ఆదేశించింది. ఒక వేళ 2009 తర్వాత నియమితులై పదవీ విరమణకు ఐదేళ్ళ లోపు సర్వీస్ ఉంటే వారికి టెట్ అవసరం లేదు. వారు పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ పాస్ కావల్సిందే. అయితే 2009 తర్వాత పదోన్నతి పొందినవారు టెట్ పేపర్-2 ఉత్తీర్ణులు కావాలా?లేదా?అన్న దానిపై స్పష్టత రావల్సి ఉంది.

# ఎసిబి కస్టడీకి మాజీ డిజి సంజయ్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఫైర్ సేఫ్టీ మాజీ డీజీ సంజయ్ ని కోర్టు ఆదేశాలను అనుసరించి మూడురోజుల పాటు ఎసిబి కస్టడీకి తీసుకుంది. జిల్లా జైలు నుంచి సంజయ్ ను ఆంధ్రప్రదేశ్ ఎసిబి అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఫైర్ సేఫ్టీ నిధుల దుర్వినియోగం కేసులో సంజయ్ ను ఎసిబి విచారిస్తోంది. వైద్య పరీక్షలు చేసిన తర్వాత విజయవాడ ఎసిబి కార్యాలయానికి తరలిం చారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ఎసిబి విచారణ కొనసాగిస్తామని ఎసీబీ అధికారులు తెలిపారు.

# వేగంగా రాజధాని నిర్మాణం

>> కొన్ని ప్రముఖ హోటళ్లకు భూములు కేటాయించామని, వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఈస్ట్‌కోస్ట్ గేట్‌వేగా ఎపి సత్వర అభివృద్ధి

>> రవాణాకు భారీ నౌకలు రాకపోకలు సాగించేలా 18 మీటర్ల లోతైన ఓడరేవులు తూర్పుతీరంలో ఏపీ మినహా మరెక్కడా లేవన్నారు. సముద్ర రవాణా పరంగా ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. పోర్టులకు అనుసంధానంగా మూడు పారిశ్రామిక కారిడార్లు కూడా ఏపీలో ఉన్నాయని తెలిపారు. పొరుగు రాష్ట్రం తెలంగాణా డ్రైపోర్టును ఏర్పాటు చేసి మచిలీపట్నం ద్వారా కార్గో రవాణా చేయాలని భావిస్తోందని అన్నారు. గోదావరి నది ద్వారా అంతర్గత జల రవాణా మార్గాలతో మహారాష్ట్ర, కర్ణాటక కూడా ఏపీలోని కొన్ని పోర్టుల ద్వారా సరకు రవాణా చేయాలని భావిస్తున్నట్టు సీఎం స్పష్టం చేశారు. ఇవన్నీ ఏపీకి ఉన్న సానుకూలతలని తెలిపారు. ప్రతీ పోర్టుకు కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్‌పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైలు మార్గాలను అనుసంధానించి ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ వ్యవస్థను రూపొందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వీటితో పాటు అంతర్గత జలరవాణా మార్గాలను కూడా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. గోదావరి, కృష్ణా నదుల ప్రవాహ మార్గాల్లో దాదాపు 1500 కిలోమీటర్ల మేర జల రవాణా మార్గాలను వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. కాకినాడచెన్నైల మధ్య పురాతనమైన బకింగ్ హామ్ కెనాల్ రవాణా మార్గాన్ని పునరుద్ధరిస్తామని సీఎం తెలిపారు. ఈ రవాణా మార్గాలను అనుసంధానించటం ద్వారా అతి తక్కువ రవాణా వ్యయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆపరేషనల్ గా ఉన్న పోర్టులు, కొత్తగా అందుబాటులోకి రానున్న పోర్టులతో రహదారులు, రైలు మార్గాలు, అంతర్గత జలరవాణా, ఎయిర్ కార్గో మార్గాలను అనుసంధానించేలా ప్రతీ పోర్టుకూ కనెక్టివిటి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని సీఎం వెల్లడించారు. రవాణా పరమైన అంశాలను నిర్వహించేందుకు వీలుగా ఏపీలో త్వరలోనే లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తక్కువ వ్యయంతోనే రైలు, రోడ్డు మార్గాలను పోర్టులకు అనుసంధానించే అవకాశం ఉందని తెలిపారు. పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవపోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు టౌన్ షిప్ లను కూడా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం వివరించారు. మూలపేట, మచిలీపట్నం, కాకినాడ, రామాయపట్నం ఇలా వివిధ పోర్టుల వద్ద పరిశ్రమల ఏర్పాటు, టౌన్ షిప్ ల కోసం 10 వేల ఎకరాల భూమి కూడా అందుబాటులో ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థతో పాటు ఈ రంగాల్లో నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యేలా లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీలు కూడా త్వరలో ఏర్పాటు అవుతాయని సీఎం తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతి సహా రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి ఎయిర్ కార్గో రవాణాకు కూడా అనువుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. మొత్తంగా జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం 3 శాతానికి పెంచుకునేందుకు అవకాశం ఉందన్నారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్లు, మరమ్మత్తులు, కంటైనర్లు, షిప్ రీసైక్లింగ్ లాంటి పరిశ్రమల ఏర్పాటుకు అవకాశముందని సీఎం స్పష్టం చేశారు. మారిటైమ్ లాజిస్టిక్స్ కు సంబంధించి 1520 మంది పారిశ్రామిక వేత్తలతో కూడిన సలహా బోర్డును కూడా ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. అంతకు ముందు మారిటైమ్ రంగంలోని ఆరు స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డీబీవీ స్వామి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఆ సంస్థ అధికారులు, జీఎఫ్ఎస్టీ వైస్ ఛైర్మన్ ఎస్.పి.టక్కర్ తదితరులు హాజరయ్యారు.




మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన వైఎస్ మెమోరియల్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, షర్మిల తదితరులు

# వాయవ్య బంగాళాఖాతంలోఅల్పపీడనం

**విజయవాడ,సెప్టెంబరు 2.ప్రభాతవార్తప్రతినిధి:** వాయువ్య బంగాళాఖాతంలోఅల్పపీడనం ఏర్పడింది.ఇది రాబోయే 24 గంటల్లో అదే ప్రాంతంలో మరింతగా బలపడే అవకాశంఉందని విపత్తుల నిర్వహణ సంస్థ. ఉందని ప్రఖర్ జైన్ ఎండీ,ఆతదుపరి 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా ఒడిశా మీదుగా కదిలే అవకాశం దీని ప్రభావంతో ఇవాళ శ్రీకాకుళం నుండి ఏలూరు జిల్లా వరకు అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలకు అవకాశం ఉంద మత్స్యకారులు వేటకు వెళ్ళారాది

# మహిళా శక్తి తెలుసుకోండి..

>> నా సతీమణి బ్రాహ్మణి కదు తున్నారు. మార్పు మన ఇంట్లో మొదలవ్వాలని నేను బలంగా నమ్ముతున్నాను అన్నారు. మహిళలకు మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. మీ పిల్లలను కూడా చూసుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. తల్లికి వందనం కూడా నా శాఖ కిందే వస్తుంది. ఉచిత బస్సులో ప్రయాణం చేసే వారు చేతులెత్తాలి. తల్లిని గౌరవించాలని చంద్రబాబు గారు చెబుతుంటారు. తల్లిని అవమానిస్తే ఎంత బాధపడతారో నేను చూశాను. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. కోలుకునేందుకు మూడు నెలల సమయం పట్టింది. మహిళలను గౌరవించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో తల్లి కాళ్లకు నమస్కారం పెట్టి కార్యక్రమాన్ని తీసుకువచ్చాం.
ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆసమాజం బాగుపడుతుంది. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ దగ్గర నుంచి చంద్రబాబు వరకు మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు, ఆస్తిలో సమాన హక్కు, మహిళలకు తిరుపతిలో ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసింది తెదేపా, ఎన్టీఆర్ మహిళలు సొంత కాళ్లపై నిలబడాలనేది మా లక్ష్యం. మిమ్మల్నందరినీ చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. 90 శాతం మందికి ఇది మొదటి ఉద్యోగం. శిక్షణ కూడా ఇచ్చారు. ఇక్కడ పని మానేయద్దు అన్నారు. ఇదే కొప్పర్తికి పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత నాది. భరత్ గారు, నేను కలిసి కట్టుగా పనిచేసి పరిశ్రమలు తీసుకువస్తాం. 50 శాతం ఎమ్మెల్యేలు మొదటి సారి గెలిచిన వారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. మాలో కలిసి ఉంది. రాష్ట్రాన్ని నెంబరు-1గా చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. మీరు మొదలు పెట్టిన ప్రయాణం ఆగకూడదు బాగా పనిచేయాలి. లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకోసం కష్టపడాలి. రాబోయే రోజుల్లో మెరుగైన అవకాశాలు కల్పిస్తాం. ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుంది. ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. కంపెనీ యాజమాన్యానికి కూడా ఏపీ ప్రజలతరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీకు అన్ని విధాలా అండగా ఉంటాం. ఏపీ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశలు కల్పించాలని కోరుతున్నా. ఏ సమస్య ఉన్నా మెసేజ్‌దూరంలో ఉంటానని చెప్పారు. అనంతరం మహిళా సిబ్బందితో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమం లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, బీసీ సంక్షేమ, చేనేత జౌళ్ల శాఖామంత్రి సవిత, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, సీనియర్ నేత పుత్తా నరసింహారెడ్డి, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌ది అడుగడుగునా సామాన్య పక్షం

>> పట్టం...అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు, కార్యకర్తలు,ప్రజల దీవెనలతో నిండు నూరేళ్ళూ వర్థిల్లాలి, పాలనలో, రాష్ట్రాభివృద్ధిలో మీ సహకారం మరువలేనిది' అని అన్నారు.

**పవన్ పీపుల్‌స్టార్‌గా ఎదిగారు:నారా లోకేష్:** వెండితెరపై అభిమానులను పవన్ కళ్యాణ్ పవర్ స్టార్‌గా అలరించారని మంత్రి లోకేష్ అన్నారు. జనహితమే అభిమతంగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన పీపుల్ స్టార్‌గా ఎదిగారని కొనియాడారు. ప్రజల కోసం తగ్గుతారు...ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు నెగ్గి తీరుతారని ప్రశంసించారు. సొంత తమ్ముడి కంటే ఎక్కువగా తనను పవన్ అభిమానిస్తారన్నారు. అండగా నిలుస్తున్న పవనన్నకు హృదయ పూర్వక శుభాకాంక్షలు అని లోకేష్ పేర్కొన్నారు.

**పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు:** ఏపీ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాన్‌కు పలువురు మంత్రులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేశారు. మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, డీఎస్‌బీవీ స్వామి, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యారాణి తదితరులు ఆయనకు విషెస్ చెప్పారు. అసాధారణ ప్రతిభ అంకితభావంతో సినీ ఇండస్ట్రీలో పవన్‌స్టార్‌గా ఎదిగారని కితాబిచ్చారు. ప్రజల అభిమానాన్ని చూరగొని నవ్యాంధ్ర నిర్మాణంలో భాగస్వాములయ్యారనానరు. పవన్ ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు కూడ పవన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ సినిమా రంగంలో తన ప్రతిభతో కోట్ల మంది అభిమానులను అలరించారని,..రాజకీయ రంగం లోనూ ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడే ధైర్యవంతుడు ఆయన అని అచ్చెన్నాయుడు కొనియాడారు. పవన్ ఎప్పుడూ సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆకాంక్షతో ఉంటారని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మంత్రి కందులదుర్గేష్ తెలిపారు.ఎమ్మెల్యేగా, మంత్రిగా తనకు అవకాశం కల్పించిన పవన్‌కి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.

# ఉచిత విద్యుత్ అంటేనే వైఎస్

## సాగును పండుగ చేసిన నేత

### రూపాయికే కిలో బియ్యం కూడా వైఎస్ పథకమే

### రాహుల్‌ను ప్రధానిని చేయడం ఆయన జీవితాశయం

### వైఎస్సార్ మెమోరియల్ అవార్డు కార్యక్రమంలో తెలంగాణ సిఎం రేవంత్

### డా. సుధ, డా. నాగేశ్వరరావులకు పురస్కారాలందించిన సిఎం

### డా. పాలేకర్‌కు రూ. 25 లక్షల అవార్డు ప్రదానం

**హైదరాబాద్,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఉచిత విద్యుత్ అంటే వెంటనే గుర్తొచ్చే పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించిన జన నేత వైఎస్ఆర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. విద్యా ర్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం, ఆరోగ్యశ్రీ పథకం, 108 ఇలాంటి ఎన్నో పథకాలు వైఎస్ఆర్ మదిలోనుంచి వచ్చాయన్నారు. లోక్‌సభలో ప్రతి పక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని ప్రధానినిచేయడమే తమ జీవితలక్ష్యమని వైఎస్ఆర్ గతంలోనే ప్రకటించారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మోమోమరియల్ అవార్డు- 2025 కార్యక్రమం మంగళవారం హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు హరియాణ మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెవిపి రామచంద్రరావు, మాజీ పిసిసిచీఫ్ రఘువీరా రెడ్డి పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయంలో విశిష్ట కృషి చేస్తున్న డాక్టర్ సుభాష్ పాలేకర్,డాక్టర్ సి సుధా, డాక్టర్ నాగేశ్వరరావుకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ అవార్డును ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు. రూ. 25 లక్షల అవార్డును డాక్టర్ సుభాష్ పాలేకర్‌కు ప్రధానం చేశారు. ఈ అవార్డు డబ్బులను కెవిపి మనుమళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే అన్నట్లుగా వైఎస్ ప్రభావితం చేశారని అన్నారు. ఉచిత విద్యుత్ పైన తొలి సంతకం చేయడంతోపాటు రైతుల విద్యుత్ బకాయిలను, వారి పైన పెట్టిన కేసులను వైఎస్ రద్దు చేశారని గుర్తు చేశారు. 2 రూపాయల కిలో బియ్యాన్ని రూపాయికే ఇచ్చిన ఘనత వైఎస్‌కే దక్కుతుందన్నారు. ఉచిత కరెంట్ అంటేనే వైఎస్ పేరు గుర్తుకు వస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం, పేదల రోగుల చికిత్సకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రారభించి.. ఎవరు అధికారంలోకి వచ్చినా కొనసాగించేలా చేశారని కొనియాడారు. ప్రస్తుతం తెలంగాణలో 3.10కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నా మన్నారు. అందులో వైఎస్ స్ఫూర్తి ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన 3 నెలలోనే 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామన్నాం.. 25,35,694 మంది రైతులకు 20,617 కోట్ల రుణ మాఫీ చేసి రుణ విముక్తి కల్పించామన్నారు. వరి వేస్తే ఉరే అని గత సిఎం అంటే.. మేం మాత్రం వరి వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చామన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతుల కోసం, వ్యవసాయం దండగ కాదు పండుగ అని చెప్పడానికి వైఎస్ పని చేశారన్నారు. కేవీపీ రామచంద్ర రావు లాగా ఉంటానని కొంతమంది నా దగ్గరకి వస్తున్నారన్నారు. ఈ తరానికి ఒకే వైఎస్, ఒకే కేవీపీ ఉంటారని.. వారికి ప్రత్యామ్నాయం లేదన్నారు. తప్పులను తన ఖాతాలో, మంచిని వైఎస్ ఖాతాలో కేవీపీ వేసేవారన్నారు. సర్వం త్యాగం చేయగల గుణం, సమస్యలను ఎదుర్కొనే శక్తి కేవీపీకి ఉందన్నారు.

**వైయస్ ఆలోచనలు, కాంగ్రెస్ భావజాలాన్ని అమలు చేస్తున్నాం : డిప్యూటీ సిఎం భట్టి**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను, కాంగ్రెస్ బావ జాలాన్ని రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన వైయస్‌స్మారక అవార్డుల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైయస్ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నామన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షలకు పెంచాం, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం,తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లురైతు భరోసా కింద అన్నదాతల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.ఇందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత వారి మిత్రులుగా అందరిపై ఉందని తెలిపారు. మిత్రుడుగా కెవిపి రామచంద్ర రావు ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ స్మార్క అవార్డుల పంపిణీ కార్యక్రమం అభినందనీయం, వైయస్,కెవిపి ఒకరికి మరొకరు మంచి మిత్రులుగా దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.కెవిపి మనవళ్లు25 లక్షల నగదు బహుమతిని వైయస్ స్మారక అవార్డుల పేరిట ఇవ్వడం అభినందనీయం, ఇంత పెద్ద మొత్తంలో నగదు బహుమతి ఇవ్వడం ఇదే ప్రథమం అని తాను భావిస్తున్నట్టు తెలిపారు.భవిష్యత్తులో కూడా వారి ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం వైయస్ మిత్రులు చేయాలని కోరారు.

# నా తల్లిని అవమానిస్తారా?

>> విపక్షాలు చనిపోయిన తన తల్లిని లక్ష్యంగా చేసుకున్నాయని మండిపడ్డారు. తన తల్లిని అవమానిస్తూ మాట్లాడారని, ఆమెకు అవమానం జరిగిందన్నారు. ఈ మేరకు ఆర్జేడీ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'అమ్మే మన ప్రపంచం. అమ్మే మన ఆత్మగౌరవం. బీహార్‌లో ఆర్జేడీకాంగ్రెస్ నిర్వహించిన సమావేశాల్లో విపక్షాలు చనిపోయిన నా తల్లిని లక్ష్యంగా చేసుకు న్నారు. మా అమ్మను అవమానిస్తూ మాట్లాడారు. ఇది నా తల్లికి జరిగిన అవమానం మాత్రమే కాదు. దేశంలోని తల్లులు, సోదరీమణులు, కుమార్తెలకు జరిగిన అవమానం. వారి మాటలు నన్ను ఎంతో బాధించాయి. బీహార్ ప్రజలు కూడా అదే బాధలో ఉన్నారని నాకు తెలుసు. నా తల్లికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదు. అయి నా ఎందుకు ఇందులోకి లాగారు అంటూ మోదీ ఫైర్ అయ్యారు.

# సుగాలి ప్రీతి కేసు సిబిఐకి

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం 2017లో సంచలనం రేపిన పదో తరగతి విద్యార్థిని ప్రీతి మృతి ఘటన, కర్నూలు పాఠశాల వసతిగృహంలో ప్రీతి మృతి , వైసీపీ హయాంలో సీబీఐకి అప్పగించినా ముందుకెళ్లని దర్యాప్తు, అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని కూటమి నేతల హామీ, కేసును మరోసారి సీబీఐకి అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.ఎన్నికల సందర్భంలో సుగాలి ప్రీతి కేసును పరిష్కరిస్తామని ఉపము ఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా ఆమె తల్లికి వాగ్దానం చేసారు.ఈ క్రమంలో ఇటీవల తన కుమార్తె కేసు విషయంలో పవన్‌గాని, ప్రభుత్వంగాని ఎన్నికల తరువాత స్పందించడం లేదని ప్రీతి తల్లి ఆరోపించారు.ఈ నేపథ్యంలో సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# టోక్యో వర్సిటీ బృందం

>> సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేసింది. అనంతరం జపాన్ బృందం అమరావతిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యూనివర్సిటీ క్యాంపస్‌లను సందర్శించారు. క్యాంపస్‌లలో వేలాది మంది విద్యార్థులు పలు ప్రముఖ కోర్సులు అభ్యసిస్తున్నారని వర్సిటీ అధ్యాపకులు తెలిపారు. అమరావతిలో విద్యాసంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి పూర్తిగా సహాయ సహకారాలు లభిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో దిళిదితి ఐటీ విభాగ ప్రాజెక్టు మేనేజర్ ఎం. లక్ష్మీ ప్రసన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

03-09-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి తె.4.21
పూర్వాషాఢ రా.11.04
వర్జ్యం : ఉ.7.16-8.54
దు.ఉ.11.43-మ.12.33
శుభసమయం: ఉ.5.30-6.30,సా.4.30-5.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. శుభవార్తలు వింటారు.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. భూ తగాదాలు తీరి ఊరటచెందుతారు.

**మిథునం:** సహోదర, సహోదరీ వర్గం వారికి విశేషంగా సహాయ, సహకారాలు అందించవలసి వస్తుంది.

**కర్కాటకం :** శ్రమకు ఓర్చి మీ వంతు సహాయం అందిస్తారు. ఆస్తుల విలువ అనూహ్యంగా పెరుగుతుంది.

**సింహం:** ఇంటి యందు శుభకార్యల ప్రస్తావన వుంటుంది. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** నూతన కాంట్రాక్టులు కైవసం చేసుకుంటారు. అనుకున్న పనులు దిగ్విజయంగా నెరవేరుస్తారు.

**తుల :** దూరపు బంధువుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**వృశ్చికం:** కుటుంబము నందు ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. ఉద్యోగులకు బదిలీల సూచన.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు. ఉద్యోగ యత్నాలు నిదానంగా నెరవేరుతాయి.

**మకరం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండడం చెప్పదగిన సూచన. వృత్తి వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

**కుంభం:** జీవిత భాగస్వామితో ఏర్పడిన స్వల్ప విభేదాలు తొలగుతాయి. వాహనయోగం.

**మీనం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి నిత్యం కొత్తగా ఆలోచనలు
# ఇదే నా సక్సెస్ ఫార్ములా

సంస్కరణలకు భయపడితే సంక్షేమం అందించలేం

అప్పుడు... ఇప్పుడు... ఎప్పుడూ లా అండ్ ఆర్డరే టాప్ ప్రయార్టీ

గతాన్ని గుర్తుంచుకోవాలి భవిష్యత్తుకు ప్రణాళికలు వేయాలి

30 యేళ్ల అనుభవాలను పంచుకున్న చంద్రబాబు

జాతీయ స్థాయిలో పాలసీల్లో ఆలోచనలు పంచుకోవడం గర్వకారణం



మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబర్2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతినిత్యం కొత్తగా ఆలోచనలు చేయాలనేది తన విధానమని... ఇదే తన సక్సెస్ ఫార్ములా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సోమవారం రాజంపేట పర్యటన ముగించుకుని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న సీఎం చంద్రబాబును మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు కలిశారు. సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తి కావడంతో చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వారితో కాసేపు భేటీ అయ్యారు. 30 ఏళ్ల కాలంలో నాలుగు సార్లు సీఎంగా తాను తీసుకున్న నిర్ణయాలు... పాలనా అంశాలు, అమలు చేసిన పథకాలు, చేపట్టిన కార్యక్రమాలపై అనుభవాలను చంద్రబాబు పంచుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ. ఆ స్ఫూర్తితో భవిష్యత్ కు ప్రణాళికలు రచించాలి. గతంలో సక్సెస్ అయిన పాలసీలను స్టడీ చేయాలి... నేటి అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాలి. అధికారులైనా, ప్రజా ప్రతినిధులు అయినా ఒక తపనతో పని చేస్తేనే ఫలితాలు వస్తాయి. కొత్తగా ఆలోచిస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయి. నా రాజకీయ జీవితంలో అదొక విధానంగా పెట్టుకున్నా. ఇదే నా విజయ రహస్యం. తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు అనేక సవాళ్లు వచ్చాయి. వాటిని ఎదుర్కొని ధృఢ నిర్ణయాలతో పాలన సాగించాం. అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర ప్రాంతంలో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. విద్యా రంగంలో అనేక మార్పులు తెచ్చాం. రంగారెడ్డి జిల్లాలో 10 హైస్కూళ్లు కూడా ఉండేవి కాదు. అలాంటి చోట 240 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాం. నాడు రంగారెడ్డి అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉండేది. అలాంటి జిల్లా అనంతర కాలంలో రిచ్చెస్ట్ ప్రాంతంగా మారింది. నాడు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో బ.ౕావులు ఇస్ావంటే కంపెనీలు ముందుకు వచ్చేవి కావు. తరువాత వారిని ఒప్పించి మౌలిక సదుపాయాలు కల్పించి సంస్థలను ఏర్పాటు చేశాం. హైటెక్స్, నాక్ వంటి సంస్థలు తెచ్చాం.. నాడు తెచ్చిన హైటెక్స్ దేశంలోనే పెద్ద కన్వెన్షన్ సెంటర్ గా నిలిచింది." అని చంద్రబాబు చెప్పా రు. కొన్ని నిర్ణయాలను ఉద్యోగ, కార్మిక సంఘాలు వ్యతిరేకించేవి. ప్రజలకు మంచి జరుగుతుందనుకుంటే... భయపడేవాడిని కాదు. విమర్శలకు భయపడి సంస్కరణలకు దూరంగా ఉండకూడదు. భయపడితే అక్కడే ఆగిపోతాం... ప్రజలకూ మంచి చేయలేం. సంస్కరణలు అనుకుంటే అమలు చేసేసేవాళ్లం. ప్రజల మంచి కోసం నిర్ణయాలు తీసుకోవాలనుకుంటే... దేనికీ ఆలోచించే వాళ్లం కాదు. మొదట్లో విమర్శించిన వాళ్లే... ఆ తర్వాత కాలంలో ఆ నిర్ణయాలు... ఆ సంస్కరణల్లో విషయముందని మెచ్చుకున్నారు. శాంతి భద్రతల విషయంలో అత్యంత కఠినంగా ఉండేవాడిని. నాడు సీమలోగాని, హైదరాబాద్ సీటీలో మార్పు తెచ్చాం. తెలంగాణ ప్రాంతంలో నక్సలిజం సమస్య తీవ్రంగా ఉండేది. నాయకులు ఊళ్లలో ఉండలేక హైదరాబాద్ వచ్చేసేవాళ్లు. ఎప్పుడోగాని భద్రతతో గాని గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. అధికారుల్లో నైతిక స్థైర్యం పెంచడానికి స్వయంగా నకల్స్ ప్రాంతానికి వెళ్లే వాడిని. దీంతో అధికారులు సాకులు చెప్పడం తగ్గించి ధైర్యంగా పని చేశారు. రాయలసీమలో విపరీతమైన ఫ్యాక్షన్ ఉండేది. ఇళ్లల్లో మహిళలు, పిల్లలపైనా ఆ ఫ్యాక్షన్ ప్రభావం ఉండేది. హత్యకు హత్య అనే విధంగా నాడు కొందరు ఉండేవాళ్లు. దాన్ని కంట్రోల్లో పెట్టాం. ఫ్యాక్షన్ అంతం చేశాం. హైదరాబాద్ నగరంలో మత కలహాలు కొనసాగితే పెట్టుబడులు రావని ఆలోచించాం. అందుకే మత ఘర్షణలపై ఆ వర్గం ఈ వర్గం అని లేకుండా చాలా కఠినంగా ఉన్నాం. సమర్థులైన అధికారులను చార్మినార్ సహా సున్నితమైన ప్రాంతాల్లో విధుల్లో వేసేవాడిని.. ఫుల్ పవర్స్ ఇచ్చేవాడిని. దీంతో జంట నగరాల్లో మత కలహాలు తగ్గిపోయాయి. ఆ తర్వాత పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడు కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలకే హై ప్రయార్టీ ఇస్తున్నాం." అని సీఎం స్పష్టం చేశారు. 'జాతీయ స్థాయిలో మంచి పేరున్న వాళ్లను, ప్రముఖులను తెచ్చి ప్రజల్లో చైతన్యం తెచ్చేవాళ్లం. వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ వంటి వాళ్లను తీసుకువచ్చి ప్రచారం చేయించాం.

కార్యక్రమాలు చేపట్టాం. ఇంకుడు గుంతలు వంటి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవాళ్లం.. ఇది ఎంతో మంచి ఫలితాన్ని ఇచ్చింది. అనంతరపురం జిల్లాలో 10 ఏళ్లలో 8 ఏళ్లు కరవు ఉండేది. రైతులు నష్టపోయే వాళ్లు. దీంతో నాడు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పెట్టాం.. తొలిసారి ఈ విధానం తెచ్చింది మనమే. మహిళా శక్తిని సమర్థంగా వినియోగించుకోవాలని గొప్ప సంకల్పంతో పని చేశాం. నాడు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ఆడబిడ్డలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం.

# తిరుమల సమాచారం

## వారంరోజులు శ్రీనివాస దివ్యానుగ్రహహోమం రద్దు

### - 7నుండి 13వరకు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు ఉండవు



**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతి అలిపిరి సప్తగిరిగోప్రదక్షిణశాల వద్ద రోజువారీగా ఉదయం నిర్వహించే శ్రీనివాస దివ్యానుగ్రహహోమం వారంరోజులు పాటు రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది. ఈ విశేష హోమం ప్రాంతంలో అడ్డుగా ఉన్న చెట్లు తొలగించే పనులు, నవనీకరణ తదితర కారణాలతో ఈనెల 7వతేదీ ఆదివారం నుండి 13వతేదీ శనివారం వరకు శ్రీనివాస దివ్యానుగ్రహహోమం ఆన్‌లైన్ టిక్కెట్లను టిటిడి రద్దుచేసింది. ఈనెలలో 7రోజులు మినహా మిగిలిన రోజుల్లో ఆన్‌లైన్‌లో ఈ విశేష హోమం టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. రోజువారీగా 150 టిక్కెట్లు ఇక్కడ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు హోమం తరువాత తిరుమలలో 300 రూపాయలు సుపథం ప్రవేశ దర్శనం కల్పిస్తారు. హోమం టిక్కెట్లు నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయానికి భక్తులు సహకరించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## 16న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

### -15న విఐపి దర్శనాల సిఫార్సులకు బ్రేక్

**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 24నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో 16వతేదీ మంగళవారం ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు.మంగళవారం ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు పరమపవిత్రంగా, ఒక యజ్ఞంలా నిర్వహిస్తారు. ఆలయంలోపల ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధద్రవ్యాలు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. ఏడాదిలో నాలుగుదఫాలుగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి ,ఆణివార ఆస్థానం ముందు మంగళవారాలు ఆలయ శుద్ధి జరుగుతుంది. 16వతేదీ మంగళవారం అష్టదళపాదపద్మారాధన సేవరద్దుచేశారు. కాగా 15వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. 16న విఐపి బ్రేక్ రద్దుచేశారు.

## తిరుమల ఘాట్‌లో పునుగుపిల్లి మృతి

**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎంతో ప్రత్యేకంగా సంరక్షిస్తున్న పునుగుపిల్లులు ఇటీవల తరచూ ఘాట్‌లో వాహనాల క్రిందపడి మృతి చెందుతున్నాయి .తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతి శుక్రవారం ఉదయం జరిగే అభిషేకసేవలో పునుగుతైలం వినియోగం ఎంతో ప్రత్యేకత. ఈ కారణంగా శేషాచలంలోని పునుగుపిల్లుల జాడ కనిపిస్తే టిటిడి అటవీశాఖ వాటిని పట్టుకుని ఎస్వీజూకు తరలిస్తుంది. జూలోని ప్రత్యేక శిబిరాల్లో ఈ పునుగుపిల్లులను సంరక్షిస్తున్నారు. ప్రతి వారం ఈ పునుగు విసర్జనం సేకరించి తిరుమలకు అందిస్తారు. మంగళవారం ఉదయం రెండోఘాట్‌లో పునుగుపిల్లి వాహనంక్రిందపడి మృతి చెందింది.

# మత్తు పదార్థాల గుర్తింపులో స్లీపర్ డాగ్స్ పనితీరు అద్భుతం

### : హోం మంత్రి అనిత




**విజయవాడ,సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:**మత్తు పదార్థాల గుర్తింపులో శిక్షణ పొందిన స్లీపర్ డాగ్స్ పనితీరు అద్భుతంగా ఉందని హోంమంత్రి అనిత అన్నారు. మంగళగిరి ఆరో బెటాలియన్ ప్రాంగణంలో 22న బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాల ప్రదర్జశన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రస్తుత జాగిలాల ప్రదర్శన,క్రమశిక్షణ చూసి తనకు ఆర్శర్యం కల్గిందని హోంమంత్రి అనిత అన్నారు. మూగజీవాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రతి జాగిలానికి రెండు అంశాల్లో శిక్షణనివ్వడం ఇదే తొలిసారని పేర్కొన్నారు. వంద ఎకరాల్లో అప్పా నిర్మాణం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు. రేపల్లెలో... యువతిపై అత్యాచారం ఘటనలో ఎలాంటి ఆధారం దొరకలేదని తెలిపారు. డాగ్ స్క్వాడ్ వచ్చి ఆనవాళ్ళు గుర్తించాక 36 గంటల్లోనే పట్టుకున్నారన్నారు. పోలీసు జాగిలాల శిక్షణతో పాటు వాటి సంరక్షణపై కూడ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారుప. అనంతరం డిజిపి మాట్లాడుతూ...జాగిలాలకు ఏపీ పోలీసు చరిత్ర లోనే సరికొత్త శిక్షణ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కు కూడ గుర్తించేలా ఈ శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి,డ్రగ్స్ పూర్తిగా నిరోధించాలని కార్యక్రమాలు చేపట్టనున్నారు. నిరంతరం నిఘా ఉంచి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

# అభివృద్ధికి నిధులు అడ్డంకి కాకూడదు: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులతో ముడిపెట్టరాదని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులకు సూచించారు.మంగళవారం మున్సిపాలిటిలోని 28,33 వార్డుల్లో మురుగునీటి కాలువల నిర్మాణాలకు భూమి పూజలు జరిపారు. ఎంతో కాలంగా ఈ రెండు కాలనీల్లో మురుగునీటి కాలువలు కోసం గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్నప్పటి నుంచి వార్డు ప్రజలు కోరుతున్నారు.కానీ సాధ్యం కాలేదు. దాంతో శాసనసభ్యుడుగా సుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత వీటి మీద దృష్టి సారించారు. 28 వార్డులో రూ.16 లక్షలతో, 33 వ వార్డులో రూ.45లక్షలతో మురుగునీటి కాలువలు నిర్మించి మురుగునీటి సమస్య పరిష్కారానికి భూమి పూజలు జరిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రజలు తమను అత్యధిక మెజారిటితో గెలిపించారు.వారి మనోభావాలకు అనుగుణంగా పరిపాలన సాగించాలని, నిర్ణయించామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తన వద్దకు వచ్చి తమ సమస్యలను విన్న వించుకోవచ్చు నన్నారు.'స్వచ్ఛ శ్రీకాళహస్తి'కి ప్రజలు సహకరించాలని ఎంఎల్ఏ పిలుపు నిచ్చారు. టెంపుల్ టౌన్ గా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి రూపు రేఖలు మార్చటానికి కృషి చేస్తున్నామని వివరించారు.ముఖ్యంగా శ్రీకాళహస్తీశ్వరాలయం చుట్టుపక్కల మాస్టర్ ప్లాన్ తో మార్పులు చోటు చేసుకుంటాయని అంతే కాకుండా ట్రాఫిక్ నియంత్ర ణకు శివంటుశివం రోడ్డు ఏర్పా టు చేస్తున్నా మన్నా రు. శ్రీకాళహస్తిలోని బృందమ్మ కాలనీలో కాలువకు భూమి పూజలు జరిపినపుడు ప్రజలు మాట్లా డుతూ మీ తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తమకు ఇళ్ళు కట్టించారని ఆయనను జీవితంలో మరువమన్నారు. అ ఇళ్ళకు ఎంజాయ్ మెంట్ సర్టిఫికేట్ల కోసం కోరు తున్నామని కానీ ఆ శాఖ ఏళ్ళు గడుస్తున్నా పట్టించుకోలేదని ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు.తహశీల్దార్‌తో మాట్లాడి ఇప్పిస్తా మన్నారు.33 వ వార్డులో ప్రజలు శాసన సభ్యుని దుశ్శాలువతో సత్కరించి తమ బాధలను విన్నవించారు.



భూమిపూజలకు హాజరైన ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న వృద్ధురాలు

# డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజు శుభాకాంక్షలు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పధానమంత్రి మోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. లక్షలాది మంది ప్రజల హృదయాల్లో పవన్ చోటు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనపై అద్భుతంగా దృష్టి సారిస్తూ ఎన్డీయేను బలోపేతం చేస్తున్నారన్నారు. పవన్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోడీ ఆకాంక్షించారు. కేంద్రమంత్రి అమిత్‌షాకు పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇక పవన్ కల్యాణ్‌కు ఆయన సోదరులు మాజీ కేంద్రమంత్రి చిరంజీవి,ఎంఎల్‌సీ నాగేంద్రబాబు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్,హీరోలు రాంచరణ్ తేజ,అల్లు అర్జున్‌లు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు.. చంద్రబాబు కాదు

### టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్ బాబు

**కోనసీమ బ్యూరో సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** వైసీపీ అరాచక పాలన, కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పాలనపై అసెంబ్లీ వేదికగా చర్చకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ విసిరితే సజ్జల రామకృష్ణరెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు మండిపడ్డారు. చంద్రబాబు సవాల్ పై స్పందించడానికి నువ్వేమైనా ఎమ్మెల్యేవా, ఎమ్మెల్సీవా అని సజ్జలను ప్రశ్నించారు. మంగళవారం నాడు అమలాపురంలో సతీష్ బాబు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని సజ్జల పేర్కొనడాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు కానీ చంద్రబాబు కాదని, వైసీపీకి ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతుంటే ప్రజలు అసహ్యంగా చూస్తున్నారని అన్నారు.ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలనకు ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారని 11 సీట్లతో ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందని ప్రశ్నించారు. విపక్షంగాను వైసీపీ విఫలమైందని, వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కూడా డౌటేనని ఆయన వ్యాఖ్యానించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలో డిపాజిట్ గల్లంతు.. ఒంటిమిట్ట జడ్పీటీసీలో ఘోర పరాజయంతో వైసీపీ నేతలకు మతి భ్రమించిందని ఎద్దేవా చేశారు. వైసీపీ ఐదేళ్ల అరాచక పాలన. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని చంద్రబాబు సవాల్ విసిరితే జగన్ స్పందించాలి కానీ సజ్జలకు పనేమిటన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అని ప్రజలు ముక్త కంఠంతో చెబుతుంటే సూపర్ సిక్స్ హామీలపై కూటమిని ప్రశ్నిస్తామని సజ్జల ప్రకటించడం అవివేకమన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు కూడా ఇవ్వలేకపోయారని, ఇప్పుడు ఉద్యోగుల పక్షాన పోరాడతామని సజ్జల ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించలేని దద్దమ్మలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడిని విమర్శించే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో శాసనసభను కౌరవ సభగా మార్చిన వైసీపీ ఇప్పుడు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడుపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. త్వరలో భూస్థాపితం అయ్యే పార్టీకి సజ్జల ఒక్కడే మిగిలాడని హేళన చేశారు.

# తెలంగాణ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డికి కృష్ణాజిల్లాలో ఘన స్వాగతం



ఉత్తమకుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండలంలో జరిగే ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం జలవనరులు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం విచ్చేశారు. హెలికాప్టర్లో మచిలీపట్నం నగరంలోని జాతీయ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు విచ్చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఓఎస్‌డి.ప్రకాష్, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, తహసిల్దార్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్, లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపర్తి సుబ్బారావు ఉన్నారు.




నిర్వాహకుల నుండి ప్రశంసా పత్రాలను అందుకున్న చిన్నారులు

# కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాల వేదికపై మెరిసిన చిన్నారులు

**పామిడి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమ వేదికపై అనంతపురం జిల్లా పామిడికి చెందిన వర్నిత, నీహస్వి, శ్రీస్నిగ్ధరాయల్, హరి శరణ్య, సహస్ర, నాగసాన్విక, సాయి వర్షిని, దివ్యశ్రీ దేవరపల్లికి చెందిన షణ్ముఖప్రియ తమ కూచిపూడి ప్రదర్శనంతో అందరినీ మెప్పించి ప్రశంశల జల్లుల మద్య షీల్డు ప్రశంశా పత్రాలను అందుకుని పామిడి ఖ్యాతిని చాటిచెప్పటం గర్వించదగ్గ విషయం. చిన్నారులందరూ విద్యభ్యాసాన్ని కొనసాగిస్తూనే చిన్నతనం నుండి నృత్య ప్రదర్శన ఇతరత్ర కల్చరల్ కార్యక్రమాలపై ఆసక్తిని కనబరుస్తూ అనంతపురం అరవింద్ ఆకాడమీ (కూచిపూడి) సురేష్ మాస్టర్ వద్ద కూచిపూడి నృత్యంలో తర్ఫీదు పొందారు. ఈనేపద్యంలో గత నెల 27వ తేది నుండి ఈనెల 16వ తేది వరకూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కార్యనిర్వాహణాధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ పెంచల కిషోర్ ఆద్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక సంబర మహోత్సవ వేదికపై పామిడి, దేవరపల్లికి చెందిన చిన్నారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆలరించగా అటు నిర్వాహకులు ఇటు వేలాధిమంది సభికుల హర్షాధ్వనులతో వారిపై ప్రశంశల జల్లులను కురింపిచారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, మాస్టర్ కృషి చిన్నారులు వర్నిత, నీహస్వి, శ్రీస్నిగ్ధరాయల్, హరి శరణ్య, సహస్ర, నాగసాన్విక, సాయి వర్షిని, దివ్యశ్రీ, షణ్ముఖప్రియ పట్టుదల ఫలితంగా కాణిపాకం సాంస్కృతిక సంబర మహోత్సవ వేదికపై వారికి విజయం వరించినట్లైంది. కూచిపూడి అనేది ఎనిమిది ప్రధాన భారతీయ శాస్త్రీయ నృత్యాలలో ఒకటి అయితే నాట్య శాస్త్రం యొక్క పురాతన హిందూ సాంస్కృతిక గ్రంథంలో మూలాలను కలిగి ఉన్నటువంటి నృత్య నాటక ప్రదర్శన కాగా చిన్నారులు నైపుణ్యత సాదిస్తూ ఉన్నత స్థాయికి చేరుకుంది.

# దేవాలయాలను హిందూ సమాజానికి అప్పగించాలి

### - ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కోరిన విహెచ్‌పి ప్రతినిధులు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆధీనం లని దేవాలయాలను హిందూ సమాజానికి అప్పగించేలా చొరవ చూపాలని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు కోరారు. మంగళగిరి లోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను విశ్వహిందూ పరిషత్,అఖిల భారత సంఘటన ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే, కేంద్రీయ ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు,ఏపీ-తెంగాణ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్యరవికుమార్,ఏపీ అధ్యక్ష,కోశాధ్యక్షులు వెంకటేశ్వర్లు,దుర్గాప్రసాద్ రాజు సోమవారం కలిసారు. ఆంధ్రప్రదేశ్ కోసం రూపొందించిన ముసాయిదాను అందించారు. అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాల నియంత్రణ నుంచి దేవాలయాల విముక్తి కోసం చాలాకాలంగా ఉద్యమిస్తున్నామని తెలిపారు.

# టొరాంటోలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:**ప్రముఖ సాహితీవేత్త, సాంస్కృతిక దౌత్యవేత్త పద్మభూషణ్ ఆచార్య . యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో టొరంటో గ్రేటర్ ప్రాంత తెలుగు సాంస్కృతిక సంఘం తెలుగు భాషా దినోత్సవాన్ని మిస్సిసాగాలోని కైలాస్ పర్భత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించింది. తెలుగు భాషా పితామహులు గిడుగు వెంకట రామమూర్తి, దాసరథి కృష్ణమాచార్యులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపన్యాసం చేసిన యార్లగడ్డ గిడుగు వెంకట రామమూర్తి, దాసరథి కృష్ణమాచార్యుల విశిష్ట కృషిని ప్రస్తావించి, శ్లాఘించారు.. తెలుగు సాహిత్యం, భాష పరిరక్షణకు ప్రాధాన్యతను వివరించారు. ప్రవాస భారతీయులు కొత్త తరాలకు భాషా సర్వస్వాన్ని నూరిపోసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు వలసవాసులతో ఆయన చేసిన సంభాషణలో విలువైన భాషా అంశాలు, ఆలోచ నా త్మక సమాధానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంఘం అధ్యక్షుడు శివ యెల్లెల, చైర్మన్ సూర్య బెజవాడ మాట్లాడుతూ సంఘం 38 ఏళ్ల ప్రయాణాన్ని, తెలుగు వర్గానికి అందించిన సేవలను హైలైట్ చేశారు. కవులు, రచయితలు, గాయకులు, కళాకారులను పెంపొందించడంలో సంఘం పోషించిన పాత్రను వివరించారు.

## విశాఖ రైల్వే జోన్ నిర్మాణాల విభాగం సిఎంగా అంకుశ్‌గుప్తా

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2,ప్రభాతవార్త :**ఆంధ్రప్రదేశ్ విశాఖ కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే నిర్మాణాల విభాగం ముఖ్య పరిపాలన అధికారిగా 1990వ బ్యాచ్ భారతీయ రైల్వే సివిల్ ఇంజనీరింగ్ సర్వీస్ అధికారి అంకుశ్ గుప్తాను నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు అంకుశ్ గుప్తా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారన్నారు.

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number : U93000AP2015SGC105535), Email : codmc.amaravati@gmail.com
54-15-1, Venkateswara Nagar, Near Yalamanchili Complex, Sonovision Building, Ring Road, Vijayawada.

**E-PROCUREMENT TENDER NOTICE**

NIT No. 346/ADCL/LPS/2025 Dated: 02.09.2025

Name of Work: Package XXXXVI: WORLD BANK & ADB financed Amaravati development programme related to Construction of Sewage Treatment Plants (STPs) in the Zone-1, Zone-2, Zone-3, Zone-5 & Zone- 6 including design, engineering, construction, supply & installation of electro mechanical equipment, testing and commissioning in Amaravati Capital City, Andhra Pradesh on Lump sum contract (% Percentage Tender) & Performance based O&M for a period of 7 years including Defect Liability. Estimated Contract Value (ECV): Rs. 262.48 Crores

NIT No. 347/ADCL/LPS/2025 Dated: 02.09.2025

Name of Work: Package XXXXVII: Construction of Sewage Treatment Plants (STPs) in the Zone-4, Zone-7, Zone-9 & Zone-10 Including Design, Engineering, Construction, Supply & Installation of Electro-Mechanical Equipment, Testing and Commissioning in Amaravati Capital City, Andhra Pradesh on Lumpsum Contract (% percentage Tender) & Performance based O&M for a Period of 7 Years including Defect Liability. Estimated Contract Value (ECV): Rs. 290.93 Crores

NIT No. 348/ADCL/LPS/2025 Dated: 02.09.2025

Name of Work: Package XXXXVIII: Construction of Sewage Treatment Plants (STPs) in the Zone - 12 & Zone - 12A Including Design, Engineering, Construction, Supply & Installation of Electro-Mechanical Equipment, Testing and Commissioning in Amaravati Capital City, Andhra Pradesh on Lumpsum Contract (% percentage Tender) & Performance based O&M for a Period of 7 Years including Defect Liability. Estimated Contract Value (ECV): Rs. 207.85 Crores

The above three bids can be downloaded on AP e-procurement portal from 03.09.2025 to 25.09.2025 up to 15.00 Hrs. Due date for submission of Bid is 25.09.2025 up to 16.00 Hrs, Technical Bid opening is on 25.09.2025 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.adcl.in

NIT No. 349/IPD/ADCL/2025-26 Dated: 02.09.2025

Name of Work: Package XXXXIX: Establishment of Road Connectivity E3 Phase III Road to Old Mangalagiri Highway-Engineering and Construction on Lumpsum (% Tender) Basis with Defect Liability Period Two Years. Estimated Contract Value (ECV): Rs. 61.67 Crores

The above bid can be downloaded on AP e-procurement portal from 03.09.2025 to 18.09.2025 up to 15.00 Hrs. Due date for submission of Bid is 18.09.2025 up to 16.00 Hrs, Technical Bid opening is on 18.09.2025 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.adcl.in

Sd/- Chairperson and Managing Director, ADCL, Vijayawada

వార్త

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

-గురునానక్

# కృత్రిమ మేధ వికటాట్టహాసం!


**మా**నవ మేధస్సును తోసిరాజని సాంకేతిక ప్రపంచంలోని వెన్ను విరుచుకుంటూ వచ్చిన 'కృత్రిమ మేధ' మానవ మేధస్సుతో ఆటలాడుకుంటోంది. కృత్రిమ మేధ ఒక విధంగా మానవాళిని హడలెత్తిస్తోంది. ఏ పేరుతో ఎలాంటి పరిస్థితుల్లో రూపకల్పన జరిగినా దుష్పరిణామాలు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల కృత్రిమ మేధ వలన జరిగిన కొన్ని ఘటనల నేపథ్యంలో కృత్రిమ మేధ వికటాట్టహాసం చేస్తోందనే చెప్పాలి.. నాలుగు రోజుల క్రితం చాట్ జిపిటి సూచనలతో టీనేజర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఓపెన్ ఎఐపై తన కుమారుడి చావుకు కారణం చాట్ జిపిటేనంటూ కోర్టు కెక్కిన వైనమిది. తమ కుమారుడు పదహారేళ్ల ఆడమ్ రైన్‌ను చాట్ జిపిటి ఆత్మహత్యకు పురికొల్పిందన్నది వారి ఆరోపణ. ఇవన్నీ విచిత్రమైన ఆరోపణలే అయినా ఏ మాత్రం కొట్టేసే అంశాలు కావు. చాట్ జిపిటితో తమ కుమారుడు సంభాషిస్తున్నంత సేపూ దొర్లిన ఆలోచనలే అతని చావుకు దారితీసాయని వెల్లడి. ఆత్మహత్య విఫలమైతే తల్లిదండ్రులకు తెలియకుండా ఎలా దాచిపెట్టాలో, మద్యం ఎలా దొంగిలించాలో చాట్‌బాట్ వివరించేదన్నారు. చివరాఖరికి ఆత్మహత్య సందర్భంగా ఎలాంటి లేఖ రాయాలో కూడా చాట్ జిపిటి వివరించేదని పేర్కొన్నారు. దీనిపై ఓపెన్ ఎఐ సంస్థ సంజాయిషీ ఇచ్చుకోవల్సి వచ్చింది. పదిహేనేళ్లనాడు తమిళ దర్శకుడు శంకర్ నిర్మించిన 'రోబో' చిత్రంలో 'చిట్టి' పాత్రలో ప్రేమాభినివేశాలు పుట్టినట్లే. చాట్ జిపిటితో కూడా మానవ ప్రేరేపిత సంకల్పాల విషయమై స్పష్టంగా విశ్లేషణలు వస్తుంటాయి. వారికి సలహాలిచ్చి మరీ ఆత్మహత్యలకు పురికొల్పే దుర్ఘటనలను కృత్రిమ మేధ రూపకల్పన చేసినట్లు భావించాలి. అదే ధోరణిలో మానవుడు ఆలోచించడం చూస్తే మానవ ప్రేరిపిత ఆవేశకావేశాల కారణంగా మానవుల మధ్య విచక్షణారహిత ఆలోచనలను ప్రేరేపించడం కూడా జరిగితే మానవాళి ఏమయిపోతుందన్న ఆలోచన కూడా వచ్చినట్లు లేదు. దేశకాల మాన పరిస్థితులు భారతీయ సమాజాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నదీ ఆలోచించక లేకపోతోంది. తాజా పరిస్థితులను బట్టి కృత్రిమ మేధ వల్ల మానవ సమాజానికి చేటు తెచ్చే పరిస్థితి దాపురించింది. తమ చాట్‌బాత్‌లో ఉన్నత భద్రతా ప్రమాణాలున్నాయని ఓపెన్ ఎఐ సంస్థ వివరణ ఇచ్చినా అంతటితో సరిపోదు. సుదీర్ఘ సంభాషణ భద్రతా వ్యవస్థలు బలహీనపడినాపడొచ్చునని ఆ సంస్థ వ్యక్తం చేసింది. మరో సంఘటనలో మానవ సంకల్పిత ప్రతీకార చర్యను సూచించిన కృత్రిమ మేధ వలన ఓ తనయుడు తన తల్లిని అతి కిరాతకంగా చంపేశాడు. ఎవరి పాపమెంతో చెప్ప లేకపోయినా ఓ మాజీ యాహూ టెకీ మాత్రం తనకు జన్మనిచ్చిన తల్లి ఆడమ్స్ కన్నా తాను నిరంతరం చాట్ చేసే చాట్ జిపిటి చెప్పే సూచనలు, విశ్లేషణలను అభిప్రాయాలను నమ్మి తల్లినే చంపేశాడు. ఉద్యోగం వదిలాక చాట్ జిపిటితో కాలక్షేపం చేస్తూ మానసిక ఒత్తిడికి గురయ్యేవాడు. కనెక్టికల్ నగరంలో స్టైయిన్ ఎరిక్ అనే ఇంజినీర్ ఆచర్చిలోనే తల్లిమీద ద్వేషంపెంచుకున్నాడు. భ్రమల ప్రపంచంలో బతికేవాడు. తనకు మానసిక ప్రవర్తన బాగోలేని వానిగా చిత్రీకరించి తల్లి తనను హత్య చేయబోతోందని నమ్మేవాడు. తల్లిని దోషిగా ఎంచాడు. చివరి శ్వాస వరకు తనతోనే ఉంటానని చాట్ జిపిటితో చెబుతూ దుష్కృత్యానికి ఒడిగట్టాడు. దుష్టశక్తుల విషయంలోనూ చాట్ జిపిటి సలహా తీసుకునేవాడు. అలా జరుగుతున్న సమయంలో ఒక రోజు తల్లిని విపరీతంగా గాయపరిచి తానూ గాయం చేసుకున్నాడు. తర్వాత ఆసుపత్రిలో తల్లి చనిపోయింది. ఎఐ ప్రభావంతో జరిగిన తొలి హత్యగా భావిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెల్లిజెన్స్ ఎంతటిదుష్ప్రభావాలను అందచేస్తుందో దీనినిబట్టి తెలుస్తోంది. ఇంతకు ముందు కృత్రిమ మేధతో తయారు చేసిన ఒక ప్రక్రియ క్లాడిబస్‌ను మార్పుచేయాలని చూసిన సందర్భంలో దాని రూపకర్త బ్లాక్ మెయిలింగ్‌కు గురయ్యాడు. చాట్ జిపిటి కారణంగా సమాజంలో దుష్కృత్యాలుగా ఎంచుకున్నసంగతులు, వికృత రూపాలు బయటపడి పౌరుల భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదముంది. మానవుల మధ్యఆత్మీయ రక్తసంబంధాల పట్ల అనుమానం రేకెత్తించే విధంగా టూల్స్‌కి రూపకల్పన జరిగితే వచ్చే సమస్యలు ఇలాగే ఉంటాయి. వీటిపై మళ్లీ యుద్ధం చేయాల్సి వస్తుందేమో. ఎఐపై మానసిక విశ్లేషణల అంశాలపై ఎలాంటి వివరణలు, సూచనలు, ఇవ్వక్కర్లేని సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం అవసరమే. జిపిటి 4.0వెర్షన్ వినియోగదారులప్రాణాలకు ముప్పు ఉందని తెలిసినా లాభార్జన కోసం ఓపెన్ ఎఐసంస్థ ఈ మాదిరి దురాగతానికి పాల్పడిందని బాధిత తల్లిదండ్రుల ఆరోపణలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్ రూపకల్పనల్లో లోపాలు లేకుండా చూసుకోవాలి. ఒక విప్లవాత్మక సంకేతంగా భావిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను టెక్ దిగ్గజం బిల్‌గేట్స్ మరో కోణంలో కూడా విశ్లేషించారు. కృత్రిమ మేధ ఎంత అభివృద్ధి చెందినా మానవ మేధతో పోటీపడలేదని వ్యక్తం చేస్తున్నారు. సరికాదని అన్నారు. ఆశాభావాన్ని ఎవరూ కాదనలేరు. ప్రాక్టికల్‌గా చూస్తే కృత్రిమమేధ సమాజంలో ఎన్నోమోసాలకు కారణభూతమవుతోంది. దాని దుర్వినియోగం మొదలైంది. మనిషినే కృత్రిమ మేధ మింగేయగలదన్న ఆలోచనత తెలిసే సరికి సమాజం నిర్ఘాంతపోతోంది. సమాజశ్రేయస్సుకోసం ఉపయోగపడుతున్న కృత్రి మేధ మానవ వినాశనానికి ఒక ఆయుధంగా తయారౌతోందంటే ఎవరూ హర్షించలేరు. ఒకపక్క కృత్రిమ మేధవలన ఎన్నో లాభాలుండొచ్చు. కానీ సహజ సృజనాత్మకతను మించింది లేదు. ఐనా ఎన్నో అద్భుతాలు వెలుగుచూస్తున్నాయి.

ఏ జీవినీ చంపొద్దు! ఎందుకంటే తిరిగి ప్రాణం పోసే శక్తి మనకు లేదు కాబట్టి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఏదైన మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



షేక్స్పియర్

# ప్రజావాక్కు



## విద్యార్థుల్లో పెరుగుతున్న ఒత్తిడి

ప్రస్తుత కాలంలో విద్యార్థుల్లో ఒత్తిడి స్థాయిలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. ఆశ్చర్యకరమేమిటంటే, ఈ సమస్య ఇప్పుడు ఉన్నత విద్యా స్థాయిలలోనే కాకుండా ప్రాథమిక తరగతుల నుంచే మొదలవుతోంది. చిన్న పిల్లలు చదువుతో పాటు ట్యూషన్లు, పోటీ పరీక్షల కోచింగ్, అదనపు కార్యకలాపాలు వంటి భారంతో మానసికంగా నలిగిపోతున్నారు. తల్లిదండ్రులు పిల్లలభవిష్యత్తుపై ఉన్న ఆందోళనతో వారిని చాలా చిన్న వయస్సులోనే పోటీ వాతావరణంలోకి నెట్టేస్తున్నారు. ఫలితంగా ఆటపాటలు, సృజనాత్మకత, సామాజిక పరిజ్ఞానం వంటి అంశాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. చదువుపట్ల ఆసక్తి పెరగాల్సిన వయసులో, భయం, ఒత్తిడి, నిరుత్సాహం ఎక్కువవడం ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వం, పాఠశాలలు, తల్లిదండ్రులు కలిసి ఈ సమస్యను గమనించి పరిష్కార మార్గాలు అన్వేషించాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం స్థానికసంస్థలలో బీసీ సామాజిక వర్గానికి 42శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించనున్నది. అదే తరహాలో వికలాంగులకు స్థానిక ఎన్నికలలో 5 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తుంది. అదే తరహాలో వికలాంగులకు కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. ఈ దేశంలో వికలాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికిగాను సమ స్యలను పరిష్కరించుకోవడానికి గాను చట్టసభలలో వికలాంగుల ప్రాతినిధ్యం ఉండాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## బదిలీలకు షెడ్యూల్ ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ప్రిన్సిపల్స్, పీజీటీలు, టీజీటీల బదిలీలను నిర్వహించాలని దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీచర్స్ కోరుతున్నారు. డీఎస్సీ 2025 నిర్వహణకు ముందు బదిలీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలి. డీఎస్సీ 2018 ద్వారా నియమితులైన మోడల్ స్కూల్స్ సిబ్బందికి ఈ అవకాశాన్ని కల్పించాలి.

- సురేష్, ఆంధ్రప్రదేశ్

## హద్దులెరిగిన స్నేహం

చైనా, భారత్ మరలా స్నేహ యుగళగీతం అందుకోవడం ముదా వహం. రెండు దేశాలదీ హద్దులెరిగిన స్నేహమే కనుక ఇబ్బందేమీ లేదు. అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికా అహంకార ధోరణి, శత్రు, మిత్ర భేదం లేకుండా అందరికీ ఒకేలా పన్నులు వడ్డించడం వల్ల నిన్నటిదాకా ప్రత్యర్థులుగా మెలిగిన భారత్, చైనాలు తమలో దాగిన స్నేహాన్ని గుర్తించి, పెద్దపీట వేస్తున్నాయి. తమ మధ్య భేదాలకు కారణమైన సరిహద్దు సమస్య కూడా కూర్చుని పరిష్కరించుకోవాల్సి న సమస్యే తప్ప అలవికానిది కాదని చెప్తున్నాయి. అలాంటి చిన్న చిన్న విషయాలు స్నేహానికి, కలిసి ఎదగడానికి అడ్డు రాకూడదని భావిస్తున్నాయి. ఇది అవసరార్థపు కలయిక అయినంత మాత్రాన తక్కువదేమీ కాదు. ఇరుగు పొరుగు దేశాలు వాణిజ్యంలో సహకరించుకుంటే ఇరువురికీ మేలు.

- డా.డి.వి.జి. శంకరరావు,పార్వతీపురం

## నీటి కుంటలను ఏర్పాటు చేయాలి

కేంద్ర ప్రభుత్వం తూర్పు రాష్ట్రాలకు పూర్వోదయా ప్రణాళిక అమలు చేసినట్టు ఈశాన్య రాష్ట్రాలకు అష్టాలక్ష్మి ప్రణాళిక అమలు చేసినట్టు భూపరివేష్టిత రాష్ట్రాలకు ఎందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయదు అనేదే ఇప్పుడు పెద్ద ప్రశ్న. నర్మద చెంబల్ నది లోయలో ఉండే మధ్యప్రదేశ్ గాని కృష్ణ గోదావరి నది లోయలో ఉండే తెలంగాణ కానీ ఖనిజ సిరులకు ఆలవాలం అయిన జార్ఖండ్ చత్తీస్గగడ్ లాంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్రణాళిక అవసరం. అంత మాత్రమే కాదు నీటిని ఆపడం నీటిని భూమిలోకి ఇంకించడం ఈ ఏడూ రాష్ట్రాలకు ముఖ్యం. కాబట్టి ఉపాధి హామీ ద్వారా రైతుల భూముల్లో నీటి కుంటలు పార్కులేషన్ టాంక్స్ తవ్వించడం అవసరం.

- భారత అవినాష్, జనగామ

## జనావాసాలకు దూరంగా మద్యం షాపులు

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జన వాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చే జనం ఆ మార్గం గుండా వస్తారు. మద్యం సేవకులు మోతాదు ఎక్కువై అక్కడ ఇతరులతో ఘర్షణలు శృతి మించి కొట్టు కుంటూ ఆ దృశ్యం భయం కలుగుతున్నది. కుటుంబాల ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇకపై కొత్త షాప్ లకు ప్రదేశం కాస్త దూరంగా ఉంటే ఈ సమస్య కొంత తగ్గుతుంది.

- బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అఫ్ఘానిస్థాన్‌లో ప్రకృతి ఆగ్రహం, మానవ విషాదం

**అఫ్ఘానిస్థాన్ ఈ విషాద వలయం నుండి బయటపడాలంటే కేవలం అత్యవసర సహాయం సరిపోదు. అంతర్జాతీయ సమాజం దీర్ఘకాలికంగా, వ్యూహాత్మకంగా సహాయం అందించాలి. సాధారణ ఇటుకలు, మట్టితో కాకుండా, భూకంపాలను తట్టుకునే నిర్మాణ పద్ధతులను, తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతికతలను వారికి పరిచయం చేయాలి. ఉదాహరణకు, బలంగా ఉండే కలప నిర్మాణాలు లేదా ఉక్కు చట్రాలను ఉపయోగించడం. భూకంపాల గురించి ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సహాయక బృందాలకు శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడం, అత్యవసర సామాగ్రిని నిల్వ చేయడం చాలా అవసరం. పాఠశాలలు, గ్రామాలు, ఇతర సంస్థల ద్వారా భూకంపాల సమయంలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు తెలియజేయడం, విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించడం ముఖ్యం. అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం అంతర్జాతీయ సమాజంతో తిరిగిసంబంధాలు ఏర్పరచుకొని, విపత్తు నిర్వహణకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పొందాలి. ఈ విషయంలో ప్రపంచ దేశాలు కూడా సహకరించాలి.**

డి జె మోహన రావు

**రెం**డువేల ఇరవై ఐదు ఆగస్టు 31న తూర్పు అఫ్ఘానిస్థాన్‌లోని పక్టికా ప్రావిన్స్‌ను ఒక భయంకరమైన భూకంపం కుదిపేసింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.0గా నమోదైంది. ఈ భూకంపంలో 800 మందికి పైగా ప్రజలు చనిపోయారు. వేలాది మంది గాయపడ్డారు. వారి నివాసాలు ధ్వంసమయ్యాయి. ఇలాంటి భూకంపాలు ఇతర దేశాల్లోనూ జరుగుతాయి. కానీ అక్కడ ప్రాణనష్టం అంత పెద్ద సంఖ్యలో ఉండదు. ఎందుకు? దీనికి కారణం అక్కడ నిర్మాణాల నాణ్యత. భూకంపాలు తరచుగా వచ్చే జపాన్, చిలీ, టర్కీ వంటి దేశాలు కఠినమైన భవన నియమావళి అమలు చేస్తాయి. సాధారణ గృహాలు కూడా భూకంపాల ఒత్తిడిని తట్టుకునేలా నిర్మించబడతాయి. కానీ అఫ్ఘానిస్థాన్‌లో పరిస్థితి విరుద్ధం. గ్రామాల్లో ఎక్కువ ఇళ్లు మట్టిమన్న, మట్టి ఇటుకలు, గట్టిపడని రాళ్లతో కట్టబడతాయి. ఒక్క ప్రకంపన చాలు, మొత్తం గోడ కూలిపోతుంది. ఇలాంటి బలహీన నిర్మాణాల వల్లనే తక్కువ తీవ్రత గల భూకంపం కూడా వేలాది ప్రాణాలను బలి తీసుకుంటుంది. అఫ్ఘానిస్థాన్ ఒకప్పుడు గొప్ప నాగరికతలకు నిలయం. కానీ దశాబ్దాలుగా అది యుద్ధాలు, ఘర్షణలు, మానవతా సంక్షోభాల కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఈ మానవ నిర్మిత విలయానికి తోడు, నిరంతరం సంభవించే ప్రకృతి విపత్తులు ఆ దేశ ప్రజల జీవితాలను మరింత దుర్భరం చేస్తున్నాయి. ముఖ్యంగా, భూకంపాలు అఫ్ఘానిస్థాన్ భౌగోళిక పరిస్థితులలో ఒక భయంకరమైన సత్యంగా మారాయి. 2025 ఆగస్టు 31న తూర్పు అఫ్ఘానిస్థాన్‌లో సంభవించిన భూకంపం కేవలం ఒక ప్రకృతి వైపరీత్యం కాదు. అది భూగర్భ శక్తులు, బలహీనమైన పాలన, తీవ్రమైన పేదరికం కలగలిసి సృష్టించిన ఒక భయంకరమైన విషాదం. అఫ్ఘానిస్థాన్ భూకంపాలకు నిలయంగా ఉండటానికి ప్రధాన కారణం దాని అసాధారణ భౌగోళిక స్థానం. ఈ దేశం ప్రపంచంలోనే అత్యంత క్రియాశీల టెక్టోనిక్ ప్రాంతాలలో ఒకటైన భారత, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఉంది. భారత ప్లేట్ నిరంతరం ఉత్తరం వైపు కదులుతూ, యురేషియన్ ప్లేట్‌తో బలంగా ఢీకొంటోంది. ఈ నెమ్మదిగా జరిగే ఘర్షణ వల్ల హిమాలయాలు వంటి పర్వతాలు ఏర్పడ్డాయి. ఈ ప్రక్రియ ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ ప్లేట్ల మధ్య నిరంతర ఒత్తిడి పేరుకుపోయి ఒక్కసారిగా విడుదలైనప్పుడు భూకంపాలు సంభవిస్తాయి. అఫ్ఘానిస్థాన్‌లోని హిందూకుష్ పర్వత శ్రేణులు, పాకిస్థాన్ వైపు ఉన్న చమన్ ఫాల్ట్ వంటివి ఈ ఒత్తిడికి ప్రధాన కేంద్రాలు. 2025లో సంభవించిన భూకంపం కేవలం 6.0 తీవ్రత ఉన్నప్పటికీ, దాని ప్రభావం అపారంగా ఉండటానికి కారణం దాని తక్కువ లోతు. సాధారణంగా భూకంపాలు భూమి లోపల చాలా లోతులో సంభవిస్తాయి. కానీ ఈ భూకంపం కేవలం 810 కిలోమీటర్ల లోతులో సంభవించడంతో దాని శక్తి భూమి ఉపరితలంపై నేరుగా వ్యాపించి తీవ్రమైన ప్రకంపనలను సృష్టించింది. ఇది ఇళ్లు, రోడ్లు, ఇతర నిర్మాణాలపై విధ్వంసకర ప్రభావాన్ని చూపింది. భూకంపం ప్రకృతి వైపరీత్యం కావచ్చు. కానీ ప్రాణనష్టం, ఆస్తి నష్టం ఎక్కువగా ఉండటానికి



ప్రధాన కారణం మానవ వైఫల్యం. దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్యుద్ధాలు, రాజకీయ అస్థిరత, ఆర్థిక క్షీణత వల్ల అఫ్ఘానిస్థాన్ బాగా బలహీనపడింది. దీనివల్ల దేశంలో మౌలిక సదుపాయాలు పూర్తిగా కుప్పకూలాయి. అఫ్ఘానిస్థాన్‌లోని చాలా గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ళు మట్టితో, మట్టి ఇటుకలతో లేదా సరిగా పటిష్టం చేయని రాళ్లతో నిర్మించబడ్డాయి. ఈ రకమైన నిర్మాణాలు భూకంపాల వల్ల వచ్చే ప్రకంపనలను తట్టుకోలేవు. భూకంపం రాగానే అవి క్షణాల్లో కూలిపోయి, నిద్రలో ఉన్న ప్రజల ప్రాణాలను హరించాయి. భూకంపాల ప్రమాదం ఉన్నప్పటికీ, వాటిని తట్టుకునే నిర్మాణ ప్రమాణాలు అమలులో లేకపోవడం ఈ విధ్వంసానికి ప్రధాన కారణం. భూకంపం సంభవించినప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి ఒక పటిష్టమైన, సమన్వయ వ్యవస్థ అఫ్ఘానిస్థాన్‌లో లేదు. తాలిబాన్ ప్రభుత్వం అంతర్జాతీయ సమాజం నుండి వేరుపడటం వల్ల సహాయం ఆలస్యంగా చేరుకుంది. అలాగే, దేశంలోని కొండ ప్రాంతాలు, దుర్గమమైన రహదారులు సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకోవడానికి అడ్డంకులుగా మారాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి అత్యంత కీలకమైన మొదటి కొన్ని గంటలు వృథా అయ్యాయి, ఫలితంగా ప్రాణనష్టం మరింతపెరిగింది. 2025 భూకంపం అఫ్ఘానిస్థాన్‌కు కొత్త కాదు. ఈ దేశ చరిత్ర అనేక విధ్వంసకర భూకంపాల జ్ఞాపకాలతో నిండి ఉంది. 1998 తఖర్ భూకంపం ఉత్తర అఫ్ఘానిస్థాన్‌లో సంభవించి దాదాపు 4,000 మందిని బలిగొంది. ఇది గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎంతగా ప్రమాదంలో ఉన్నారో ప్రపంచానికి తెలియజేసింది. 2015 హిందూకుష్ భూకంపం అఫ్ఘానిస్థాన్‌లో సంభవించి, పాకిస్థాన్, భారతదేశం వరకు ప్రభావం చూపింది. మరణాల సంఖ్య పెద్దగా లేకపోయినా, ఈ భూకంప తీవ్రత ఆ ప్రాంత ప్రమాద స్థాయిని స్పష్టం చేసింది. 2022 పక్టికా భూకంపం 2025 నాటి భూకంపంలాగే తక్కువ లోతులో సంభవించి 800 మందికి పైగా ప్రాణాలను బలిగొంది. 2023 హెరాత్ భూకంపం ఆఫ్ఘనిస్తాన్ పశ్చిమ ప్రాంతాన్ని దెబ్బతీసి, వేలాది మంది ప్రాణాలను హరించింది. ఈ భూకంపాలు అఫ్ఘానిస్థాన్ ప్రజలకు సహజ విపత్తు అనేది కేవలం ఒక అత్యవసర పరిస్థితి కాదని అది వారి జీవితంలో ఒక నిరంతర భాగమని స్పష్టం చేశాయి. అఫ్ఘానిస్థాన్ ఈ విషాద వలయం నుండి బయటపడాలంటే కేవలం అత్యవసర సహాయం సరిపోదు. అంతర్జాతీయ సమాజం దీర్ఘకాలికంగా, వ్యూహాత్మకంగా సహాయం అందించాలి. సాధారణ ఇటుకలు, మట్టితో కాకుండా, భూకంపాలను తట్టుకునే నిర్మాణ పద్ధతులను, తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతికతలను వారికి పరిచయం చేయాలి. ఉదాహరణకు, బలంగా ఉండే కలప నిర్మాణాలు లేదా ఉక్కు చట్రాలను ఉపయోగించడం. భూకంపాల గురించి ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సహాయక బృందాలకు శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడం, అత్యవసర సామాగ్రిని నిల్వ చేయ డం చాలా అవసరం. పాఠశాలలు, గ్రామాలు, ఇతర సంస్థల ద్వారా భూకంపాల సమయంలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు తెలియజేయడం, విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించడం ముఖ్యం. అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం అంతర్జాతీయ సమాజంతో తిరిగిసంబంధాలు ఏర్పరచుకొని, విపత్తు నిర్వహణకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పొందాలి. ఈ విషయంలో ప్రపంచ దేశాలు కూడా సహకరించాలి. 2025 ఆగస్టు 31న సంభవించిన భూకంపం కేవలం ఒక విపత్తు కాదు, ఇది అఫ్ఘానిస్థాన్ ప్రజల నిరంతర బాధలకు ఒక దర్పణం. ఈ విషాదం నుండి ప్రపంచం పాఠాలు నేర్చుకొని, అఫ్ఘానిస్థాన్‌కు భవిష్యత్తులో వచ్చే భూకంపాలను తట్టుకునేలా బలం చేకూర్చాలి. లేకపోతే, భౌగోళిక శక్తులు మానవ దుర్బలత్వం కలిసి ఇలాంటి అనేక విషాదాలను సృష్టిస్తూనే ఉంటాయి. ●

# భూమి 'కేంద్రం'గా పోరాటాలు ఇంకెంతకాలం?

గుర్రం రాంమోహన్ రెడ్డి

**దు**న్నేవాడికి భూమి నినాదం ఎలా వున్నా అందరికి భూమి సమానంగా దక్కాలి. భూమి అనేది ఆత్మ గౌరవానికి ప్రతీక, రాజ్యాంగంలో పేర్కొన్నట్టుగా అందరికి భూమి సేద్యం చేసుకొని ఉపాధి పొందాలని, నిర్దేశించినప్పటికి అందుతుందా అవలోకనం చేసుకోవాలి. ఎన్ని ఉద్యమాలు జరిగిన భూమి చుట్టే ఆ పోరాటాలు సాగుతున్నాయి. భూ నినాదమే ఉద్యమాలకు ఊపునిస్తున్నాయి. పేదలను కదలిస్తున్నాయి. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన మాటలను మనం మననం చేసుకోవాలి. భూమిని జాతీయం చేయాలని ఏళ్ల క్రితం అంబేద్కర్ చెప్పారు. ఇది నిజం అయింది. అవతు తోందా? అని.. బుద్ధి జీవులు శ్రమ జీవులు, ఆలోచనపరులు శ్రమికులు, విశ్లేషణ చేసుకోవాలి. ఎవరికి భూమిదక్కాలి ఎందుకు దక్కాలి, నా భూములు నాకు. నేనే జమిందారున్ని, నేనే భూస్వామిని, కష్టా జీవులు అలానే వుండాలి అనే మానవనైజాన్ని ఎవరు మార్చగలరు. భూమి అందరికి వుండాలి. వ్యవసాయం పంటలకు గిట్టుబాటు ధర ప్రభుత్వాలు చెల్లించాలి. రైతులు పండించిన పంటపై 50శాతం అదనంగా చెల్లించాలని పద్మ విభూషణ్ డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ చేసిన సిఫార్సులు ఎంతవరకు అమలు అవుతున్నాయన్న అంశాన్ని ఆలోచించాలి. రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఏ పోరాటాలు జరిగిన 'భూమి' కేంద్రంగా సాగుతున్నాయి. ఎస్సీలు, ఎస్.టి.లు గిరిజనులు, ఆదివాసులు, గొండులు ఇతర వర్గాలు భూమిని నమ్ముకొని బ్రతకు బండి లాగిస్తున్నారు. ఒక మనిషికి సగటుగా ఎంత భూమి ఉండాలి అన్నదే ప్రశ్న. ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా లాటిన్ తదితర ఖండాల్లో సగటున ఒక వ్యక్తి 8.7ఎకరాల భూమి ఉండగా భారత దేశంలో సగటు వ్యక్తికి 0.58 ఎకరాల భూమి మాత్రమే ఉంది. సంపన్నులు, భూస్వాములు చేతుల్లో వందలు,వేల ఎకరాల్లో భూమి ఉంది. సామాన్యుల చేతుల్లో గుంట, రెండు గుంటలు, 5 గుంటలు, 10 గుంటలు, 20గుంటలు, 30 గుంటలు, మహా అంటే ఒక ఎకరం, 2ఎకరాలు తప్పా భూమి ఏది? అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. రష్యాలో ఒక వ్యక్తి 7.5



ఎకరాలు, బ్రెజిల్లో 7 ఎకరాలు, చైనాలో 6.5 ఎకరాలు జర్మనీలో 5.6 ఎకరాలు. జపాన్లో 5 ఎకరాలు, భూమి ఉంటే భారత దేశంలో సగటు మనిషికి 0.58 ఎకరాల భూమి మాత్రమే ఉంది.అసలు భూమి ఎందుకు అందరికి సమానంగా లేదు. దీనికి కారణం ఎవరు? రాజకీయ పక్షాలు ఎన్నికల ముందు భూమిలేని పేదలకు భూములు పంచుతాం అని వల్లిస్తారు. కాని ఆచరణలో రూపం దాల్చిన దాఖాలు లేవు. తెలంగాణ లో ఒక కోటికి పైగా పంటలు సాగు చేస్తున్నారు. పేదలు సేద్యం చేసే భూములు తక్కువే. 96శాతం వరి,34 శాతం మొక్కజొన్న, 14 శాతం పత్తి పండిస్తుండగా సగటున పేదలు ఒక ఎకరం, అర ఎకరం కాస్త అయితే 5 ఎకరా లకు మించి లేదు. 40 నుంచి 60 లక్షల ఎకరలా అటవి, దేవదాయ, ప్రభుత్వ బంజరు భూములు తెలంగాణలో వున్నప్పటికీ ఈ భూములు సంపన్న చేతుల్లో వున్నాయి. తెలంగాణలో ఒకప్రజా ప్రతినిధికి ఏకంగా 800 ఎకరాల భూమి ఉంది. ఇలాంటి భూస్వాములు ఎంతో మంది ఉంటారు. రాష్ట్రంలో 3.6 ఎకరాల, కర్ణాకలో 4.3 ఎకరాలు, కేరళలో 2.6 ఎకరాలు, ఒడిస్సాలో 3.5 ఎకరాలు,బెంగాల్ 4.3 ఎకరాలు, బీహార్లో 1.5 ఎకరాలు, జార్ఖండ్లో 1.3 ఎకరాలు, బి.జె.పి పాలిత రాష్ట్రాలో 1.5ఎకరాల భూమి సగటు రైతుకు ఉంది. సబ్కా వికాస్ అని నినాదం వల్లిస్తున్న పాలకులు ఎవరి వికాసం కోసం పని చేస్తున్నరన్నదే ప్రశ్న. రిలయన్స్ అధినేత చేతుల్లో వేల ఎకరాలు. దేశంలోనే అతి పెద్ద మామిడితోట ఆయన చేతుల్లోనే ఉంది. ప్రపంచ మార్కెట్ను శాసిస్తుంది. భూమి కోసం కార్మికులు, రైతులు, పిడితులు, భూమికోసం ఏకంగా పోరుసాగిస్తున్న ప్పటికి పాలకులు ఎన్నికల నినాదాల వరకు పరిమితం అవుతున్నారు తప్ప సగటు బడుగు జీవి ఆత్మ గౌరవ అయినప్పటికి అయిన భూమిని అందరికి పంచడం లేదు. ఏ పోరాటం చేసిన భూమి' ప్రధాన ఎజెండగా నిలిచింది. సం పన్నులు పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులనకు పాలకులు అప్పనంగా ప్రభుత్వ భూమిని అప్పగిస్తున్నారు తప్ప.. పేదవాడి గుండే చప్పుడు వినిపించ డంలేదు. సగటు మనిషికి ఆస్తులు, అంతస్తులు లేకున్నా భూమి ఉంటే ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబిస్తుందన్న విషయం వాస్తవం కాదా "మా భూమి మాకు కావాలని తొలినాళలో పోరాటాలు చేసి విజయం సాధించారు. సగటు జీవికి భూమి ఇవాల్సి న బాధ్యత పాలకులపై లేదా అన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. ●

# భారత్, అమెరికా బాంధవ్యంపై నీలినీడలు..

జయసూర్య

**భా**రత్ ఆర్థిక రంగం 4.19 లక్షల కోట్ల డాలర్‌ల జిడిపితో జపాన్‌ను పక్కకు నెట్టి ప్రపంచంలో నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఒక కొత్త చరిత్ర సృష్టించింది. 11 సంవత్సరాల అధికార కాలాన్ని పూర్తి చేసుకొన్నప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్, అమెరికా ఇరు దేశాల మధ్య ఇండో, పసిఫిక్ వ్యూహాత్మక భాగస్వామ్యం నుంచి వాణిజ్యం, సాంకేతికత, ఉగ్రవాద నిరోధకత, ఇంధనం ప్రధాన అంశాలుగా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 13న, అమెరికా శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో మన ప్రధానితో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమావేశం ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకుంది. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్ లక్ష్యం 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్(మాగా), వికసిత భారత్ అంటే మేక్ ఇండియా గ్రేట్ ఎగైన్ (మిగా) రెండూ మరింత భాగస్వామ్యంతో 'మెగా' అవతరింప చేస్తుందని ఆద్వైపాక్షిక సమావేశం దిశానిర్దేశం అందించింది. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్, జనవరి 20న ప్రమాణస్వీకారం చేసి, 2025 సంవత్సరాన్ని సంచలన నిర్ణయాలతో ప్రభావితం చేస్తున్నాడు. 47వ దేశాధ్యక్షుడైన ట్రంప్ శాంతిదూత, నోబెల్ విజేత అనిపించుకోవాలనే తాపత్రయం స్పష్టమవుతోంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని, ట్రంప్ యంత్రాంగం నిర్ణయించి రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించే విధంగా ప్రపంచంలో ఒత్తిడి తేవటానికి వాణిజ్య యుద్ధానికి తెరతీసాడు. అగ్రరాజ్యాధిపత్యం, వ్యక్తిగత ప్రతిష్టా ప్రలోభంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ట్రంప్ ధోరణి, పాక్ ఇండియాల మధ్య ప్రగల్భాలను ఇండియా నిర్ద్వంద్వంగా జూలైలో త్రోసిపుచ్చింది. 'రష్యా చట్టం సాంక్షనింగ్' సుంకాల బెదరింపు, చట్ట వ్యతిరేక ప్రవాస భారతీయుల తరలింపు ప్రతీకార చర్యలను మోడీ ప్రభుత్వం దీటుగా స్పందించింది. ఖాతరు చేయకపోగా అమెరికా డబుల్ స్టాండర్డ్స్ వైఖరిని దుయ్యబట్టింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసిఉక్రెయిన్‌తో యుద్ధానికి భారత్ అండగా ఉందనే అవాస్తవ నేరారోపణ, ఆ యుద్ధం మోడీ చేసే యుద్ధంగా 'ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవ్రో నిందించే దిగజారుడు స్థాయికి అమెరికా చేరింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనాను, ఇతర దేశాలను వదిలిపెట్టి ఇండియాను ఒంటరి చేసి వాణిజ్య యుద్ధంతో ఇంకా రెచ్చగొట్టే కంటగింపు వ్యవహారాలకు,



అమెరికా పాల్పడుతోంది. ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా శరవేగంగా పరివర్తన చెందే బాటలోపయనిస్తున్న భారత్, ట్రంప్ ప్రభుత్వ కుత్సిత మనస్తత్వం కారణంగా 47 బిలియన్ డాలర్‌ల విలువైన అంచనా ఎగుమతులపై ప్రభావం పడుతోంది. అయినా కయ్యానికి కాలుదువ్వే రెచ్చగొట్టే వ్యాఖ్యలను, మోడీ ప్రభుత్వం పట్టించుకోకుండా రాజకీయ విజ్ఞతతో వ్యవహరిస్తోంది. ఏడు నెలల విరామం తర్వాత సెప్టెంబరు 26న ఐక్యరాజ్యసమితి జనరల్‌అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించేందుకు ప్రధాని మోడీ అక్కడకు వెళ్లవలసి ఉంది. ఫిబ్రవరి నుంచి సెప్టెంబరు నెలాఖరు వరకు ట్రంప్ సృష్టిస్తున్న ఆర్థిక యుద్ధ పరిణామాల నేపథ్యంలో భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఏకాభిప్రాయం ఎంతవరకు సాధించగలదో వేచి చూడవలసినదే. భారత వ్యవసాయ రంగాన్ని, పాడి పరిశ్రమ రంగాన్ని అమెరికా కంపెనీల కోసం తెరిచేందుకు భారత్‌కు సుముఖత లేదు. ఇరుదేశాల మధ్య పలు విడతలు చర్చలు కొనసాగినా, ఏకాభిప్రాయ సాఫల్యం అంతగా లేదు. పైగా అపరాధ సుంకాలు. అమెరికా విధించిన వాణిజ్య సమర నేపథ్యంలో 2025 సంవత్సరాంతంలో భారత్‌తో వివిధ దేశాల వాణిజ్య సంబంధ బాంధవ్యాలు అత్యంత కీలకంగా మార్పు చెందనున్నాయి. రెడీమేడ్ దుస్తులు, ఔళిపరిశ్రమ, రత్నాలు, ఆభరణాలు, రొయ్య పరిశ్రమ, తివాసీ, ఫర్నిచర్ వంటి రంగాలు ఈ నిర్హేతుక సుంకాల ప్రభావం వలన దెబ్బతినే దుస్థితి పొంచి ఉంది. ఆగస్టు 6న ట్రంప్14329 ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వు, ఆగస్టు 27 నుంచి అమలు అవుతోంది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్'ల అధ్యక్షుడు ఎన్.సి.రల్హాన్ వివరణ ప్రకారం ఇండియానుంచి అమెరికా ఎగుమతి షిప్‌మెంట్స్ (47-48 బిలియన్ విలువ డాలర్‌లు) ఉత్పత్తులు, చైనా, వియత్నాం, కంబోడియా, ఫిలిప్పైన్స్, తదితర సౌత్ ఈస్ట్, సౌత్ ఏసియన్ దేశాలతో పోలిస్తే పోటీ కోల్పోయి తీవ్రంగా దెబ్బతింటాయి. నేడు భారత్ రూ.3 లక్షల కోట్ల విలువైన వస్త్రాలు, నేత ఉత్పత్తులు, సరుకులు ఎగుమతి చేస్తూ ప్రపంచంలో ఆరో అతి పెద్ద ఎగుమతి దారునిగా ఉంది. 2030 నాటికి రూ. 9 లక్షల కోట్లకు పెంచాలని మోడీ ప్రభుత్వం రైతులు, నేత కార్మికులు, డిజైనర్లు వ్యాపారుల వృద్ధికి కొత్త మార్గాలు వేస్తోంది. గత 11సంవత్సరాలలో స్వదేశీ మంత్ర ప్రాధాన్యత కారణంగా దేశంలో పెట్టుబడి వ్యయాలు గణనీయంగా పెరిగాయి. 2025-26లో ఈవ్యయం రూ.11.2 లక్షల కోట్లకు చేరింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో సమ్మిళిత వృద్ధి, జాతీయ స్వదేశీ సాధికారత, స్వావలంబన దిశలో ఆత్మనిర్భర్ భారత్ పురోగమిస్తోంది. మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ యూ ఆర్ గ్రేట్' అని రాసి మన ప్రధానికి పుస్తకాన్ని బహుకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మానసిక, వ్యక్తిత్వ ప్రవర్తన ప్రపంచ రాజకీయ నీతిజ్ఞులకు విస్మయం కలిగిస్తోంది. ●

# నియంతలతో మోడీకి సావాసమా?



ఎంత చేసినా.. చివరికి భారత్ మాతోనే: అమెరికా

**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** షాంఘై సహకార సదస్సు (ఎస్‌ఇఒ) తర్వాత భారత్‌పై ట్రంప్ కార్యవర్గం అక్కసు మరింత పెరిగిపోయింది. తాజాగా అమెరికా ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ ఎస్‌ఇఒ సదస్సు మొత్తం నాటకీయంగా ఉందని అభివర్ణించారు. ఆయన ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని విమర్శించారు. ఆ చర్యలు ఉక్రెయిన్ యుద్ధాన్ని ఎగదోసేలా ఉన్నాయన్నారు. ఎస్‌ఇఒ సదస్సు సుదీర్ఘంగా జరిగినా.. నాటకీయంగా ఉందని పేర్కొన్నారు. ఏది ఏమైనా భారత్ మాత్రం అతిపెద్ద ప్రజాస్వామ్యమన్నారు. దాని విలువలు మాకు దగ్గరగా ఉంటాయి కానీ, చైనా, రష్యాలకు కాదన్నారు. చైనా, భారత్‌లు రష్యా యుద్ధానికి బలం చేకూరుస్తుండటం వల్లే తాము, మిత్ర దేశాలు రంగంలోకి దిగామని బెసెంట్ పేర్కొన్నారు. భారత్-అమెరికా బంధం బలమైన పునాదులపై ఉందన్నారు. ఇరు దేశాలు అభిప్రాయభేదాలను పరిష్కరించుకొనే సత్తా ఉన్నవేనని అన్నారు. అదే సమయంలో భారత్‌పై ఆంక్షలకు వాణిజ్య చర్చలు మందకొడిగా సాగడం కూడా ఓ కారణమని పేర్కొన్నారు. రష్యా చర్యలకు అన్ని అవకాశాలు తమ పరిశీలనలో ఉన్నట్లు బెసెంట్ పేర్కొన్నారు. మరోవైపు భారత ప్రధాని నరేంద్రమోడీ- రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ ముగిసిన కొన్ని గంటల సమయంలోనే ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. భారత్‌తో వాణిజ్యం పూర్తిగా ఏకపక్షంగా ఉందని పేర్కొన్నారు. అధిక సుంకాల కారణంగా భారత్‌కు అమెరికా వస్తువులను విక్రయించలేకపోతోందని ఆరోపించారు. భారత్ జీరో టారిఫ్‌లకు అంగీకరించినా అప్పటికే సమయం చేజారి పోయిందన్నారు. ట్రంప్ కార్యవర్గం మొత్తం భారత్‌పై ఆంక్షలకు రష్యా చమురు, వాణిజ్య చర్చలను కారణంగా చెబుతుంటే ప్రత్యర్థులు మాత్రం ట్రంప్ స్వార్థంతో న్యూఢిల్లీని దూరం చేసుకొన్నట్లు చెబుతున్నారు. ఆయన నోబెల్ బహుమతి పొందేందుకు భారత్ సహకరించలేదన్న అక్కసే కారణమని కొందరు అంటున్నారు. తాజాగా అమెరికా మాజీ ఎన్ఎస్ఏ జాన్ సులేవాన్ మాట్లాడుతూ పాకిస్థాన్‌తో కుటుంబ వ్యాపార ఒప్పందాల కోసం భారత్ స్నేహాన్ని అమెరికా అధ్యక్షుడు వదులుకొన్నారని చెప్పారు.

**అది సిగ్గుచేటు:** ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మరోసారి భారత్‌పై తన నోటికి పనిచెప్పారు. అతిపెద్ద నియంతలతో కలిసి ప్రధాని మోడీ వేదిక పంచుకోవడం సిగ్గుచేటన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ భారత్ ఐరోపా, ఉక్రెయిన్‌తో కలిసి పనిచేయాలని రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేయాలన్నారు. శాంతికి మార్గం అన్నివైపుల నుంచి వెతుకుతుందని దానిలో న్యూఢిల్లీ నుంచి కూడా అని పేర్కొన్నారు.



## 1400కు పెరిగిన అఫ్ఘాన్ భూకంప మృతులు

### 3వేలమందికిపైగా గాయాలు, భారత్‌నుంచి ఆహారం, టెంట్లు సరఫరా

**కాబూల్, సెప్టెంబరు 2:** అఫ్గానిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం కారణంగా మరణించిన వారి సంఖ్య 1400 దాటింది. మరో 3,000 మందికిపైగా గాయపడ్డారు. 6.0 తీవ్రతతో సంభవించిన భూకంప తాకిడికి గ్రామాలకు గ్రామాలే ధ్వంసమయ్యాయి. తాలిబన్ ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వేల సంఖ్యలో ప్రజలు ఇంకా శిథిలాల కిందే చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు. మరోవైపు భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, అన్ని రకాలుగా సాయం చేస్తామని హామి ఇచ్చారు. బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులను భారత్ కంటైనర్లలో పంపించింది. పర్వత ప్రాంతమైన తూర్పు అఫ్గానిస్థాన్‌లో భూకంపం తాకాయి. శిథిలాల కింద అనేకమంది ఇంకా సజీవంగా ఉన్నారని అనుమానిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న ఆప్తులను రక్షించుకొనేందుకు చేతులతోనే చాలా మంది మట్టిని తవ్వితీస్తున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. సాయం అందడంలో జరుగుతున్న జాప్యం కారణంగా వీరంతా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రంతా పలు మార్లు భూమి కంపిస్తూనే ఉందని తెలిపారు. పాకిస్థాన్‌లోనూ పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. ఇప్పటికే మానవతా సాయాన్ని భూకంప ప్రభావిత ప్రాంతాలకు పంపించడం ప్రారంభించామని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు. వాటిలో బియ్యం, ఇతర ఆహార పదార్థాలు ఉన్నాయి. అంతకు ముందు భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, ఆఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి మోలావి అమీర్ ఖాన్ ముత్తాకోతో మాట్లాడారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాబుల్‌కు భారత్ 1000 కుటుంబాలకు సరిపడ టెంట్లను పంపించిందని పేర్కొన్నారు. 15 టన్నుల ఆహార సామగ్రిని పంపించందని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ కష్ట సమయంలో ఆఫ్గానిస్థాన్‌కు భారత్ అండగా ఉంటుందని అన్నారు.

## జిన్‌పింగ్ రైట్‌హ్యాండ్‌తో మోడీ భేటీ..ఆంతర్యమేమిటి?



**బీజింగ్, సెప్టెంబరు 2:** చైనా కమ్యూనిస్టు పార్టీలో కైక్వీ చాలా కఠినమైన వ్యక్తి. ఆయను అసలు నవ్వడు అనే పేరుంది. అతడు అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు కుడిభుజం అని పార్టీ వర్గాలు చెబుతుంటాయి. పార్టీలో పలు కీలక పదవులను ఆయన నిర్వహిస్తున్నారు. బీజింగ్‌లోని విదేశీ దౌత్యవేత్తలు ఆయనతో భేటీ కావడానికి ఆసక్తి చూపినా చాలావరకు ఆయన వాటికి దూరంగా ఉంటారు. కానీ, ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వయంగా కైక్వీని రంగంలోకి దింపారు. భారత ప్రధానితో ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని సూచించారు. ప్రధాని మోడీ-కైక్వీ మధ్య దాదాపు 45నిమిషాలపాటు సమావేశం జరగడం తింజాయన్ దౌత్యవర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. ఈ సందర్భంగా ప్రధాని తన ఆలోచనలను ఆయనతో పంచుకున్నారు. ఎస్‌సిఒలో పాల్గొన్న ఏ దేశ నాయకుడినీ ఆయన బహిరంగంగా కలవలేదు. కానీ, మోడీ జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీకి మాత్రం హాజరయ్యారు. ఇరు దేశాల సంబంధాలు వేగంగా సాధారణ స్థితికి చేరడానికి ఈ భేటీ దోహదపడుతుందని నమ్ముతున్నారు. చైనాలోని భారత వ్యతిరేక వర్గాలకు ఈ భేటీ బలమైన సంకేతాలు పంపినట్లు భావిస్తున్నారు.

**ఎవరీ కైక్వీ..?** కైక్వీ ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్‌లో ఫస్ట్‌ర్యాంకింగ్ హోదా, పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. అన్నింటికీ మించి జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు. ఆయనకు చీఫ్ ఆఫ్ స్టాఫ్. మావో యుగం తర్వాత ఈ రెండు పదవులు ఏకకాలంలో చేపట్టిన వ్యక్తి ఆయనే. చైనాలోని అధికార క్రమంలో ఐదో స్థానంలో ఉన్నారు. ఫుజియాన్ ప్రావిన్స్‌కు చెందిన కై, షీ జిన్‌పింగ్‌ను 1980లో తొలిసారి కలిశారు. ప్రస్తుతం ర్యాంకులు ఎలా ఉన్నా చైనా ప్రీమియర్ లి క్వియాంగ్‌తో సమానంగా ఆయన మాట చెల్లుబాటుఅవుతుంది.



## ఇళ్లల్లోకి యమున వరద నీరు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** గత కొన్నిరోజులుగా ఉత్తరాదిలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. హర్యానాలోని యమునానగర్‌లోని హత్నికుండ్ బ్యారేజీ వద్ద నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుండడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ఢిల్లీలోని యమునా నది డేంజర్ మార్క్ దాటి ప్రవహిస్తోంది. ఇళ్లల్లోకి వరద నీరు చేరుతుండడంతో యమునా తీర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు వరద హెచ్చరికను జారీ చేశారు. మంగళవారం తెల్లవారుఝామున యమునా నది 205.33 మీటర్ల డేంజర్ మార్క్ దాటడంతో దేశ రాజధానిలో భారీ వరదలు పోటెత్తే అవకాశం ఉందని ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే ఖాళీ చేసి, ప్రభుత్వం ఏర్పాటుచేసిన సహాయక శిబిరాలకు చేరుకోవాలని సూచించింది. మరోవైపు మంగళవారం సాయంత్రంలోగా యమునా నది 206 మీటర్ల ఎత్తుకు చేరుకోవచ్చని వాతావరణశాఖ అంచనావేస్తోంది. దీంతో పలు కార్యాలయాలు తమ ఉద్యోగులను ఇంటి నుంచే పని చేయాలని సూచించాయి. పలు పాఠశాలలు ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నాయి. భారీ వర్షాలకు వరద నీరు పోటెత్తడంతో ఢిల్లీ రోడ్లు జలమయమయ్యాయి. ఢిల్లీ, జైపూర్ హైవేపై 7,8 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. దాదాపు 3 గంటలకు పైగా ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రతిపక్షాలు ఢిల్లీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

## బాలివుడ్ డైరెక్టర్ సంజయ్‌లీలా భన్సాలీపై ఎఫ్ఐఆర్

**జైపూర్, సెప్టెంబరు 2:** ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ వివాదంలో చిక్కుకున్నారు. తన ప్రతిష్ఠాత్మక చిత్రం 'లవ్ అండ్ వార్' కోసం లైన్ ప్రొడ్యూసర్‌గా నియమించుకుని, డబ్బులు చెల్లించకుండా మోసం చేయడమే కాకుండా, తనపై దాడి చేసి బెదిరించారని ఆరోపిస్తూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఘటన రాజస్థాన్‌లో చోటుచేసుకుంది. రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లా, బిచ్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఎఫ్ఐఆర్ నమోదైనట్లు పోలీసులు తెలిపారు. జోధ్‌పూర్‌కు చెందిన రాధా ఫిల్మ్స్ అండ్ హాస్పిటాలిటీ సీఈఓ ప్రతీక్ రాజ్ మాథుర్ ఈ ఫిర్యాదు చేశారు. 'లవ్ అండ్ వార్' చిత్రానికి తనను లైన్ ప్రొడ్యూసర్‌గా నియమించుకున్నారని, ఈ మేరకు అధికారిక ఒప్పందం లేకపోయినా ఈమెయిల్ ద్వారా ధ్రువీకరించారని ఆయన తెలిపారు. ప్రభుత్వ అనుమతులు, భద్రతా ఏర్పాట్లు వంటి కీలక పనులన్నీ తానే చూసుకున్నానని, అయితే తర్వాత తనను తొలగించి, ఇవ్వాల్సిన పారితోషికం చెల్లించలేదని మాథుర్ ఆరోపించారు. కేవలం డబ్బులు ఎగ్గొట్టడమే కాకుండా, తనతో దురుసుగా ప్రవర్తించారని కూడా మాథుర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆగస్టు 17న బికనీర్‌లోని హోటల్ నరేంద్ర భవన్‌లో భన్సాలీ, ఆయన ప్రొడక్షన్ మేనేజర్లు ఉత్కర్ష్ బాలి, అర్వింద్ గిల్ తనను తోసివేసి, తీవ్ర పదజాలంతో దూషించారని ఆరోపించారు. భవిష్యత్తులో తన కంపెనీకి అవకాశాలు రాకుండా అడ్డుకుంటామని బెదిరించారని కూడా ఆయనతెలిపారు. నమ్మకద్రోహం, చీటింగ్ కింద ఈ కేసునమోదు చేశారు. మొదట పోలీసులు కేసునమోదు చేయడానికి నిరాకరించడంతో మాథుర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## మేడిన్ ఇండియా విక్రమ్ 32 చిప్ ప్రధాని మోడీకి అందజేత

### సెమికాన్ సదస్సులో అందచేసిన కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం భారతదేశంలో తయారు చేసిన తొలి చిప్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అందజేశారు. 'విక్రమ్ 32' బిట్ ప్రాసెసర్, నాలుగు ఆమోదించిన ప్రాజెక్టుల టెస్ట్ చిప్‌లను కూడా ప్రధాని మోదీకి అందించారు. నేటి సాంకేతికతకు సెమీకండక్టర్లు చాలా ముఖ్యమైనవి. ఆరోగ్య సంరక్షణ, రవాణా, కమ్యూనికేషన్, రక్షణ, అంతరిక్షం వంటి ముఖ్యమైన వ్యవస్థలలో ఇది ఉపయోగించడం జరుగుతుంది. చైనాఅమెరికా మధ్య నిజమైన యుద్ధం చిప్ పర్యావరణ వ్యవస్థకు సంబంధించినదే. ప్రపంచం మొత్తం డిజిటల్, ఆటోమేషన్ వైపు కదులుతున్నందున, ఆర్థిక భద్రత, వ్యూహాత్మక స్వాతంత్రం కోసం సెమీకండక్టర్లు అవసరం అయ్యాయి. పధానమంత్రి మోదీ మంగళవారం ఢిల్లీలో సెమికాన్ ఇండియా 2025ను ప్రారంభించారు. 2021 నుండి దేశంలో 10 సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. దీనిపై 18 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం, ప్రధానమంత్రి దార్శనిక ఆలోచనతో కొత్త ప్రారంభం కోసం మేము మొదటిసారి కలిశామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. మేము ఇండియా సెమీ కండక్టర్ మిషన్‌ను ప్రారం భిం చాము. కేవలం 3.5 సంవత్స రాలలో, ప్రపంచం భారతదేశం వైపు నమ్మకంగా చూస్తోంది. నేడు, దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల తయారీ వేగంగా జరుగుతోంది. ఇప్పుడే మొదటి మేడ్‌ఇన్ ఇండియా" చిప్‌ను ప్రధాని మోదీకి అందించామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## నేను చనిపోయినా ఆజాద్ మైదాన్ వీడి వెళ్లేదిలేదు..

### మరాఠా రిజర్వేషన్ ఉద్యమకారుడు మనోజ్‌పాటిల్ జరాంగే



**ముంబయి, సెప్టెంబరు2:** మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ నిరాహార దీక్ష చేపట్టిన మనోజ్ జరంగే పాటిల్ తను చనిపోయినా సరే నిరాహార దీక్ష చేస్తున్న ఆజాద్ మైదానాన్ని వదిలి వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. ముంబయి పోలీసులు నిరాహార దీక్ష కొనసాగించడానికి అనుమతి నిరాకరించిన నేపథ్యంలో మనోజ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై నిరసనకారులు ముం బయిలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై మనోజ్ మండిపడ్డారు. మరాఠా రిజర్వేషన్లకు మద్దతుగా ఎగిసిపడతున్న ప్రజా నిరసనలను మీరు తట్టుకోలేరు అంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీను హెచ్చరించారు. మీరు ప్రజా నిరసనలను తట్టుకోలేరు. నేను చనిపోయినా సరే, ఈ స్వేచ్ఛా మైదానం నుంచి లేవను. ఒక వేళ నేను చనిపోతే, మీరు మౌనంగా ఉండండి. ఒక వేళ మీరు పోలీసులను ఉపయోగించి, నిరసనకారులను తరిమికొట్టాలనుకుంటే, దానికి మీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించకోకతప్పదని జరాంగె పేర్కొన్నారు. మరాఠాలకు రిజర్వేషన్లు కోరుతూ మనోజ్ జరంగే పాటిల్ చేపట్టిన నిరాహార దీక్ష వల్ల ముంబయి జనజీవనం స్తంభించింది. ముఖ్యంగా ఆజాద్ మైదాన్ వెలుపల నిరసనకారుల వాహనాలు ఉండడంతో ట్రాఫిక్ జామ్ అయిపోయి, సామాన్య ప్రజానీకానికి తీవ్రమైన ఇబ్బంది ఏర్పడింది. ఈ నేపథ్యంలో బొంబాయి హై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మనోజ్ పాటిల్ నిర్దేశిత నిబంధనలు, షరతులు ఉల్లంఘింటారని, అందువల్ల దీక్షకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. లేకుంటే కోర్టు ధిక్కరణ కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనితో ముంబయి పోలీసులు ఆజాద్ మైదాన్ ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని నిరసనకారులను కోరారు. న్యాయం జరుగుతుందని నాకు 100 శాతం నమ్మకం ఉంది. ప్రస్తుతం ముంబయిలో ఎక్కడా ట్రాఫిక్ జాంలేదు. మావాళ్లు తమ వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించి, షెడ్లలో పార్క్ చేశారు. ఆజాద్ మైదాన్ నుంచి మమ్మల్ని తరిమికొట్టాలనుకుంటే, అది ప్రభుత్వానికే నష్టం. గత రెండేళ్లుగా మేము శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నాం. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టం పరిధిలోనే నిరసనలు కొనసాగిస్తున్నాం. కోర్టు కూడా మాకు న్యాయం చేస్తుందని మేము ఆశిస్తున్నామని,మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలనే తమ డిమాండ్ నెరవేరే వరకు నిరసనకారులు ముంబయి విడిచి వెళ్లరని మనోజ్ పాటిల్ స్పష్టం చేశారు.



## పంజాబ్ ఆప్‌లో భగ్గుమన్న విభేదాలు

**సనౌర్ (పంజాబ్), సెప్టెంబరు 2:** పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. పార్టీ ఢిల్లీ నాయకత్వాన్ని, ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌ను బహిరంగంగా విమర్శించిన కొన్ని గంటల్లోనే సనౌర్ ఎమ్మెల్యే హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా అత్యాచారం ఆరోపణలపై అరెస్ట్ కావడం రాజకీయంగా కలకలం రేపుతోంది. గత రాత్రి 10:17 గంటలకు పటియాలా సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌లో హర్మీత్ సింగ్ మాజీ భార్య ఫిర్యాదు చేశారు. 2014 ఫిబ్రవరి నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఎమ్మెల్యే తనపై అత్యాచారానికి పాల్పడ్డారని, మోసం చేశారని, బెదిరించారని ఆమె ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన కొన్ని గంటల్లోనే, మంగళవారం ఉదయం హర్యానాలోని కర్నాల్‌లో ఉన్న బంధువుల గ్రామంలో హర్మీత్ సింగ్‌ను పంజాబ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### శబరిమలై ఆచారాలను పరిరక్షిస్తాం.. టిడిబి ఛైర్మన్‌ప్రశాంత్

**తిరువనంతపురం, సెప్టెంబరు 2:** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో మహిళలను అనుమతించాలనే తన వైఖరి నుంచి ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు వెనక్కి తగ్గుతోంది. శబరిమల ఆచారాలను పరిరక్షిస్తామని, సుప్రీంకోర్టును ఒప్పించడానికి ప్రయత్నిస్తామని టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ వెల్లడించారు. మహిళల ప్రవేశానికి సంబంధించిన పిటిషన్‌లో న్యాయ నిపుణులతో సంప్రదించిన తర్వాత కొత్త అఫిడవిట్‌ను అత్యున్నత న్యాయస్థానంలో సమర్పించాలని బోర్డు యోచిస్తోంది. సెప్టెంబరు 20న పంబా నది ఒడ్డున గ్లోబల్ అయ్యప్ప సమావేశం భారీ ఎత్తున నిర్వహిస్తామని దేవాదాయ శాఖ మంత్రి వి.ఎన్.వాసవన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ మీడియాతో మాట్లాడారు. మహిళల ప్రవేశ పిటిషన్‌లో న్యాయనిపుణులతో సంప్రదించి కొత్త అఫిడవిట్ సమర్పించాలని బోర్డు పరిశీలిస్తోంది. ఈ విషయం ఇప్పుడు సుప్రీం కోర్టు ముందు ఉంది.

## 100 బిలియన్ డాలర్లకు ద్వైపాక్షిక వాణిజ్యం

### ఢిల్లీలో అరబ్‌ఎమిరేట్స్ మంత్రితో కేంద్ర మంత్రి సమీక్ష



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారత్, యూఏఈ ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా 2030 నాటికి చమురేతర ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలని సమున్నత లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని (సెపా) సమీక్షించిన అనంతరం, మారుతున్న ప్రపంచ వాణిజ్య పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, యూఏఈ విదేశీ వాణిజ్య మంత్రి థానీ బిన్ అహ్మద్ అల్ జెయౌదీ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీ వివరాలను కేంద్ర ప్రభుత్వం విడుదలచేసింది. సెపా ఒప్పందం కింద సాధించిన ప్రగతిని మంత్రులిద్దరూ సమీక్షించారు. భవిష్యత్తులో పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో కలిసి పనిచేయాలని అంగీకారానికి వచ్చారు. వాణిజ్యాన్ని మరింత సులభతరం చేసేందుకు స్థానిక కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్ (రూపాయి దిర్హామ్), యూఏఈలో 'భారత్ మార్ట్' ఏర్పాటు వంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఇరు దేశాల మంత్రులు అభిప్రాయపడ్డారు. వాణిజ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవడం ద్వారా సెపా పర్యవేక్షణను మెరుగుపరచాలని నిర్ణయించారు. భారత ఫార్మా కంపెనీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు యూఏఈలో కొత్తగా ఏర్పాటైన ఎమిరేట్స్ డ్రగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ కీలక పాత్ర పోషిస్తుందని భారత ప్రతినిధి బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈసమావేశంలో భాగంగా ఫార్మా, ఆహార రంగాల ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో పాటు 2026లో దుబాయ్‌లో జరిగే 'గల్ఫ్ ఫుడ్' ప్రదర్శనలో భారత్‌ను భాగస్వామ్య దేశంగా గుర్తించేందుకు ఒప్పందం కుదిరింది.

## ప్రత్యేకరైలులో చైనా చేరుకున్న కొరియా అధినేత కిమ్‌జాంగ్ ఉన్



**ప్యాంగ్యాంగ్(ఉత్తరకొరియా), సెప్టెంబరు 2:** అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా నేతృత్వంలోని ప్రపంచ కూటమికి బలమైన సంకేతాలు పంపుతూ ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మంగళవారం చైనాలో అడుగుపెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో జరగనున్న సైనిక కవాతులో ఆయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా హాజరుకానుండటం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ప్యాంగ్యాంగ్ నుంచి తన ప్రత్యేక బుల్లెట్‌ప్రూఫ్ రైలులో విదేశాంగ మంత్రి చో సోన్‌హుయ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బయల్దేరిన కిమ్ బీజింగ్‌కు చేరుకున్నారని ఉత్తర కొరియా అధికారిక మీడియా వెల్లడించింది. 2023లో రష్యా పర్యటన తర్వాత కిమ్ విదేశాలకు వెళ్లడం ఇదే తొలిసారి. అలాగే, 2019 జనవరి తర్వాత ఆయన చైనాలో పర్యటించడం కూడా ఇదే ప్రథమం.

## సంక్షిప్తంగా..

### మహారాష్ట్ర మసీదులో గణేశుడు



**ముంబయి, సెప్టెంబరు 2:** మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా గొట్ఖిండీ గ్రామం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. ఇక్కడ స్థానికులు ఏటా గణేశుడి విగ్రహాన్ని మసీదులో ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు. 1980లో ఈ సంప్రదాయం ప్రారంభమైంది. ఆ యేడాది భారీ వర్షం కారణంగా ఓ గణపతి విగ్రహాన్ని మసీదులోకి మార్చారు. అప్పటి నుంచి ఏటా మసీదులోనే వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు. హిందూ ముస్లింలు, ఉమ్మడిగా ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు. ఒకసారి బక్రీద్, వినాయక చవితి ఒకేసారి రాగా, ముస్లింలు నమాజ్ మాత్రమే చేసి, కుర్బానీకి దూరంగా ఉన్నారు.

### ఐసియులో శిశువులను కరిచిన ఎలుకలు



**భోపాల్, సెప్టెంబరు 2:** ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్న ఇద్దరు శిశువులను ఎలుకలు కరిచిన ఘటన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో చోటుచేసుకుంది. వారం కిందట జన్మించిన ఇద్దరు శిశువులను, రాష్ట్రంలోని అతిపెద్ద ఆసుపత్రుల్లో ఒకటైన మహారాజ యశ్వంతరావు చికిత్సాలయలోని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చారు. ఐసియూలో చికిత్స తీసుకుంటున్న ఆ శిశువుల శరీరాలపై గాయాలను గుర్తించిన నర్సుల బృందం డాక్టర్లకు సమాచారం అందించారు. దీంతో ఐసియులో ఉన్న సిసిటివిని పరిశీలిస్తే ఆ పసిపిల్లల వద్దకు ఎలుకలు వచ్చిన దృశ్యాలు కనిపించాయి. దీంతో అవే శిశువులను గాయ పరిచినట్లు అనుమానిస్తున్నారు. మొదటగా ఈ ఘటన ఆదివారం జరుగగా, మరుసటి రోజే మరో ఘటన జరగడం గమనార్హం. దీంతో అక్కడి వైద్య నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శ నగా కనిపిస్తోందని శిశువుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

### సూడాన్‌లో కొండచరియలు విరిగిపడి 1000 మంది మృతి



**ఖర్టూమ్, సెప్టెంబరు 2:** సూడాన్‌లో ఓ పెను విషాదం చోటుచేసుకుంది. పశ్చిమ సూడాన్‌లోని మర్రా పర్వత ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో ఏకంగా వెయ్యి మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర దుర్ఘటనలో ఓ గ్రామం పూర్తిగా నేలమట్టం కాగా, ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. సూడాన్ లిబరేషన్ మూవ్‌మెంట్/ఆర్మీ (ఎస్ఎల్ఎం/ఏ) ఈ విషయాన్ని ధృవీకరించింది. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆగస్టు 31వ తేదీన ఈ దుర్ఘటన జరిగిందని అబ్దెల్వాహిద్ మహ్మద్ నూర్ నేతృత్వంలోని ఈ బృందం తెలిపింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు, పురుషులు ఉన్నారని పేర్కొంది. ఉత్తర డార్ఫుర్ రాష్ట్రంలో సైన్యానికి, పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్)కు మధ్య భీకర అంతర్యుద్ధం జరుగుతుండటంతో ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రజలు మర్రా పర్వత ప్రాంతాలకు శరణార్థులుగా వలస వచ్చారు. ఇప్పటికే ఆహారం, మందుల కొరతతో ఇబ్బందులు పడుతున్న వీరు, ఇప్పుడు ప్రకృతి విపత్తు రూపంలో మృత్యువాత పడటం అందరినీ కలచివేస్తోంది.


### ప్రపంచ యాత్రికుని బైక్ చోరీ



**నాటింగ్‌హామ్ (బ్రిటన్), సెప్టెంబరు 2:** బైక్ పై ప్రపంచ యాత్రకు బయ లుదేరిన ముం బై యువకుడు యోగేశ్ అలెకరికి యూకేలో చేదు అనుభవం ఎదురైంది. నాటింగ్ హామ్ లోని ఓ పార్క్‌లో పెట్టిన బైక్ ను దొంగలు ఎత్తుకెళ్లారు. స్థానికంగా ఉంటున్న ఓ స్నేహితుడిని కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసి తిరిగొచ్చే సరికి బైక్ మాయమైందని యోగేశ్ వాపోయాడు. నలుగురు యువకులు తన బైక్ ను ఎత్తుకెళ్లినట్లు సీసీటీవీ కెమెరాల్లో రికార్డైందని చెప్పాడు. పాస్ పోర్ట్, వీసా వంటి కీలక డాక్యుమెంట్లతో పాటు డబ్బు కూడా అం దులోనే ఉండిపోయిందని పేర్కొన్నాడు. ప్రస్తు తం తాను కట్టుబట్టలతో మిగిలానని వాపో యాడు. 2025 మే 1న ముంబై నుంచి బైక్ పై ప్రపంచయాత్రకు బయలుదేరానని యోగేశ్ చెప్పారు. ఇప్పటి వరకు 118రోజుల్లో 17 దేశా లను చుట్టేశానని, మొత్తంగా 24వేల కిలోమీ టర్లు తిరిగానని యోగేశ్ వివరించాడు. బైక్ చోరీ కావడంతో ప్రస్తుతం యాత్ర కొనసాగించాలన్నా ఇంటికి చేరుకోవాలన్నా వీలులేకుండా పోయిం దని నిరాశ వ్యక్తం చేశాడు. దొంగలు బైక్ ఎత్తుకెళుతున్న సీసీటీవీ ఫుటేజీని షేర్ చేస్తూ తన ఈ పోస్టును షేర్ చేయాలని, అధికారులు వేగంగా స్పందించేందుకు సాయం చేయాలని ఫాలోవర్లకు విజ్ఞప్తి చేశాడు.

# ఎరువుల అక్రమ విక్రయాలు, బ్లాక్ మార్కెటింగ్‌పై ఉక్కుపాదం

## - సీఎం చంద్రబాబునాయుడు



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎరువుల అక్రమ విక్రయాలు,బ్లాక్ మార్కెటింగ్‌పై ఉక్కుపాదం మోపాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయు ఆదేశించారు.రైతులకు ఎరువులకు లోటు ఉందనే మాట విన్పించకూడదన్నారు.ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు సీఎం చంద్రబాబు చేశారు ఎరువుల లభ్యత, సరఫరా, ఎరువులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈసారి రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఎరువులు ఏపీకి వచ్చాయని తెలిపారు అధికారులు. ఈ క్రాప్ ద్వారా ఎంత సాగవుతుంది.. ఎంత వినియోగం జరుగుతుందో లెక్కించాలని సూచించారు. పంటల సాగు, సరఫరా, లభ్యత, వినియోగంపై నిరంతరం పర్యవేక్షించాలని మార్గనిర్దేశం సీఎం చంద్రబాబు చేశారు.ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించిన రైతులకు పలు రకాల సబ్సిడీలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉద్యాన పంటలకు ఆయా పంటల సాగు ఖర్చుల ప్రకారం అన్నదాతలకు మద్దతు ధర దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన తెగుళ్లపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు సీఎం. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని... వీటిని తొలగించాల్సి న అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు తెగుళ్ల వ్యాపించకుండా పరిహారం చెల్లించి అయినా తెగులు వచ్చిన పంటను వెంటనే తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.ఎరువుల లభ్యత, సరఫరా, పక్కదారి పట్టకుండా తీసుకుంటున్న చర్యలపై కచ్చితమైన కార్యచరణ అవసరమన్నారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.నేను పదే,పదే ఈ విషయాన్ని పనురుద్ఘాటిస్తున్నానంటే పరిస్దితిని గమనించాలన్నారు.ఈసారి 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఎరువులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపిన అధికారులుఈ క్రాప్ ద్వారా ఎంత సాగు అవుతుంది..ఎంత వినియోగం జరుగుతోంది అనేది లెక్కించాలన్న సీఎం పంటల సాగు, సరఫరా, లభ్యత, వినియోగంపై నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలన్న సిఎం ఎరువులు, పురుగు మందులు వినియోగం తగ్గించిన రైతులకు పలు రకాల సబ్సిడీలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్న సీఎం చంద్రబా బఉద్యాన పంటలకు ఆయా పంటల సాగు ఖర్చుల ప్రకారం మద్దతు ధర దక్కేలా చూడాలన్న ముఖ్యమంత్రి కాఫీ తోటల విషయంలో శ్రద్ధపెట్టండి.గతంలో లేని రీతిలో కొత్తగా వచ్చిన తెగుళ్లపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించిన సీఎం. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల అక్రమ విక్రయాలు జరగకూడదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల విజిలెన్స్ బృందాలు దాడులు చేశాయి. గతవారం రోజులుగా నిర్వహించిన సోదాల్లో పెద్దఎత్తున ఎరువుల అక్రమ నిల్వలు బయటపడ్డాయి.

అలాగే బహిరంగ మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టించి కొందరు డీలర్లు అక్రమ విక్రయాలకు పాల్పడుతున్నట్టు దాడుల్లో వెల్లడైంది. ఆగస్ట్ 23 నుంచి ఆగస్ట్ 31 వరకు మొత్తం 286 విజిలెన్స్ బృందాలు 598 దుకాణాల్లో తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా అక్రమంగా విక్రయిస్తున్న రూ.1.83 కోట్ల విలువైన 934 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్ చేశారు. వారిపై 67 కేసులు నమోదు చేశారు.

# గతంతో పోల్చితే తగ్గిన విద్యుత్ కొనుగోళ్లు

## - ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** గృహ, పారిశ్రామిక అవసరాలకు తగినట్లుగా విద్యుత్ ఉత్పత్తి కొనసాగాలని, జెన్కో ప్లాంట్లలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో ఏపీ జెన్కో అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మూడు థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి, రోజువారీ విద్యుత్ కొనుగోళ్ల పై ఆరా తీశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వినియోగానికి తగినట్లుగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు. అంతేగాకుండా గతంతో పోల్చితే రోజు వారి విద్యుత్ కొనుగోళ్లు తగ్గినట్లు తెలిపారు. ఏపీ జెన్కో-ఏపీపీడీసీఎల్ సంయుక్తంగా 2025 ఆగస్టు వరకు 16,000 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి సాధించిన విషయాన్ని ఈ మేరకు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇది గత ఏడాదితో పోలిస్తే 20.3 శాతం వృద్ధి సాధించామని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన మంత్రి రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేయడంపై మంత్రి గొట్టిపాటి హర్షం వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాల్లో తొలిసారి శ్రీశైలం హైడల్ పవర్ స్టేషన్ 1,000 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి మైలురాయిని చేరడంపై అధికారులను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక పాలనలో ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక విద్యుత్ రంగం అభివృద్ధిలో ముందంజ వేస్తోందని పేర్కొన్నారు. కేవలం ఏడాది కాలంలోనే జల విద్యుత్ ఉత్పత్తి 36 మేర ఉత్పత్తి సాధించడం భవిష్యత్తు అవసరాలను తీరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సమీక్షలో భాగంగా పోలవరం జలవిద్యుత్ ప్రాజెక్టు, దిగువ సీలేరు రెండు యూనిట్లు, ఎగువ సీలేరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎన్టీటీపీఎస్ స్టేజ్-5, ఆర్టీపీఎస్ స్టేజ్-4 విస్తరణ పనుల పురోగతిపై కూడా మంత్రి వాకబు చేశారు. ఎన్టీటీపీఎస్ స్టేజ్-5, ఆర్టీపీఎస్ స్టేజ్-4 విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి స్థిరత్వం కోసం ముందుగానే తగిన బొగ్గు నిల్వలు సమకూర్చుకోవాలని, సరఫరాదారులతో సమన్వయం చేసుకుని రైల్వే కనెక్టివిటీని పెంచాలని సూచించారు. అంతేగాకుండా బొగ్గు హ్యాండ్లింగ్ సిస్టమ్స్‌ను మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఏపీ జెన్కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు, జెన్కో డైరెక్టర్లు ఎం. సుజయ్ కుమార్, పీ. అశోక్ కుమార్ రెడ్డి, వి. ఉష, ఏపీపీడీసీఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావుతో పాటు పలు ఇంధన శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యుత్ ప్రమాదాల శాశ్వత నివారణే లక్ష్యం ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు పని చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.

# సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మాజీ సెక్రెటరీ ప్రసాద్ రావు కన్నుమూత



**పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన, మాజీ ఐఏఎస్ అధికారి జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు కన్నుమూశారు. సోమవారం సాయంత్రం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందాడు. జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు పూర్తి పేరు గుర్రం సీతారామచంద్ర వరప్రసాద రావు. ఈయన పశ్చిమగోదావరి జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించాడు. ప్రసాద్ రావు విద్యాభ్యాసం విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో అభ్యసించాడు. మొట్టమొదటిగా రంగరాయ మెడికల్ కాలేజీలో ఫార్మ విభాగపు హెచ్ఓడిగా పనిచేశారు. 1968 లో తిరుపతిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మా విభాగపు హెచ్ఓడిగా పనిచేశారు. 1979 నుండి 76 వరకు విశాఖపట్నం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ఫార్మా డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గా పనిచేశారు. 1976లో ఐఏఎస్ పూర్తి చేసి ఆముదాలవలస లోని షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలందించారు. 1980లో ఏపీఐఐసీ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) డైరెక్టర్ గా పని చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చీఫ్ సెక్రటరీగా విశిష్ట సేవలు అందించారు. 1984లో ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోలర్ గా ఏడు సంవత్సరాల పాటు పనిచేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో విశిష్ట సేవలు అందించి 1999లో పదవి విరమణ పొందారు. మొట్టమొదటిగా పుట్టపర్తికి జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు సతీమణి సత్యసాయిబాబా భక్తురాలు కావడంతో 1968లో మొట్టమొదటిసారిగా సత్య సాయి బాబా దర్శనార్థం పుట్టపర్తికి వచ్చారు. 1976లో తన ఇంటిలో సత్య సాయి బాబా నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి చిత్రపటంలో జరిగిన అద్భుతమైన లీలను ప్రత్యక్షంగా దర్శించడంతో సత్య సాయి ని దైవ స్వరూపంగా భావించి అప్పటినుండి సత్యసాయి దర్శనార్థం పుట్టపర్తికి విచ్చేసేవారు. ఉద్యోగ పదవీ విరమణ అనంతరం సత్యసాయి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2009 నుండి 2011 వరకు సత్యసాయి మెడికల్ ట్రస్ట్ సెక్రటరీగా సేవలందించారు. 2011 నుండి 2022 వరకు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చీఫ్ సెక్రటరీగా 11 సంవత్సరాల పాటు నిస్వార్థమైన సేవలను అందించారు. 2022 అనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతి నిలయంలో దైవచింతనాలతో కొనసాగిస్తూ, 1 సెప్టెంబర్ 2025 న కన్నుమూశారు.

# పొంగిన ఎర్రకాలువ తమ్మిలేరు

### ఏలూరులోని తమ్మిలేరు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ




**ఏలూరు, సెప్టెంబర్ 2: ప్రభాతవార్త:**మ్మిలేరు వరద దృష్ట్యా ఏలూరు రూరల్ ,అర్బన్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ లు ఇతర సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన శనివారపుపేట కాజ్ వే, బాలయోగి వంతెన, తంగెళ్ళమూడి. వంతెన తదితర ప్రాంతాల్లో పర్యటించారు.తమ్మిలేరు వరద మూలంగా సంబంధిత పరివాహక ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు, తమ్మిలేరు వెంట ఉన్న గట్టుల యొక్క పటిష్టతను గురించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను వారు ప్రత్యక్షంగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు, ఎర్రకాల్వ, గోదావరి తీర ప్రాంతాలకు, కొల్లేరు వరద ప్రభావానికి గురయ్యాయని, వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో గత మూడు రోజుల నుండి 89 మిల్లీమీటర్ల వర్షం కారణంగా నాగిరెడ్డిగూడెం వద్ద నీటిని విడుదల చేయడంతో తమ్మిలేరు పొంగి ప్రవహిస్తున్నదన్నారు. జిల్లాలో తమ్మిలేరు వరద కారణంగా చింతలపూడి, లింగపాలెం,పెదవేగి, చాట్రాయి, ముసునూరు మండలాలలోని గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఎర్రకాల్వ వరద కారణంగా జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం లో వరద పరిస్థితులు ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాలలో లైఫ్ జాకెట్లు, రోప్ లు వంటివి సిద్ధం చేయడం జరిగిందని, ప్రజలెవ్వరూ వరద ఉధృతి పరిస్థితులకు వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొల్లేరు లంక గ్రామాలలో బోట్లలో ప్రయాణించవద్దని, ఈ విషయాన్ని ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు టాంటాం ద్వారా తెలియజేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి మట్టం రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి, తగ్గుముఖం పట్టి, ప్రస్తుతం 41 అడుగుల వద్ద ఉందన్నారు. గోదావరి వరద ముంపు ప్రాంతంలోని ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, పాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వరద పరిస్థితులు తగ్గుముఖం పెట్టేవరకు ప్రజలు, అధికారులు అప్రమత్తంతో ఉండాలని కలెక్టర్ చెప్పారు. గతం లాగా వరద వస్తే అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. గట్ల పటిష్టతను పరిశీలించి బలహీనమైన చోట్ల అవసరమైన ఇసుక బస్తాలు, తదితర సామాగ్రితో పటిష్టం చేయాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ఎక్కడైనా వరద ప్రవాహానికి గండి కొట్టవలసిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన ప్రోక్లైనర్ ముందుగానే అందుబాటు లోకి తెచ్చుకోవాలని, ముంపు ప్రమాదం ఏర్పడే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, వారిని సురక్షి త ప్రాంతాలకు తరలించాలన్నారు. .అదేవిధంగా ఆటో ద్వారా మైక్ ద్వారా కూడా సమాచారం ముందుగానే తెలియజేయాలన్నారు.

# గజవాహనంపై అలరించిన శివపుత్రుడు



**కాణిపాకం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు గజ (ఏనుగు)వాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో గతనెల 27 నుండి జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గజవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం వన్నియర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకపూజలతో ధూపదీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చస్వాముల పూజలందుకున్న సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధ రకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన గజవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తమిచ్చారు.

ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# జిఎస్టీ వసూళ్లలో ఆంధ్ర ప్రదేశ్ నూతన రికార్డ్

## - ఆగస్టులో 21 శాతం వృద్ధి

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్ర ప్రదేశ్ జీఎస్టీ వసూళ్లలో కొత్త రికార్డు సృష్టించింది. గతేడాది ఆగస్టుతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 21 శాతం వృద్ధి సాధించింది. దేశ సగటు వృద్ధి (10 ) కంటే రెట్టింపు స్థాయిలో ఇది నమోదవడం విశేషం. 2024 ఆగస్టులో రాష్ట్రానికి రూ.3,298 కోట్లు రాగా, 2025 ఆగస్టులో రూ.3,989 కోట్ల రాబడి లభించింది. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇదే అత్యధిక రాబడి సాధించిన నెలగా నిలిచింది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే (సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ కేంద్ర పాలిత ప్రాంతాలు మినహా) ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. 2023 ఆగస్టుతో పోల్చితే ఈసారి నికర జీఎస్టీ వసూళ్లలో 14.38 వృద్ధి, స్థూల జీఎస్టీ వసూళ్లలో 14.67 వృద్ధి నమోదైంది. ఇదే సమయంలో రాష్ట్ర ఎస్‌జీఎస్టీ వసూళ్లు కూడా రెండంకెల వృద్ధిని సాధించాయి. 2024 ఆగస్టుతో పోల్చితే 13.82 అధికంగా వసూలయ్యాయి. 2025 ఆగస్టులో ఐజీఎస్టీ సెటిల్‌మెంట్ ద్వారా రాష్ట్రానికి రూ.1,613 కోట్లు వచ్చాయి. ఇది 2024 ఇదే నెల కంటే 3.76 , 2023 ఆగస్టు కంటే 8.93 అధికం. ఇక 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రాష్ట్రానికి రూ.21,164 కోట్లు రాగా, 2025లో అదే కాలంలో రూ.22,352 కోట్లు లభించాయి. వృత్తిపన్ను, ఇంధన రంగంలో భారీగా పెరిగింది. జీఎస్టీతో పాటు వృత్తిపన్ను, ఇంధన రంగంలో కూడా గణనీయమైన వృద్ధి కనిపించింది. ఇంధన రంగంలో 2024 ఆగస్టుతో పోలిస్తే ఈ ఆగస్టులో 9.07 పెరుగుదల చోటుచేసుకుని రూ.1,389 కోట్లు లభించాయి. వృత్తిపన్ను వసూళ్లలో అయితే అసాధారణ వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 52.81 పెరుగుదల సాధించగా, 2024 ఆగస్టుతో పోల్చితే 2025 ఆగస్టులో 42.3 అధికంగా వసూలైంది.

2017 నుంచి ఏటా ఆగస్టులో వస్తు సేవల పన్ను వసూళ్ల తీరును గమనిస్తే

2017లో స్థూల జీఎస్టీ రూ.1,899 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,050 కోట్లు.

2018లో స్థూల జీఎస్టీ రూ.1,891 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,368 కోట్లు.

2019లో స్థూల జీఎస్టీ రూ.2,115 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,481 కోట్లు.

2020లో స్థూల జీఎస్టీ రూ.1,955 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,503 కోట్లు.

2021లో స్థూల జీఎస్టీ రూ.2,591 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,797 కోట్లు.

2022లో స్థూల జీఎస్టీ రూ.3,170 కోట్లు, నికర జీఎస్టీ రూ.2,277 కోట్లు.

2023లో స్థూల జీఎస్టీ రూ.3,479 కోట్లు, నికర జీఎస్టీ రూ.2,603 కోట్లు.

2024లో స్థూల జీఎస్టీ రూ.3,298 కోట్లు, నికర జీఎస్టీ రూ.2,616 కోట్లు.

2025లో స్థూల జీఎస్టీ రూ.3,989 కోట్లు, నికర జీఎస్టీ రూ.2,977 కోట్లు.

మొత్తంగా చూస్తే, 2017 నుంచి 2025 వరకు ఆంధ్రప్రదేశ్ వస్తు సేవల పన్ను వసూళ్లు నిరంతర వృద్ధి దిశగా సాగాయి.

మధ్యలో కొన్ని సంవత్సరాల్లో స్వల్ప తగ్గుదల కనిపించినా, 2025లో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించింది.

జీఎస్టీతో పాటు వృత్తి పన్ను, ఇంధన రంగం కూడా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.

# దుర్గమ్మ ఆలయానికి జిఆర్‌టి జ్యువలర్స్ నుండి అంబులెన్స్ విరాళం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయానికి కొత్త అంబులెన్స్‌ను జిఆర్‌టి జ్యువలర్స్ విజయవాడ వారు కొత్త అంబులెన్స్‌ను మంగళవారం విరాళంగా అందించారు. ఇఓ వికె శీనా నాయక్‌కు తాళాలు అందించగా ఇఓ టెంకాయకొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో జిఆర్‌టి జ్యువలరీ, విజయవాడవిభాగం ప్రతినిథులు, వరుణ్‌మోటార్స్ ప్రతినిథులు పాల్గొన్నారు.



# గణపయ్యకు 'శ్రీశైలం' మల్లన్న పట్టువస్త్రాల సమర్పణ



**కాణిపాకం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సిద్ధి, బుద్ధి సమేత స్వామి,అమ్మవార్లకు శ్రీశైలం భ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. ఈమేరకు శ్రీశైలం దేవస్థానం తరపున ఆలయ ఈఓ ఎంశ్రీనివాసరావు. ఆలయ అధికారులు, అర్చకులు మంగళవారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, అధికారులకు దర్శనానంతరం స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. ఇదిలా వుండగా కాణిపాకం ఆలయానికి పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన శ్రీశైలం ఆలయ ఈఓ శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, సిబ్బందిని కాణిపాకం దేవస్థానం తరపున సత్కరించగా, శ్రీశైలం దేవస్థానం తరపున కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్, అధికారులు, సిబ్బందిని సత ్కరించారు. ఈకార్యక్రమంలో కాణిపాకం, శ్రీశైలం దేవస్థానం ఏఈఓలు హరిదాసు, కాణిపాకం ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ధనుంజయ, ధనపాల్, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు. అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి

**తిరుపతి,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు చేసిన సేవలుఅందరికీ ఆదర్శమని,దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజానేతగా ంందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్ట తిరుపతి జిల్లా నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు కొనియాడారు. మంగళవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్థంతి సందర్భంగా తిరుపతి ఆర్డీఒ కార్యాలయం ఎదుట ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బీసీసెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ.చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐరాల లోకేష్,మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి సుప్రజ,తిరుపతి జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షుడు జ్యోతిశ్వర నాయక్,తిరుపతి సిటి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, తిరుపతి జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ ఫయాజ్,సలీముల్ల, గొడుగు చింత గోపీ పాల్గొన్నారు.




# దళితులపై కుట్ర ఎస్సీ వర్గీకరణ

### నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ అధ్యక్షుడు ఆర్ ఎస్ రత్నాకర్

కోనసీమ బ్యూరో సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): దళితులపై కుట్ర ఎస్సీ వర్గీకరణ అని, దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ అధ్యక్షులు ఆర్ ఎస్ రత్నాకర్ అన్నారు. అమలాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని,

ఆ బీజాన్ని దేశం మొత్తం మోడీ అమలు పరిచారన్నారు.

వర్గీకరణ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారని రత్నాకర్ ప్రశ్నించారు.

తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారని ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించారు.ప్రజలు తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు.

తెలుగు రాష్ట్రాలలో మన కులం ఉనికిని కోల్పోయాం, శాంతియుత పోరాటానికి సిద్ధం కండి అని రత్నాకర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు కొంకి వెంకట్రావు,నెల్లి సూరిబాబు,గుర్రాల రాంబాబు,యెనుముల సత్తిబాబు,చీకరిమిల్లి కిరణ్ కుమార్, కాశి వీర వెంకట సత్యనారాయణ, గుర్రాలు చిట్టిబాబు, నల్ల ప్రసాద్ బాబు, కుసుమ సునీల్ కుమార్,పోతుల సుందరం,తోట ప్రసాద్ తనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రం మీదుగా తిరిగే ప్రత్యేక రైళ్లు నవంబర్ వరకు కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2,ప్రభాతవార్త** రాష్ట్రం మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం నవంబరు ఆఖరు వరకు కొనసాగిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖ పట్నం-తిరుపతి-విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 08547/48ఎక్స్‌ప్రెస్‌ను నవంబరు 27వరకు పొడిగించారు. విశాఖపట్నం-చర్లపల్లి-విశాఖపట్నం మధ్య తిరిగేఎక్స్‌ప్రెస్‌ను నవంబరు 29వరకు, విశాఖపట్నం-బెంగళూరు-విశాఖపట్నం మధ్య తిరిగే 08581/82ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబరు 1వరకు, భువనేశ్వర్-యశ్వంత్‌పూర్-భువనేశ్వర్.

# అభయ్‌పాటిల్ నివాసానికి బండి సంజయ్

## రెండున్నర గంటలపాటు గడిపిన కేంద్రమంత్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**అధికారిక పర్యటనలో భాగంగా మంగళవారం కర్ణాటకలోని బెళగావి జిల్లాకు విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌కు స్థానిక ఎమ్మెల్యే, బిజెపి తెలంగాణ ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్ వెన్నంటి ఉన్నారు. ఉదయం బెళగావి ఎయిర్‌పోర్టులో బిజెపి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికిన అభయ్ పాటిల్, సాయంత్రం పర్యటన ముగించుకుని వెళ్లే వరకు ఉన్నారు. తొలుత ఎయిర్ పోర్టు నుండి అభయ్ పాటిల్‌తో కలిసి బెళగావి జిల్లాలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్)కు చెందిన కోబ్రా స్కూల్ ఆఫ్ జంగల్ వార్ ఫేర్ అండ్ టాక్టిక్స్ (సిఎస్ జేడబ్ల్యూటీ) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. అనంతరం అభయ్ పాటిల్ ఆహ్వానం మేరకు బెళగావి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లారు. అక్కడికి భారీగా తరలివచ్చిన బిజెపి నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు తొలిసారి బెళగావికి విచ్చేసిన బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా నాయకులను అభయ్ పాటిల్ పరిచయం చేశారు.

అక్కడి వచ్చిన వందలాది మంది కార్యకర్తలు సంజయ్, అభయ్ పాటిల్‌తో ఫోటోలు దిగారు. అనంతరం అభయ్ పాటిల్‌తో కలిసి భోజనం చేసిన బండి సంజయ్ అనంతరం కార్యకర్తలు, నాయకులకు

అభివాదం చేస్తూ బెళగావి ఎయిర్‌పోర్టుకు చేరుకుని తిరిగి హైద రాబాద్ మీదుగా కరీంనగర్ బయలుదేరారు.

# కవిత సస్పెన్షన్ బిఆర్ఎస్ అంతర్గత వ్యవహారం




మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

## మంత్రులు, కాంగ్రెస్ నేతల స్పందన

## కెసిఆర్ ఫ్యామిలీ కొత్త డ్రామా

## పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై మంత్రులు, కాంగ్రెస్ నేతలు స్పందించారు. కవిత సస్పెన్షన్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన అంశమన్నారు. ఆ పార్టీ అంతర్గత వ్యవహారమన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రవిమర్శలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరంపై కెసిఆర్ ఫ్యామిలీ కొత్త డ్రామాకు తెర తీసిందని అన్నారు. అవినీతి జరిగిందని కవిత వ్యాఖ్యలతో స్పష్టమైందని, హరీశ్‌రావు మాత్రమే అవినీతి చేశారని కవిత అంటున్నారు. అప్పుడే హరీశ్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ అనుమతి లేకుండా ఏమీ జరగదు. కాళేశ్వరంలో కర్త, కర్మ, క్రియ అన్నీ కేసీఆరే అని అన్నారు. అవినీతికి బాధ్యత కూడా కెసిఆర్‌దే అని అన్నారు. తన బాణాలను హరీశ్, సంతోష్‌వైపు ఎందుకు మళ్లించారని అడిగారు. మరోవైపు కవితపై బిఆర్ఎస్ సస్పెన్షన్ వేటు వేసింది. కేసీఆర్ ఆదేశాలతో కవిత సస్పెన్షన్‌కు గురైంది. కవిత వ్యాఖ్యలతో పార్టీకి నష్టం కలుగుతుందని సస్పెండ్ చేస్తూ విడుదల చేసిన లేఖ బిఆర్ఎస్ అధిష్ఠానం పేర్కొంది.

**కుటుంబ తగాదాల్లో మమ్మల్ని లాగడం సరికాదు : మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందించారు. అవి కుటుంబ తగాదాలని, ఎమ్మెల్సీ కవితనే చూసుకోవాలని, తమను లాగడం సరి కాదని ఆయన చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఎమ్మె ల్సీ కవిత పరోక్షంగా అంగీకరించారని తెలిపారు. కక్షసాధింపు చర్యలు చేయడం లేదన్నారు. హరీశ్‌రావు సంతోష్‌రావు వెనుక ఉండాల్సిన అవసరం తమకు లేదన్నారు.

**కవిత సస్పెన్షన్ వాళ్ల అంతర్గత వ్యవహారం : మంత్రి శ్రీధర్‌బాబు**

భారతరాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ అంశం..వారి అంతర్గత కుటుంబ వ్యవహారమని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి, అవకతవకలపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు.

కాళేశ్వరం కమిషన్ నివేదిక మీద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హరీష్ రావు, సంతోష్ రావు వెనుక సిఎం ఉన్నాడనేది రాజకీయ ఆరోపణ మాత్రమే అని, కాళేశ్వరంపై లోతైన విచారణ జరగాలని అభిప్రాయపడ్డారు. కాంట్రాక్టర్ల వ్యవహారంపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

సిబిఐ విచారణ జరగకుండానే కాళేశ్వరంలో అవినీతి జరిగిందని కవిత తేల్చి చెప్పిందని భువనగిరి ఎంఎల్‌ఏ కంభం అనిల్‌కుమార్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ..హరీష్‌రావు, సంతోష్‌రావు అవినీతి చేశారని కవిత మొదట సాక్ష్యం చెప్పిందన్నారు. కెసిఆర్ డైరెక్షన్‌లోనే హరీష్‌రావు పనిచేశారన్నారు.

**అష్టదిగ్బంధంలో కెసిఆర్ కుటుంబం : వేముల వీరేశం**

కెసిఆర్ కుటుంబం అష్టదిగ్బంధంలో ఉందని, భయంతో కోర్టులకు పరుగెడుతోందని ఎంఎల్‌ఏ వేముల వీరేశం అన్నారు. అపర మేధావి అయిన కెసిఆర్ ఎందుకు విచారణకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఆయన మెహం చాటేయేడంతోనే అవినీతికి పాల్పడినట్లు అర్థం అవుతోందన్నారు. ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టు కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేసిన తర్వాత రద్దు చేసి కాళేశ్వరం తీసుకువచ్చాడని విమర్శించారు. పిసిఘోష్ కమిషన్ నివేదికను చెత్తబుట్టలో వేయాలని ,సిబిఐ విచారణను ఆపాలని కేసిఆర్ ప్రయత్నిస్తున్నాడని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్‌కు వెయ్యి కోట్ల డిపాజిట్లు, వేల కోట్ల అవినీతి డబ్బు ఉందని ఆ పంపకాల్లోనే పంచాయితీ వచ్చిందన్నారు.

# మూడు ముక్కలైన బిఆర్ఎస్

## కవితను బిజెపిలో చేర్చుకునే ప్రసక్తే లేదు: ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్ వ్యవహారంపై బిజెపి ఎంపి లక్ష్మణ్‌కీలక వ్యాఖ్యలు చేశారు. మొన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కుప్పకూలింది.. నిన్న బిఆర్ఎస్ పార్టీ కూలిందని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పిల్లర్లు కూలినట్టే, బిఆర్ఎస్ పార్టీ మూడు ముక్కలైందని అన్నారు. కవితను బిజెపిలో చేర్చుకోమని, మా పార్టీలో అవినీతిపరులకు చోటు లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై విచారణను తెలంగాణ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. 22 నెలలుగా సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలాయాపన చేశారని ప్రశ్నించారు.

గతంలో కాళేశ్వరం అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారని, ఆ ఎవిడెన్స్ సిబిఐకి ఇచ్చి దర్యాప్తుకు సహకరించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట అవినీతి జరిగిందని కవితే చెప్పారన్నారు. హరీశ్‌రావు, సంతోష్‌రావు అవినీతి అనకొండలు అని స్వయంగా కవిత చెప్పారని అన్నారు. తెలంగాణ ఆస్తులను కెసిఆర్ కుటుంబం కొల్లగొట్టిందని ఆరోపించారు. కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌ను బలిపశువును చేశారని కవిత అంటున్నారు. కానీ హరీశ్‌రావు, సంతోష్‌రావు అవినీతిలో కెసిఆర్ పాత్ర ఉందన్నారు.




విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు. ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ తదితరులు

## ఆదర్శ పాఠశాల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తక్షణమే వేతన బకాయిలను చెల్లించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైపాబాద్), సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తక్షణమే గత ఆరు నెలల నుంచి చెల్లించవలసిన వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ఉద్యోగులు మంగళవారం పాఠశాల విద్య కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. తెలంగాణ మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఎంపాయీస్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని నినదించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ మోడల్ స్కూల్స్‌లో ఫిజికల్ డైరెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్, వాచెమెన్‌లుగా పనిచేస్తున్న 800 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడంతో అర్థాకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు పలు మార్లు ఉద్యోగులు మొర పెట్టుకున్నప్పటికి ఎవరూ కనికరించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, బిసి నేతలు నందగోపాల్, చిక్కుడు బాలయ్యముదిరాజ్, రవి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ పథకాల రూపకర్త వైఎస్ఆర్

### నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి (సెప్టెంబర్ 2) సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చేసిన సేవలను మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసు కెళ్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ముందంజలో ఉంచారని కొనియాడారు. పేదల ఆరోగ్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్స్, రైతులకు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను తీసుకొచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదలకు పెద్దన్నగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వైఎస్ఆర్‌లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు.

## హెచ్‌ఎండిఎ ప్లాట్ల ప్రీబిడ్ సమావేశానికి విశేష స్పందన

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఎ) తుర్కయంజాల్‌లోని 12 ప్లాట్ల ఈ-ఆక్షన్‌కి సంబంధించి సెప్టెంబరు 17న నిర్వహించబోయే ఈ వేలం ప్రీబిడ్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించిన ఈ సమావేశానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ సమావేశంలో హెచ్‌ఎండిఎ ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌కు చెందిన డెప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి వేలం ప్రక్రియను వివరించారు. ఎంఎస్‌టిఎసి ప్రతినిధులు ఈ-ఆక్షన్ విధానం గురించి ప్రజెంటేషన్ ఇవ్వగా, కెపిఎంపిజి సంస్థ ప్రతినిధులు ఈ ప్రదేశం వ్యూహాత్మక ప్రాముఖ్యత, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలను వివరించారు.



సిఎం ప్రజావాణి కోసం పూజలు చేసి బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించిన డా.చిన్నారెడ్డి, దివ్యదేవరాజన్.

## సిఎం ప్రజావాణికి బ్యాటరీ వాహనం

### వృద్ధులు, దివ్యాంగుల ఉచిత రవాణాకు వినియోగం

### పూజలు చేసి బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించిన చిన్నారెడ్డి, దివ్యదేవరాజన్

**హైదరాబాద్ (బేగంపేట), సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి ప్రజావాణికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా బ్యాటరీ వాహనాన్ని మంజూరు చేసింది. ఈ వాహనానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్‌లు మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. సిఎం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై దరఖాస్తులు అందజేసేందుకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు ప్రధాన రహదారి మెయిన్ గేటు నుంచి పిటీషన్లు అందజేసే భవనం వరకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించేందుకు రూ.ఏడు లక్షల విలువైన వాహనాన్ని కొనుగోలు చేశారు.

## 5న సిఎం చేతుల మీదుగా జిపిఓలకు నియామకపత్రాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా జిపిఓలుగా నియమితులైన 5 వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు 5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందచేయనున్నట్లురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఓ ప్రకటనలో తెలిపారు. జీపీవోలకు నియామక పత్రాలను మాదాపూర్లోని హైటెక్స్‌లో సాయంత్రం 4 గంటలకు అందజస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రులు హాజరవు తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్య దర్శులు ఉన్నతాధికారులతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం 2 గంటలలోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. కార్య క్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఎండీని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వ హణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్‌నుఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సంస్కృతి శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.

# ప్రజాపోరాట యోధుడు సురవరం సుధాకర్‌రెడ్డి

## సురవరం సంస్మరణ సభలో పలువురు వ్యక్తలు




సురవరం చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, చిత్రంలో అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జస్టిస్ చంద్ర కుమార్, సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి బి.వి.విజయలక్ష్మి తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** నిత్య అధ్యాయన శీలుడు, మార్క్సిస్ట్ ఉపాధ్యాయులు, ప్రజాపోరాట యోధుడు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అని పలువురు వ్యక్తలు కొనియాడారు. సుధాకర్‌రెడ్డి మరణం దేశ కమ్యూనిస్టు ఉద్యమానికే తీరని లోటని నివాళ్లు అర్పించారు. దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టు లంతా ఐక్యం కావాలని కొరుకుంటున్న తరుణంలో దానిని ముందుండి నడిపించాల్సిన నాయకుడైన సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికంగా దూరం కావడం దుర దృష్టకరమని వారు పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్, రావి నారాయణరెడ్డి ఆడిటోరి యంలో మంగళవారం సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, అమరవీరుల స్మారక ట్రస్ట్ కార్యదర్శి కందిమళ్ల ప్రతాపరెడ్డి, కోశాధికారి ఉజ్జని రత్నాకర్ రావు, సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి బి.వి.విజయలక్ష్మి, తెలుగు విశ్వ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఎస్.వి.సత్య నారాయణ, సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి, సీనియర్ జర్నలిస్టు మల్లెపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సభా అధ్యక్షులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో సురవరం సుధాకర్‌రెడ్డి అగ్రగణ్యుడని అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రజలతో మమేకమై అవిశ్రాంత ఉద్యమాలను నిర్మించారని తెలిపారు. విజయలక్ష్మి మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి పట్ల పార్టీ, ప్రభుత్వం చూపిన ప్రేమ ఎప్పటికీ మర్చిపోలేనిదన్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా ముసాయిదా విడుదల

## 3,92,669 మంది ఓటర్లు నమోదు

### సిఇఓ సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ 61వ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితా ముసాయిదాను రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ జాబితాలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు నమోదు కాగా, పౌరులు తమ అభ్యంతరాలు మరియు దరఖాస్తులను సెప్టెంబర్ 17 వరకు సమర్పిం చేందుకు అవకాశం కల్పించారు. ముసాయిదా జాబితాలో 2,04,288 మంది పురుష ఓటర్లు, 1,88,356 మంది మహిళా ఓటర్లు, మరియు 25 మంది ఇతర విభాగంలో నమోదయ్యారు. సిఈఓ కార్యాలయం ప్రకారం, ఓటింగ్ కోసం 139 భవనాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఓటర్లు తమ పేర్లు, వివరాలను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో, నియమిత పోలింగ్ స్టేషన్లలో గానీ సిఈఓ తెలంగాణ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవచ్చునని తెలిపారు. చేర్పులు, తొలగింపులు, సవరణలు గానీ బదిలీల కోసం ఫారమ్ 6, 7, 8 ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. అభ్యంతరాలను సెప్టెంబర్ 25 నాటికి పరిష్కరించనున్నారు. చివరి ఓటర్ల జాబితా 2025 సెప్టెంబర్ 30న ప్రచురితం కానుంది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నిర్ణయాలపై అప్పీళ్లను ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950 యొక్క సెక్షన్ 24 కింద దాఖలు చేయవచ్చు, మరియు రెండవ అప్పీల్‌ను ముఖ్య ఎన్నికల అధికారికి సమర్పించవచ్చుని తెలిపారు.

# తెలుగు భాషానిలయానికి 10 లక్షల గ్రాంటు

## గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న గ్రేడ్ 1, 2, 3 పోస్టుల భర్తీ

### రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు అధ్యక్షుడు డా. రియాజ్

### గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు: డా. కె.వి.రమణాచారి

### వైభవంగా 125 సంవత్సరాల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం స్థాపన దినోత్సవాలు



స్మారక పురస్కారంతో గీతా రామస్వామిని సత్కరిస్తున్న రమణాచారి, రియాజ్, ఉదయవర్లు, శారద తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** తెలుగుభాషా వికాసానికి గత 125 సంవత్సరాలుగా విశేష కృషిచేస్తున్న శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం తాజాగా 10లక్షల రూపాయల గ్రాంటును మంజూరు చేసినట్లు తెలంగాణ గ్రంథాలయ పరిషత్తు అధ్యక్షుడు డా. రియాజ్ తెలిపారు. కేవలం ఉత్తర్వులే కాకుండా ఆ మొత్తం భాషానిలయానికి అందే వరకు స్వయంగా కృషిచేస్తానని హామీ నిచ్చారు. గత పదేళ్లుగా రాష్ట్రంలోని గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న గ్రేడ్ 1, 2, 3 గ్రంథపాలకుల పోస్టుల భర్తీకి తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన వివరించారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం ఆధ్వర్యంలో సంస్థలో రావిచెట్టు రంగారావు కళావేదికలో భాషానిలయం అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగిన తెలుగు భాషానిలయం 125 సంవత్సరాల స్థాపన దినోత్సవాలకు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు అధ్యక్షుడు డా. రియాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రొఫెసర్ ఎస్.సుదర్శనరావు, టి.ఉదయవర్లు తదితరులతో కలిసి జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించి ప్రసంగించారు. డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలన్నారు. ప్రభుత్వాలు వాటిని ఏమాత్రం విస్మరించరాదని స్పష్టం చేశారు. గ్రంథాలయాల్లో ఖాళీ పోస్టు లను భర్తీచేయడానికి కృషి, భాషానిలయానికి 10లక్షల గ్రాంట్‌కు కృషిచేసిన రియాజ్‌ను, ప్రభుత్వాన్ని అభినందించారు. అనంతరం పౌరగ్రంథాలయాలు - నాడు నేడు అన్న అంశంపై 3 సాంకేతిక సమావేశాలు గ్రంథాలయ సదస్సులో అర్థవంతంగా జరిగాయి. ముగింపు సభలో డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు రావిచెట్టు రమాదేవి, టి.ఉదయవర్లు, డా. వి.కిషన్‌రావు, రావి శారత తదితరులతో కలిసి హైదరాబాద్ బుక్ ట్రస్ట్ అధినేత్రి గీతా రామస్వామిని ఘనంగా సత్కరించి భాషానిలయం ప్రథమ దాత రావిచెట్టు లక్ష్మీనర్సమ్మ స్మారక పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం భాషానిలయం పురోభివృద్ధికి విశేష కృషిచేసిన ప్రముఖులు, స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రదర్శిం చిన భాగ్యనగర భాషా నిలయం (శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం వైభవం) సాహిత్య రూపకంలో పాల్గొన్న కవులు, కళాకారులను సన్మానించి ఎంతగానో అభినందించారు.

## ప్రధాని వద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకెళ్లాలి

### టిపిఆర్‌పి వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్



రవికుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** బిసిలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్రపతి, గవర్నర్‌లు వెంటనే ఆమోదించాలి, అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధాని మోడీని కలవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ (టిపిఆర్‌పి) వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. చట్టం చేసిన తర్వాతనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజారాజ్యం పార్టీ కార్యాలయంలో ఆయన మీడి యాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే అఖిలపక్ష బృందాన్ని బీసీ మేధావులు, బీసీ సంఘాల నేతలను ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధాని మోదీని కలిసి తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని, దీనికి కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్లు చట్టపరంగా అమలుకు వెంటనే జీవో జారీ చేయాలని ఈ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవ్వరు కూడా కోర్టులకు వెళ్ళవద్దని ఆయన కోరారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ప్రజా రాజ్యం పార్టీ కేటా యిస్తుందని, యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని జిలుకర రవికుమార్ తెలిపారు.



తుక్కుగూడా, మంఖాల్‌ల్లో డబుల్‌బెడ్ ఇళ్లను కేటాయించాలంటూ సిఎం ప్రజావాణికి వచ్చిన వారితో మాట్లాడుతున్న స్టేట్ నోడల్‌అధికారి దివ్య.

## సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 243

**హైదరాబాద్ (బేగంపేట), సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 243 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 57 దరఖాస్తులు రెవెన్యూ శాఖకు 33దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్లకోసం 87 దరఖాస్తులు ప్రవాసీ ప్రజావాణికి 3 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జీ.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లు దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు. తుక్కుగూడా మంఖాల్ గ్రామాలలో డబుల్ బెడ్ రూం ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం సుమారు ఒక వేయి మంది లబ్దిదారులకు మంజూరు చేసినప్పటికీ హైకోర్టు ఆదేశాలతో ఆ మంజూరు ఉత్తర్వులు రద్దు కావడంతో పెద్ద ఎత్తున లబ్దిదారులు మంగళవారం ప్రజాభవన్‌కు వచ్చారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే డబుల్‌బెడ్ ఇళ్లను కేటాయిస్తామని చిన్నారెడ్డి, దివ్యలు లబ్దిదారులకు భరోసా ఇచ్చారు.

# మనుషులను చంపితే నక్సలిజం పోదు

## ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మనుషులను చంపితే నక్సలిజం పోదని కాంగ్రెస్ పార్టీ ఎంపి మల్లు రవి అన్నారు. బిజెపి అంటేనే బిజినెస్ పార్టీ అని ఆయన విమర్శించారు. నక్సల్స్‌కు ఒక ఫిలాసఫీ, సిద్ధాంతం ఉందని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో తప్పేమిలేదని ఎంపి మల్లు రవి మంగళవారం పార్టీ నాయకులు రాములు నాయక్, శ్యాంమోహన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. పేదప్రజలు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం కావాలన్నది ముఖ్యమంత్రి అభిమతమని మల్లు రవి అన్నారు. నక్సల్స్ కూడా సామాజిక ఆర్థిక అసమానతలు దూరం కావాలని కోరు కుంటారని ఆయన తెలిపారు. సల్వాజుడుం విషయంలో వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టిందని బిజెపి నాయకుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ అనడంలో అర్థం లేదన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో సల్వాజుడుం వాళ్లు, వాళ్లనువాళ్లే చంపుకునే వ్యవస్థను జస్టిస్ సుదర్శన్‌రెడ్డి వ్యతిరేకించారని ఆయన వివరించారు. ప్రతిపౌరుడికి అభివృద్ధి ఫలాలు అందాలని కోరుకునే నక్సల్స్ ఫిలాసఫీని ముందుపెట్టుకోవడంలో తప్పేమి లేదన్నారు. అంతమాత్రాన తీవ్ర వాదాన్ని ప్రోత్సహించినట్లు కాదన్నారు. టెర్రరి జానికి, నక్సలిజానికి తేడా ఉందని మల్లు రవి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# మూవీ చూస్తుంటే మీ కాలేజీ రోజులు గుర్తుకొస్తాయి..

"90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మోళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ




ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ షేర్ చేసుకున్నారు హీరోయిన్ శివానీ నాగరం. మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి నా చిన్నప్పటి స్నేహితుడు. ఆయన ద్వారా "లిటిల్ హార్ట్స్" ప్రాజెక్ట్ నా దగ్గరకు వచ్చింది. మంచి స్టోరీ ఉంది, విను అని సింజిత్ చెప్పాడు. డైరెక్టర్ సాయి మార్తాండ్ కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది. ప్రతి క్యారెక్టర్ ను డిజైన్ చేసిన తీరు బాగా నచ్చింది.అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీ తర్వాత కొన్ని ఆఫర్స్ వచ్చాయి. కానీ సెలెక్టివ్ గా వెళ్లాలని వెయిట్ చేశాను. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాలో లవ్ స్టోరీతో పాటు ఎమోషనల్ కంటెంట్ ఉంటుంది. "లిటిల్ హార్ట్స్"లో అలా కాదు. ఇది కంప్లీట్ లైట్ హార్టెడ్ మూవీ. కాలేజ్ డేస్ లో ఉండే ఫన్‌తో సాగుతుంది. లవ్ స్టోరీ ఉన్నా, అందులో ఎమోషనల్ ఎలిమెంట్స్ ఉండవు.'లిటిల్ హార్ట్స్' లో కాత్యాయని అనే క్యారెక్టర్ లో నటించాను. . కాత్యాయని క్యారెక్టర్ ప్రేక్షకులు తమతో తాము పోల్చుకునేలా ఉంటుంది. అఖిల్, కాత్యాయని స్నేహం, ప్రేమ చూస్తుంటే మీకు మీ కాలేజ్ డేస్ గుర్తొస్తాయి. మేమూ ఇలాగే ఉండేవాళ్లం అనిపిస్తుంది. కాత్యాయని క్యారెక్టర్ నా లైఫ్ లో కూడా రిలేటబుల్ గా ఉంది. నేనూ కాలేజ్ లో యావరేజ్ స్టూడెంట్ నే. స్టూడెంట్ లైఫ్ లో మనం చేసిన పనులన్నీ "లిటిల్ హార్ట్స్"చూస్తుంటే గుర్తొస్తాయి. ఫస్ట్ నుంచి ఈ మూవీ థియేటర్ కోసం చేసిందే. వంశీ నందిపాటి, బన్నీవాస్ ఎంటర్ అయ్యాక, బిగ్గర్ స్కేల్ రిలీజ్ కు తీసుకెళ్తున్నారు. ఓవర్సీస్ లో కూడా మా మూవీ బాగా రిలీజ్ అవుతోంది.మోళి కంటెంట్ క్రియేటర్ నుంచి యాక్టర్ అయ్యాడు కాబట్టి సోషల్ మీడియాలో రీల్స్ బాగా చేస్తుంటాడు. . ఎక్కువమంది సేమ్ ఏజ్ గ్రూప్ కాబట్టి అంతా ఫ్రెండ్స్‌లా కలిసిపోయాం. రాజీవ్ కనకాల, అనిత చౌదరి, కాంచి, సత్యకృష్ణ..వీళ్లంతా మాతో బాగా కలిసిపోయి, మమ్మల్ని సెట్ లో బాగా ఎంకరేజ్ చేసేవారు. వీళ్లతో కలిసి నటించడం మాకు మంచిఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. నేను చదివింది గర్ల్స్ స్కూల్, గర్ల్స్ కాలేజ్, అప్పుడు అబ్బాయిలతో ఇలా మాట్లాడే అవకాశం లేదు. బన్నీవాస్, వంశీ నందిపాటి "లిటిల్ హార్ట్స్"చిన్న సినిమా అని చూడకుండా, మంచి కంటెంట్ ఉన్న సినిమా అని నమ్మి రిలీజ్ చేస్తున్నారు. ఈటీవి విన్ నుంచి వస్తున్న ఫస్ట్ థియేట్రికల్ మూవీ ఇది కావడం విశేషం."లిటిల్ హార్ట్స్"లో మ్యూజిక్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. రాజాగాడికి పాట నా ఫేవరేట్ సాంగ్. ఈ పాటలో నేను, మోళి కలిసి ఒక హుక్ స్టెప్ చేశాం. 'లిటిల్ హార్ట్స్" లో మంచి ఫన్ ఉన్న నవ్వించే క్యారెక్టర్ దొరికింది. ఒక రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ మూవీ చేయాలని అనుకుంటున్నా. నెక్స్ట్ సుహాస్ తో హే భగవాన్ అనే మూవీలో నటిస్తున్నా. ఇదొక కంప్లీట్ హిలేరియస్ ఎంటర్ టైనర్. ఇప్పటికే గ్లింప్స్ రిలీజ్ చేశాం. షూటింగ్ తుది దశకు చేరుకుంది. ఇవి కాకుండా మరో రెండు చిత్రాలు లైనప్ లో ఉన్నాయి


క్రిష్ జాగర్లమూడి

క్వీన్ అనుష్కశెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు.యువి క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి,సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **ఇలాంటి స్క్రిప్ట్ రాయడానికి**

## అనుష్క కెరీర్‌లో ఐకానిక్ అవుతుంది

**మోటివేషన్ ఏమిటి?**
నా ప్రతి సినిమా ఒక అడ్వెంచర్ లాంటిదే. ఘాటి విషయానికొస్తే డాక్టర్ చింతకింద శ్రీనివాసరావు గొప్ప రచయిత. ఆయన రచనలు అద్భుతంగా ఉంటాయి. మా కంపెనీలో 'అరేబియన్ కడలి' వెబ్ సిరీస్‌కి కథ మాటలు రాశారు.కథల గురించి చర్చించుకున్నప్పుడు ఘాటి ఆలోచన చెప్పారు.
**ఈ కథ నాయికి ప్రధానంగానే పుట్టిందా?**
ఇందులో శీలావతి క్యారెక్టర్ అనుష్క గ్రేస్, యాటిట్యూడ్,
**సూపర్ స్టార్ డమ్‌కి పర్ఫెక్ట్ యాప్ట్.శీలావతి క్యారెక్టర్ ఫిక్షనలా?**అవును. ఘాటి కథ పూర్తిగా ఫిక్షనల్. గంజాయి అనేది ఒక సోషల్ ఇష్యూ. ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే అవన్నీ దాటి గంజాయి అనేది సమాజంలోకి వస్తుంది.
**ఈ కథని యాక్షన్ జానర్‌లో చెప్పడానికి కారణం?**ఘాటి కథని యాక్షన్ తో చెబితేనే ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఎందుకంటే అక్కడ ఉన్న పరిస్థితులు అలాంటివి. చాలా తీవ్రమైన పాత్రలు, చాలా తీవ్రమైన భావోద్వేగాలతో ఉంటాయి.**ఈస్ట్రన్ ఘాట్స్‌లో షూట్ చేయడం ఎలాంటి అనుభూతిని ఇచ్చింది?**
ఈస్టర్న్ ఘాట్స్ చాలా పొందికగా అందంగా ఉంటాయి. అందులో పిక్ ప్లేస్ కి వెళ్ళాము. చాలా ఎక్స్ట్రార్డినరీ లోకేషన్స్ చూడబోతున్నారు. ఘాటిలో తనకి చాలా ఎక్సైటింగ్ క్యారెక్టర్ దొరికింది.
**కొత్త ప్రాజెక్ట్స్ గురించి?** ఘాటీ రిలీజ్ తర్వాత కొత్త ప్రాజెక్ట్స్ గురించి తెలియజేస్తాం.

చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్ "మూవీకి నిర్మాతగా వ్యవహరించారు.

# 'ప్రెట్టీ ప్రెట్టీ' సాంగ్ విడుదల



**యూత్ ఫుల్** లవ్ స్టోరీస్‌కి ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. ఇక అందమైన ప్రేమ కథకు, ఫ్యామిలీ ఎమోషన్‌ను జోడిస్తూ తీసే చిత్రాలకు తిరుగులేని విజయం దక్కుతుంటుంది. ఈ క్రమంలోజీస్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'బ్యూటీ'. అలాంటి 'బ్యూటీ' చిత్రం నుంచి ఇప్పటికే వదిలిన గ్లింప్స్, మోషన్ పోస్టర్, పాటలు, టీజర్ ఇలా అన్నీ హైలెట్ అయ్యాయి. ఇక తాజాగా ప్రెట్టీ ప్రెట్టీ అంటూ ఓ ప్రేమ గీతాన్ని విడుదల చేశారు. విజయ బుల్గానిన్ ఇచ్చిన సూథింగ్ బాణీకి సనారే రాసిన లిరిక్స్ ఎంతో ట్రెండీగా ఉన్నాయి. ఇక ఇటీవలె జాతీయ అవార్డుఅందుకున్న పీవీఎన్ఎస్ రోహిత్ పాడిన ఈ పాట ఇట్టే మనసుని తాకేలా ఉంది. ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ, స్కూటీ చుట్టూ ఈ కథ తిరిగే విధానం అన్నీ కూడా ఆడియెన్స్‌ని కట్టి పడేసేలా ఉన్నాయి.అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన ఈ మూవీకి విజయపాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్య, 'హలో వరల్డ్ ', 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు.సెప్టెంబర్ 19న చిత్రాన్ని విడుదల చేయబోతోన్నట్టుగా టీం ఆల్రెడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మరింత పెంచింది. ఈ మేరకు 'బ్యూటీ' నుం 'ప్రెట్టీ ప్రెట్టీ' అంటూ క్యాచీగా సాగే లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి, నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీగౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు నటించారు.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా సాయి కుమార్ దారా, ఆర్ట్ డైరెక్టర్‌గా బేబీ సురేష్ భీమగాని, ఎడిటర్‌గా ఎస్‌బి ఉద్ధవ్ పని చేశారు. ఈ సినిమాకు బి.ఎస్.రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 19న ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: జె.ఎస్.ఎస్. వర్ధన్,

# గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ త్వరలో 'పెద్ది' ఫస్ట్ సింగిల్

**గ్లోబల్ స్టార్** రామ్ చరణ్ పాన్ ఇండియా స్పెక్టకిల్ పెద్ది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంట్ చేస్తున్నారు. టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్, రామ్‌చరణ్ మేకోవర్ ఫ్యాన్స్‌లో, సినిమా లవర్స్‌లో అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.మేకర్స్ ఇప్పుడు ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ప్రేక్షకులు ఎదురుచూస్తున్న పెద్ది ఫస్ట్ సింగిల్ త్వరలో రాబోతున్నట్లు అనౌన్స్ చేశారు. రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సాన, ఏఆర్ రహ్మాన్ స్టూడియోలో వున్న ఫోటోని షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెద్ది కోసం ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రహ్మాన్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. ఆడియన్స్, ఫ్యాన్స్‌కు ఎప్పటికీ గుర్తుండి పోయే సాంగ్స్‌ని రెడీ చేశారు. ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ రత్నవేలు, నేషనల్ అవార్డ్ విన్నంగ్, నవీన్ నూలి, ఎడిటర్.పెద్ది మార్చి 27, 2026న పాన్ ఇండియా గా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. నటీనటులు: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీకపూర్, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ,సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సాన, సమర్పకులు: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్,నిర్మాత: వృద్ధి సినిమాస్,నిర్మాత: వెంకట సతీష్ కిలారు,సంగీతం: ఏఆర్ రెహమాన్‌డిఓపి: ఆర్ రత్నవేలు, డిజైన్: అవినాష్ కొల్లా,ఎడిటర్: నవీన్ నూలి,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్: ఫస్ట్ షో,పిఆర్‌ఓ: వంశీశేఖర్.



# 'అంబికగా శ్రీయాచరణ్' స్పెషల్ పోస్టర్ రిలీజ్



**సూపర్** హీరో తేజ సజ్జా, మనోజ్ మంచు, కార్తీక్ ఘట్టమనేని, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా ఫిల్మ్'మిరాయ్'నుంచి అంబికగా శ్రియ శరణ్ స్పెషల్ పోస్టర్ రిలీజ్
సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రంలో శ్రియ శరణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మేకర్స్ తాజాగా శ్రియను అంబికగా పరిచయం చేస్తూ ఒక ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. శ్రియ శరణ్ పవర్ ఫుల్ మదర్ క్యారెక్టర్ లో నటిస్తున్నారు. ఈ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ అడ్వెంచర్ ఆమె పాత్ర చాలా స్ట్రాంగ్ ఎమోషన్ తో వుండబోతుంది. ఈ పోస్టర్ సూపర్ హీరో ప్రయాణం వెనుక ఉన్న ఎమోషన్ ని హైలైట్ చేస్తుంది.ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, జయరామ్, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు. మిరాయ్ సెప్టెంబర్ 12న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది.
తారాగణం: సూపర్ హీరో తేజ సజ్జ, మనోజ్ మంచు, రితికా నాయక్, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్ కుమార్ కొల్లి సంగీతం: గౌర హరి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ నాగేంద్ర తంగాల రైటర్: మణిబాబు కరణం
పిఆర్‌ఓ: వంశీశేఖర్
మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# ' ఓజీ' నుంచి పోస్టర్, గ్లింప్స్ విడుదల



**పవర్ స్టార్** అభిమానులను ఉర్రూతలూగిస్తున్న పోస్టర్, గ్లింప్స్
పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా, 'ఓజీ' చిత్ర బృందం అభిమానులకు డబుల్ బొనాంజా ఇచ్చింది. అద్భుతమైన కొత్త పోస్టర్‌తో పాటు, 'హెచ్‌బిడి ఓజీ – లవ్ ఓమి' పేరుతో ఓ సంచలనాత్మక గ్లింప్స్‌ను విడుదల చేసింది.వింటేజ్‌లుక్‌లో పవన్ కళ్యాణ్ చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్న పోస్టర్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. ఈ పోస్టర్ రాకతో సామాజిక మాధ్యమాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌ను ఈ తరహా లుక్ లో చూసి చాలా కాలం అయిందని అభిమానులు, ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ను ఇంత శక్తివంతమైన, ఆకర్షణీయమైన శైలిలో చూపించినందుకు అభిమానులు, సినీ ప్రేమికులు.. దర్శకుడు సుజీత్ ,డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.'ఓజీ'అనే టైటిల్ కి తగ్గట్టుగానే పోస్టర్ కూడా ఎంతో శక్తివంతంగా ఉంది. పవన్‌కళ్యాణ్ అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్ర బృందం 'హెచ్‌బిడి ఓజీ – లవ్ ఓమి' అనే గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. మొదటి నుండి 'ఓజీ'పై అంచనాలు భారీగానే ఉన్నాయి. పవన్ కళ్యాణ్‌ను గంభీరమైన అవతారంలో చూపించిన హంగ్రీ చీతా గ్లింప్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు 'హెచ్‌బిడి ఓజీ – లవ్ ఓమి' గ్లింప్స్ సినిమా యొక్క మరో విస్ఫోటన కోణాన్ని వెల్లడిస్తుంది. తాజా గ్లింప్స్‌లో ఇమ్రాన్ హాష్మీ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పవన్ కళ్యాణ్ ని ఢీ కొట్టే బలమైన పాత్రలో ఆయన కనువిందు చేయనున్నారు.

# మంచు మనోజ్ ను అభినందించిన రజనీకాంత్

**'మిరాయ్'** సినిమా ట్రైలర్ చూసి రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ను అభినందించిన సూపర్ స్టార్ రజనీకాంత్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కీలక పాత్రలో నటించిన సినిమా 'మిరాయ్'. ఈ సినిమా ట్రైలర్ ఇటీవలే రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ ట్రైలర్ ను సూపర్ స్టార్ రజనీకాంత్ చూసి చాలా బాగుందంటూ అప్రిషియేట్ చేశారు. గ్రాండ్ స్కేల్ లో మూవీ మేకింగ్‌తో పాటు



మనోజ్ క్యారెక్టర్ పవర్ ఫుల్ గా ఉందంటూ రజనీకాంత్ అభినందించారు.'మిరాయ్' మూవీతో సూపర్ స్టార్ రజనీకాంత్ బ్లెస్సింగ్స్ తనకు దక్కడం పట్ల రాకింగ్ స్టార్ మంచు మనోజ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.మిరాయ్' సినిమాతో మనోజ్ తన కెరీర్ లో మరో కొత్త ప్రయత్నం చేస్తున్నారు. తేజ సజ్జా హీరోగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రితికా నాయక్, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. భారీ పాన్ ఇండియా చిత్రంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి.విశ్వప్రసాద్ నిర్మించిన మిరాయ్ మూవీ ఈ నెల 12న గ్రాండ్ రిలీజ్ కు రెడీ అవుతోంది .


# గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్ 'టన్నెల్ ' 12న విడుదల



**సెప్టెంబర్** 12న తెలుగులో లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా ఎ.రాజు నాయక్ విడుదల చేస్తున్న అథర్వా మురళి నటించిన గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్ 'టన్నెల్' కోలీవుడ్ హీరో అథర్వా మురళీ ఖాకీ చొక్కా వేసుకున్నా.. క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్నా బ్లాక్ బస్టర్ పక్కా. ఈ క్రమంలో అథర్వా మరోసారి తనకు కలిసి వచ్చిన యాక్షన్‌ప్యాక్డ్ థ్రిల్లర్ జానర్‌లో 'టన్నెల్' అనే మూవీని చేశారు. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కథానాయికగా నటించారు. అశ్విన్ కాకుమాను విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న థియేటర్లలోకి రానుంది. ఈ మూవీని తెలుగులోకి ఎ.రాజు నాయక్ లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా విడుదల చేస్తున్నారు.ఇప్పటికే తమిళనాడులో ఈ ట్రైలర్ సెన్సేషన్‌గా మారింది. ఇందులో అథర్వా మురళీ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తున్నారు. క్రూరమైన హత్యలు, వాటి వెనుకున్న సైకోని పట్టుకునేందుకు పోలీస్ ఆఫీసర్ ఏం చేశాడు? సమాజాన్నే తన కుటుంబం అనుకునే పోలీస్ చివరకు ఆ సైకోని పట్టుకున్నారా? లేదా? అన్న అంశాలతో ఆసక్తికరంగా, గ్రిప్పింగ్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లతో ట్రైలర్‌ను కట్ చేశారు. జస్టిన్ ప్రభాకరన్ ఈ మూవీకి సంగీతాన్ని అందించారు. శక్తి శరవణన్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశారు. కలైవానన్ ఈ సినిమాకు ఎడిటర్. తెలుగు వెర్షన్ ప్రమోషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. అతి త్వరలోనే తెలుగు వర్షెన్ ట్రైలర్‌ను కూడా రిలీజ్ చేసి ఇక్కడా అంచనాలు పెంచనున్నారు. ఇక అథర్వా మురళీ సైతం తెలుగు ప్రమోషన్స్‌లో సందడి చేయబోతోన్నారు .


శ్రీలీల

# వీటిని మాయిశ్చరైజర్లుగా..



చర్మం పొడిబారినప్పుడు మాయిశ్చరైజర్లు వాడడం మామూలే. అయితే దీనికోసం ఎప్పుడూ బయట ఉత్పత్తులే వాడాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలను కూడా మాయిశ్చరైజర్లుగా వాడుకోవచ్చని సూచిస్తున్నారు.

✦ మజ్జిగ, పెరుగు.. వంటి పులియబెట్టిన పదార్థాల్లో ల్యాక్టికామ్లం ఉంటుంది. ఇంట్లో చర్మానికి తేమనందించే గుణాలు ఎక్కువని ఓ అధ్యయనంలో తేలింది. అందుకే వీటిని ఫేస్‌మస్కుల్లో భాగం చేసుకోవడం, లేదంటే నేరుగా చర్మానికి రాసుకోవడం.. ఇలా చేస్తే చక్కటి ఫలితాలు పొందవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

✦ రోజ్‌వాటర్ చర్మానికి తేమనందించే గుణాలు పుష్కలంగా ఉంటాయి! ఈ నీటిని స్ప్రే బాటిల్లో నింపి.. నిర్ణీత వ్యవధుల్లో చర్మం ముఖంపై స్ప్రే చేసుకుంటే రోజంతా తాజాగా ఉండచ్చు.

✦ అధిక నీటి శాతం ఉంటే కీరాదోస చర్మానికి తేమనందించడంలో సహకరిస్తుంది. దీన్ని తినడమే కాదు.. దీనితో ప్యాక్స్ తయారుచేసుకొని కూడా ఉపయోగించుకోవచ్చు.. లేదంటే కీర స్లైసుల్ని కనురెప్పలపై, ముఖమంతా పరచుకొని కాసేపు సేదదీరితే చక్కటి ఫలితం ఉంటుంది.

✦. బాగా పండిన అరటిపండ్లు పడేయడం.. వాటిని పేస్ట్‌లు చేసుకొని చర్మంపై అప్లై చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందులో అధికంగా ఉండే విటమిన్ 'సి' పొడిబారిన చర్మానికి తిరిగి తేమనందిస్తుంది.

✦5. పొడి చర్మం ఉన్నవారు తేనెతో చర్మాన్ని మర్దన చేసుకొని పావుగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల సమస్య తగ్గడంతో పాటు మేను మెరిసిపోతుంది.

ఇవీన్నీ సహజసిద్ధమైన పదార్థాలే అయినప్పటికీ చర్మతత్వాలను బట్టి కొంతమందికి కొన్ని పడకపోవచ్చు. కాబట్టి వాడే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోకూడదని సూచిస్తున్నారు నిపుణులు. ▫

# అభద్రతా భావం లేకుండా హాయిగా..



హైదరాబాద్ పాతబస్తీలోని ఏ మైదానానికి వెళ్లినా అబ్బాయిలే కనిపిస్తారు. అక్కడి చట్టా బజార్ ప్రాంతంలోని బాలెట్టి ఖేత్ మైదానం మాత్రం దీనికి భిన్నం. అక్కడ అమ్మాయిలు మెస్సీ, రొనాల్డోల జెర్సీలు వేసుకుని ఫుట్‌బాల్ ఆడతారు. ఆటలోని మజాని ఆస్వాదిస్తారు.

**ఈ మార్పు ఎలా వచ్చిందంటే...**

ఆఫీసు బాల్కనీ నుంచి ఎదురుగా ఉన్న గ్రౌండ్‌ను పరిశీలిస్తున్నారు రుబీనా నఫీస్ ఫాతిమా కాసేపటికే అక్కడ ఏదో తక్కువైనట్లుగా గుర్తించారామె. సిబ్బందిని పిలిచి 'అక్కడ ఏం జరుగుతుందో గమనించి, ఏం లోటుందో చెప్పండి' అన్నారు. 'పిల్లలు ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారు... మాకు ఎలాంటి లోటూ కనిపించడం లేదు అన్నారు వాళ్లు. 'ఆడపిల్లలు లేరు. వాళ్లు మాత్రం ఫుట్‌బాల్ ఎందుకు ఆడకూడదు' అన్నారు రుబీనా. ఆ ఆలోచన పాత బస్తీలోని ఎంతోమంది ముస్లిం ఆడపిల్లల జీవితాల్లో మార్పుతెచ్చింది.

అమ్మాయిల సమయం... 17 ఏళ్లుగా పాతబస్తీలోని చట్టా బజార్ ప్రాంతంలో ఉపయోగించారు రుబీనా. 'సఫా ఇండియా' సంస్థను స్థాపించి మహిళలకు వివిధ రకాలుగా చేయూత నిస్తున్నారు. 2023 డిసెంబరు నుంచి ఆటలపైనా దృష్టి పెట్టారు. పాత బస్తీలో అమ్మాయిలపై ఆంక్షలు ఎక్కువే కానీ వాళ్లకు ఫుట్‌బాల్ నేర్పిస్తే సామాజికంగా ఎంతో మార్పు వచ్చి ముందడుగు వేశారు రుబీనా. 7-17 ఏళ్ల మధ్య బాలికలతో ఫుట్‌బాల్ ఆడాలనుకున్నారు. మొదట్లో వీళ్ల గ్రౌండ్‌కు వెళ్తే 'అమ్మాయిలు ఎలా ఆడతారు. మేం ఒప్పుకోం' అంటూ అభ్యంతరం పెట్టారు కొందరు. దీంతో బాలికల గ్రౌండ్‌లో ప్రత్యేకమైన సమయాన్ని కేటాయించాలని జీహెచ్‌సీ అధికారులతో రుబీనా చర్చించారు. అలా 'గర్ల్స్ ఆన్ గ్రౌండ్' కార్యక్రమం ఆ మైదానంలో మొదలైంది. రోజూ సాయంత్రం 4-6 గంటల మధ్య బాలికలకు ఇక్కడ ఫుట్‌బాల్‌లో శిక్షణ ఇస్తారు. బాలికల తల్లిదండ్రులే తమ పిల్లల్ని స్వచ్ఛందంగా ఆటలకు పంపించడం మొదలు పెట్టారు. మేం చదువుకునే టప్పుడు ఆటపాటలు స్కూల్‌వరకే! ఇంటికి వచ్చాక వాటి ఊసే ఉండేది కాదు. దీని గురించి ఎంతో బాధపడేవాళ్లం. మా పిల్లలకు ఆడుకునే అవకాశం దొరకడంతో మేమే దగ్గరుండి పంపిస్తున్నాం' అని చెబతారో తల్లి. ప్రస్తుతం దాదాపు 60 మంది బాలికలు ఈ మైదానంలో ఫుట్‌బాల్ ఆడుతున్నారు.

**ఖేలో ఇండియా పోటీలకు...** తమకు లభించిన ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకున్న బాలికలు ఆటల్లో ప్రతిభను చూపుతున్నారు. ఇప్పటివరకు ఐదుగురు బాలికలు 'ఖేలో ఇండియా' పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. "ఆడపిల్లలు సాయంత్రం ఈ మైదానంలో ఆడుకోవడం ఇప్పుడిప్పుడే ఆనవాయితీగా మారిపోయింది. పలుపిల్లల సంస్థలూ, ఆస్ట్రేలియాకు చెందిన ఓ ఎన్జీఓ ఆర్థిక సాయం అందించడంతో ఈ శిక్షణను 'సఫా' అందజేస్తోంది. క్రీడా సామగ్రితోపాటు వాటిని ప్రాక్టీస్‌కు అవసరమైన షూ, స్పోర్ట్స్ డ్రెస్ లాంటివి పిల్లలకు ఇస్తారు. పోషకాహార లోపాన్ని తగ్గించడానికి ఇక్కడ పండ్లు లాంటివి ప్రాక్టీసు ముగిశాక అందిస్తారు. కొన్నిసార్లు దాతలు లేక పోవడంతో ఆహారం విషయంలో రాజీ పడాల్సి వస్తోందంటారు రుబీనా.

మైదానంలో స్వేచ్ఛగా ఆడుకోగలుగుతున్నాం. ప్రతి ఒక్కరికీ తగినంత సమయం, స్థలం ఉంటోంది. అందరూ అమ్మాయిలే కావడంతో అభద్రతా భావమూ లేకుండా హాయిగా ఆడుకుంటున్నాం. ఎన్నో జీవన నైపుణ్యాలనూ నేర్చుకుంటున్నాం. స్కూల్, కాలేజీల్లో మాకు రపత్యేక గుర్తింపు వస్తోంది. అంటారు ఇక్కడ ఆడుకునే అమ్మాయిలు.



**అన్ని చోట్లా మార్పు రావాలి? .......** అబ్బాయిలు మాత్రమే గ్రౌండ్‌లో ఆడాలన్న నియమం లేదు. ఎవరైనా ఆడుకోవచ్చు. ఆడపిల్లలు ఆడుకునేం దుకు అవకాశం కల్పించాలంటూ జిహెచ్ఎంసి సిబ్బందికి ఫిర్యాదు చేశాం. వాళ్ల నుంచిసాను కూల స్పందన వచ్చింది. హైదరాబాద్‌లో 500వరకు చిన్నా, పెద్ద మైదానాలు ఉన్నాయి. వీటిలో బాలిక లకు ఆటల్లో శిక్షణ ఇస్తే ఎంతో మంది క్రీడాకారులు తయారవుతారు. అమ్మాయిలు బయట ప్రపంచంలోకి వస్తే అభివృద్ధికి బాటలు వేసుకుంటారు. ▫

# అమ్మతోనే బజ్జోవాలని..




చంటి గాడు నిద్రపోవాలంటే పక్కన అమ్మ ఉండాలి. లేదంటే గోల చేస్తాడు. ఇక బుజ్జి అయితే అమ్మతోనే బజ్జుంటా అంటూ నానా అల్లరి చేస్తుంది. ఇలా తల్లితో కలిసి నిద్రపోయే చిన్నారుల్లో మానసికాభివృద్ధి ఎలా జరుగుతుందనే దానిపై ఇటీవల ఓ సర్వే జరిగింది. లండన్ మిలీనియం కోహోర్ట్ ఆధ్వర్యంలో 9 నెలల నుంచి 11 ఏళ్ల వయసు ఉన్న దాదాపు 17వేల మంది పిల్లలపై అధ్యయనం చేపట్టారు. తల్లి మానసిక స్థితి, తల్లిదండ్రుల ఆర్థికస్థితి, నమ్మకాలు, తల్లిపాలు, శిశువు రాత్రిపూట మేల్కొనే ఫ్రీక్వెన్సీ వంటి విషయాలనినంటినీ అనుసంధానించి మరీ పరిశీలించారట. దగ్గర పడుకోబెట్టడం వల్ల అధిక ప్రయోజనాల తోపాటు ఏడెనిమిదేళ్లు దాటినా కొన సాగిస్తే కొన్ని నష్టాలూ ఉన్నట్లు తేలిందట.

**ప్రయోజనాలెన్నో...** పసిపిల్లలైతే మెలకువ వచ్చిన ప్పుడు, ఆకలి వేసినప్పుడు తల్లిపాలు వెంటనే ఇవ్వొచ్చు. ఇలా రెండుమూడేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించే అవకాశం ఉంటుంది. వీరిలో వ్యాధినిరోధక శక్తీ మెరుగ్గా ఉంటుంది. అలాగే తల్లీబిడ్డ మధ్య భద్రతాభావంతోపాటు వారి మధ్య అనుబంధం కూడా పెరుగుతుంది. సాన్నిహిత్యంతోపాటు అమ్మ తోడుందనే భరోసా పిల్లల్లో కనిపిస్తుంది. ఇంకా ఇలా నిద్రపోవడం వల్ల భరోసా కలిగించే ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలనుర ఇది ప్రోత్సహిస్తుంది. దీంతో తల్లిదండ్రులు, పిల్లల మధ్య బంధం బలోపేతం చేయడమే కాకుండా భావోద్వేగ నియంత్రణ వంటి నైపుణ్యాలనూ పెంచుతోందట. అలాగే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సామాజికపరమైన నైపుణ్యాలు వంటివీ అభివృద్ధి చెందుతాయట. ఇక నష్టాలకొస్తే ఏడెనిమిదేళ్లకూ సహనిద్ర అలవాటు దూరం చేయక పోతే, పెద్దయ్యాక స్వతంత్రంగా నిద్రపోవడాన్ని పిల్లలు సవాల్‌గా ఫీల్ అవుతారు. అలాకాకుండా ఉండాలంటే ఆరేడేళ్ల వచ్చేసరికి విడిగా నిద్రపుచ్చడం మంచిది. ▫

# కప్ తీసుకెళ్తేనే మేలు..

ప్రయాణాల్లోనూ, ఆఫీసుల్లోనూ కాఫీ, టీల్లాంటివి తాగేందుకు చాలామంది పేపర్ కప్ వాడుతుంటారు. మీరూ అలానేనా? అయితే, మీ శరీరంలోకి రోజూకొద్దీ మైక్రోప్లాస్టిక్ పదార్థాలు చేరుతున్నట్లే..



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్పర్సన్ తేజస్వినీ అనంత్ కుమార్. తాజాగా దీనికి సంబంధించి ఆమె సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్ వైరలవుతోంది. 100మి.లీ వేడి వేడి పానీయాలు పేపర్ కప్పులో 15 నిమిషాలు ఉంటే చాలు... 25వేల మైక్రోప్లాస్టిక్ ఆకృతుల ఉత్పత్తి అవుతుందని ఐఐటీ ఖరగ్పూర్ పరిశోధనలు చెబుతున్నాయి. ఇవి ఆరోగ్యానికి చేసే నష్టం అంతా ఇంతా కాదు. అందుకే, మీరు ఎక్కడికెళ్లినా సరే.. నీళ్ల బాటిల్తోపాటు, ఓ కప్పు కూడా వెంట పట్టుకెళ్లండి. పేపర్ కప్పులో టీ, కాఫీలు తాగటం నిషేధించండి అని సూచిస్తున్నారీమె. దీన్ని బట్టి. ఇక రోజుకి రెండు మూడు సార్లు పేపర్ కప్ తాగే అలవాటు వారి శరీరంలోకి దాదాపు 75 వేల మైక్రోప్లాస్టిక్ పదార్థాలు తెలియకుండానే వెళ్తాయన్నమాట. ఇవి మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతకీ, సంతానోత్పత్తి సమస్యలకీ, పిల్లల్లో ఎదుగుదల లోపాలకీ కారణమవుతాయట. కాబట్టి, ఏదైనామేర మన సొంత కప్ వాడుకోవటం ఉత్తమం. ▫

# మొక్కలకు చీమలా?



చీమలు ఇంట్లో ఉండే ఆహారపదార్థాల చుట్టూ చేరి చిరాకు పెడుతుంటాయి. ఇంతేకాకుండా తోటలో మొక్కలపై చేరి వాటికీ హాని చేస్తాయి. వీటి బెడద తగ్గించే చిట్కాలివి...

**బేకింగ్ సోడా...** వంటగదిలో దొరికే బేకింగ్ సోడాతో చీమలనురాకుండా చేయొచ్చు. వేపనూనెలో స్పూన్ బేకింగ్ సోడా వేసి రెండింటినీ కలిపి చీమలు ఉండే ప్రదేశంలో రాయాలి. ఇలా చేయడం వల్ల మొక్కలకు పట్టిన చీమలు పోతాయి.

వైట్ వెనిగర్ వైట్ వినెగర్, నీళ్లు సమాన పరిమాణంలో తీసుకుని సీసాలో పోసుకోవాలి. దీన్ని ఇంటి తోటలోని మొక్కల దగ్గర చేరిన చీమలపై పిచికారీ చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు ఈ నటిని పిచికారీ చేయం వల్ల చీమలు పోతాయి.

**నిమ్మరసంలో..** సిట్రస్ వాసన చీమలను అరికట్టడానికి సాయపడుతుంది. లీటరు నీటిలో రెండు చక్కల లవంగ నూనె, కాస్త నిమ్మరసం కలిపి మొక్కలపై స్ప్రే చేస్తేఈ వాసనకు చీమలు పారి పోతాయి. ▫

# పంచుకోవడం నేర్పుతున్నామా?

ఎంతో ఇష్టంగా ఆడుకొనే తన బొమ్మను చింటూ మరెవ్వరికీ ఇవ్వడు. కానీ..

పక్కింటి రాహుల్ కారు కావాలని పేచీ పెడుతుంటాడు. పిల్లలు చిన్నప్పటి నుంచి తమవద్ద ఉన్నదాన్ని తోటివారితో పంచుకోవడానికి ఇష్టపడుతూన్నరా లేదా.. తల్లిదండ్రులు గుర్తిస్తుండాలి. ఎందుటివారి నుంచి తీసుకోవడమే కాకుండా తనవద్ద ఉన్న దాన్నివ్వడం కూడా నేర్పించాలి. లేదంటే ఇది భవిష్యత్తులో వారి వ్యక్తిత్వ లోపమయ్యే ప్రమాదవం ఉంది.




పిల్లలు తమ బొమ్మలతో ఇతర పిల్లలనూ ఆడుకోనివ్వాలని చెబితే ఒప్పుకోకపోవచ్చు ఈ అలవాటు రావాలంటే తగిన వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలి. నలుగురైదుగురిని బృందంగా ఒకచోట ఆడుకునేలా ప్రోత్సహించాలి. ఆ సందర్భాన్ని వేదికగా తీసుకున్న ఒకరి బొమ్మలను మరొకరు కలిసి పంచుకోవడమెలాగో నేర్పించాలి. అందరం ఒక్కటే అనే భావన వచ్చేలా చేయాలి. దీంతె తనకెంతో ఇష్టమైన బంతి లేదా కారు బొమ్మను మరొకర పిల్లాడు తీసుకెళ్లి పోతాడేమో అనే భయం నెమ్మదిగా వారిలో దూరమవుతుంది. ఆవతలివాడి వల్ల ఉన్న అందమైన బొమ్మ తన వద్ద లేదనే అసూయా తగ్గుతుంది. ఇతరుల వస్తువులను తీసుకవోడమే కాదు.. తన బొమ్మల్ని వారితో పంచుకునే అలవాటూ ఏర్పడుతుంది.

**సరదా ప్రాజెక్టులు..** ఇంట్లో లేదా మైదా నంలో అందరూ కలిసి ఆడుకునేటప్పుడు బాబు చేతిలో అందరికీ సరిపడా బిస్కెట్లో, చాక్లెట్లో ఇచ్చి అందరికీ సమానంగా పంచమన్నాలి. అది వారిలో ఐకమత్య భావనను తెస్తుంది. ఎదుటివారికి ఏదైనాఇచ్చినప్పుడు కలిగే సంతోషం వారికర్థమవుతుంది. పిల్లలందరినీ ఒక చోటచేర్చి క్లే బొమ్మలు వేసిసరంగులేయడం చిత్రలేఖనాలు గీయడం వంటి ఆర్ట్ ప్రాజెక్టులను సరదాగా చేయించాలి. సమష్టిగా చేయించే తోటపని వారి మధ్య స్నేహబంధానాన్ని పెంచుతుంది.

**సాయం చేస్తూ..** స్నేహితులతో ఆటవస్తువులు పంచుకోవడమే కాదు తెలియని వారికి సాయం చేయడమెలాగో కూడా బాల్యం నుంచే నేర్పాలి. నెలకోసారైనా అనాథాశ్రమాలకు తీసుకెళ్లి ఆ పిల్లలను పరిచయం చేయాలి. ప్రత్యేక దినాల్లో వారికి కానుకలిచ్చేలా ప్రోత్సహించాలి. ఈ అలవాటు కష్టంలో ఉన్నవారికి సాయం చేయాలనే ఆలోచనలకు చిన్నవయసులోనే బీజం పడేలా చేస్తుంది. ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా దక్కే ఆనందం ఎలా ఉంటుందో కూడా తెలుసుకోగలుగుతారు. ▫

# జుట్టూడిపోతోందా?



ఒత్తైన, నల్లని కురులు సొంతం చేసుకోవాలని ప్రతి అమ్మాయీ ఆరాటపడుతుంటుంది. అయితే మనం రోజూ చేసే కొన్ని పనులు వల్ల మనకు తెలియకుండానే కేశాలకు హాని కలుగుతుంది. ఫలితంగా జుట్టు రాలడం, చివర్లు చిట్లడం, నిర్జీవంగా మారడం. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, ఆ పొరపాట్లేంటో తెలుసుకుని సరిద్దుకుంటే కురులను చక్కగా సంరక్షించుకోవచ్చు.

ఇంతకీ అవేంటంటే..

**ఆరనివ్వాలి..** కొంతమంది తలస్నానం చేసిన తర్వాత జుట్టు తడిగా ఉండగానే చిక్కు తీసుకుంటూ ఉంటారు. అయితే కేశాలు తడిగా ఉన్నప్పుడు కుదుళ్లు కాసనత బలహీనంగా ఉంటాయి. ఇలాంటి సమయంలో దువ్వుకోవడం వల్ల అవి ఊడిపోవడం లేదా మరింత బలహీనంగా మారి రాలిపోవడం జరుగుతుంటాయి. కాబట్టి తడిగా ఉన్న జుట్టుని దువ్వుకోకూడదు పొడిగా ఆరాకే ఎలాంటి హెయిర్‌స్టైల్‌నైనా ప్రయత్నించడం ఉత్తమం.

**ఇలా చేయద్దు !....**

తలస్నానం చేసిన తర్వాత చాలామంది జుట్టు త్వరగా ఆరిపోవాలనే ఉద్దేశంతో కేశాలను చేతుల మధ్య ఉంచి టవల్‌తో రుద్దుతూ ఉంటారు. అలాగే మరికొంతమంది తలకు టవల్ చుట్టుకుని కాసేపు అలాగే ఉంచేస్తారు. అయితే ఈ రెండు పద్ధతులూ కేశాలకు హాని చేయచ్చంటున్నారు సౌందర్య నిపుణులు. ఎందుకంటే తడిగా ఉన్న జుట్టుకు టవల్ చుట్టి ఉండడం వల్ల కుదుళ్ల వద్ద తేమ అలాగే ఉండిపోయి కుదుళ్ల బలహీనంగా మారడమే కాకుండా చుండ్రు సమస్య కూడా. తలెత్తే ఆస్కారం ఉంటుంది. అలాగే ఈ క్రమంలో చివర్లు చిట్లే అవకాశాలూ ఎక్కువే.



**... వాటిని అవసరమైతేనే....**

తడిగా ఉన్న జుట్టుని ఆరబెట్టుకోవడానికి డ్రయర్, కురులను ఉంగరాల్లా తిప్పడానికి ఉపయోగించే కర్లర్, స్ట్రెయిట్‌నర్.. ఇలా ఒకటేమిటి.. ప్రస్తుతం కేశాలంకరణలో భాగంగా మనం ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులెన్నో! అయితే వీటిని ఎంత తక్కువగా వాడితే జుట్టుకు అంత మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే వీటిద్వారా ఉత్పత్తయ్యే వేడి కారణంగా కురులు నిర్జీవంగా మారడం, చివర్లు చిట్లిపోవడం, పొడిబారినట్లుగా కనిపించడం.. ఇలా వివిధ రకాల సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి మరీఅవసరమైతే తప్ప వీటిని వాడకపోవడం మంచిది.

ట్రిమ్మింగ్ చేయించుకోవాలి.

నిర్ణీత వ్యవధుల్లో చిట్లిన చివర్లను ట్రిమ్మింగ్ చేసుకోవడం చాలా అవసరం. లేదంటే కేశాల ఎదుగుదల అక్కడితో ఆగిపోతుంది. అంతేకాకుండా కురులకు సరైన పోషణ కూడా అందక.. ఉన్న జుట్టు కూడా రాలిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎప్పటికప్పుడు ట్రిమ్మింగ్ చేయించుకోవడం కూడా ముఖ్యమే.

**ఆ హెయిర్‌స్టైల్స్ వద్దు..**


చాలామంది నచ్చిందనో లేక డ్రస్ మీదకు నప్పుతుందనో పోనీటెయిల్, బన్స్.. ఇలా రకరకాల బిగుతైన హెయిర్‌స్టైల్స్ వేసుకుంటూ ఉంటారు. అయితే ఇవి కూడా ఎంత తక్కువగా వేసుకుంటే అంత మంచిది. ఎందుకంటే కేశాలను బిగుతుగా లాగి హెయిర్‌స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సరిగ్గా జరగదు. ఫలితంగా జుట్టు రాలిపోయే అవకాశాలుంటాయి. కాబట్టి జుట్టుకు హాని కలగకుండా ఉండే హెయిర్‌స్టైల్స్‌ని ప్రయత్నించడం మంచిది. ▫

## తెలుసుకుందాం..

అమెరికాకు చెందిన ఓ మహిళ (పేషెంట్ ఎస్.ఎమ్)కు భయం అంటే తెలియదట. ఆమెలో భయానికి కారణమయ్యే మెదడు భాగం దెబ్బతినటం వల్లే ఈ పరిస్థితి. అంతేకాదు, ఇతరుల్లోని భయాన్నీ తను గుర్తించలేదట. అయితే, మిగతా భావోద్వేగాలు, జ్ఞాపకశక్తి, తెలివితేటలు మాత్రం ఎప్పటిలానే ఉండేవి. ▫

# కృష్ణతత్వం





కృష్ణతత్వం భక్తవేదాంత స్వామి కృష్ణ తత్వాన్ని బోధిస్తే ఒక కథ చెప్పారు. గోకులంలో ఓ వనిత నీళ్ల కుండను తలమీద పెట్టుకునేందుకు ఎవరైనా సాయపడతారేమోనని చూసింది. అటుగా వెళ్తున్న శ్రీకృష్ణుణ్ణి పిలిస్తే అతడు పలకలేదు. వినిపించ లేదేమో నని మళ్లీ పిలుస్తూ 'కృష్ణా! ఈ కుండ బరువుగా ఉంది. కాస్త సాయం చేయవా? అంది కృష్ణుడు విననట్లే వెళ్లిపోయాడు. ఇతగాడికేమైంది? ఎప్పుడూ అడగకుండానే సాయం చేసేవాడు. ఈ రోజు పిలిచినా పలకలేదు అనుకుంది. అతి కష్టంమీద కుండ ఎత్తుకుని ఇల్లు చేరింది. అప్పటికే అక్కడున్న కృష్ణుడు ఆమెను చూస్తూనే 'రా! కుండదించి పెడతాను అన్నాడు. ఆమె ఆశ్చర్యపోయి ఇందాక పిలిచినా రాలేదు. ఇప్పుడు పిలవకుండా వచ్చావు. నీ సాయం నాకేమీ అక్కర లేదులే' అందామె అలక వహించినట్టుగా, శ్రీకృష్ణుడు నవ్వి నేను భారం దించే వాడినే గానీ పెంచడం నా పని కాదని తెలిసి కూడా ఇలా అంటున్నావేంటి? సర్లే.. ఆ బరువు ఇంకా మోస్తానంటే నీ ఇష్టం అంటూ వెళ్లబోయాడు. దాంతో గోపిక కంగారుగా స్వామీ నీ తత్వం తెలిసిన నేనే మాయలో పడి ఇలా అన్నాను కదా! ఇక సంసార భారాన్ని మోస్తున్నవారి సంగతేంటి? అంది ఎవరు ఎంత భారం పెంచుకున్నా, నన్ను శరణు వేడితే దాన్ని దించేందుకు నేనెప్పుడూ సిద్ధమే అన్నాడు కన్నయ్య. ▫

ఆధ్యాత్మికం

# క్యాబేజీ మంచి పోషకాహారం



క్యాలీఫ్లవర్ లానే క్యాబేజ్ మంచి పోషకాహారం. ఇందులో విటమిన్లు, ఫోలేట్, మాంగనీస్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, పీచు, గ్లూకోజ్, ఫ్రక్టోజ్, ఐరన్, భాస్వరం, సోడియం, జింక్, కాపర్, మాంగనీస్, ఇలా అనేక పోషకాలు ఉన్నాయి. క్యాబేజ్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు నొప్పి, వాపుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇది మంచి బ్యాక్టీరియాను వృద్ధిచేస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంతించి, కలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. రక్తం గడ్డకట్టకుండా, ఇతరత్రా గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఊబకాయం రానివ్వదు. రేడియేషన్ థెరపీ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. క్యాన్సర్‌ను సైతం నిరోధిస్తుంది. క్యాబేజ్ రుచికరమే అయినపనపటికీ.. ఒక్కో సీజన్‌లో కాస్త వెగటు వాసన వస్తుంది. అలాంటప్పుడు కూర దించే ముందు అరకప్పు పాలు పోస్తే ఆ వాసన పోవడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. కొందరు కూరల్లో గ్రేవీ కోసం ఉల్లికి బదులుగా క్యాబేజ్ వాడుతున్నారు. దీన్ని కూరగానే కాదు.. సలాడ్, సూప్ రూపాల్లోనూ తినొచ్చు. దీంతో చేసే పకోడీ సూపర్‌గా ఉంటుంది. క్యాబేజ్‌లో బ్రసెల్స్, కింగ్ క్యాబేజ్, ఆకుపచ్చ, ఎరుపు, ఊదా రంగుల క్యాబేజ్ ఇలా చాలానే రకాలున్నాయి. బలాన్నీ ఆరోగ్యాన్ని ఇచ్చే క్యాబేజ్‌ని తరచూ తిందామా మరి! ▫

# వన్డే కెరీర్లో.. నో డకౌట్ హీరోస్

## లిస్ట్‌లో టీమిండియా ప్లేయర్


యశ్‌పాల్ శర్మ


పీటర్ కిర్‌స్టన్


కెప్లర్ వెస్సెల్స్

**న్యూఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో పరుగులవర్షంతో పాటు, సెంచరీలతో రెచ్చిపోయిన ఎంతోమంది బ్యాటర్స్ ఉన్నారు. అయితే, ఇలాంటి వారిలో కొంతమంది తమ కెరీర్‌లో ఎప్పుడూ సున్నా వద్ద ఔట్ కాలేదు. ఈ లిస్ట్‌లో ఓ భారతీయ బ్యాటర్ ఉన్నాడు. ఈ ప్లేయర్ భారత జట్టు తరపున సంవత్సరాలుగా క్రికెట్ ఆడాడు. కానీ, అతను ఎప్పుడూ సున్నా వద్ద అవుట్ కాలేదు. టీమిండియా మాజీ లెజెండరీ ఆటగాడు యశ్‌పాల్ శర్మ 42 వన్డేల్లో 883 పరుగులు చేశాడు. 4 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. వన్డేల్లో అతని అత్యధిక స్కోరు 89 పరుగులు. ఈ బ్యాట్స్‌మన్ వన్డేల్లో ఎప్పుడూ డకౌట్ కాలేదు. యశ్‌పాల్ ఆడే సమయంలో, వెస్టిండీస్ జట్టు చాలా డేంజరస్ జట్టు. ఆ బౌలర్లు ఎంతో ప్రమాదకరమైనవారు. అలాంటి సమయం లోనే యశ్‌పాల్ సత్తాచాటాడు.

అలాగే దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ పీటర్ కిర్‌స్టన్ వన్డేల్లో ఎప్పుడూ సున్నాకి అవుట్ కాలేదు. పీటర్ కిర్‌స్టన్ మూడు సంవత్సరాలలో 40 వన్డేలు ఆడి 1293 పరుగులు చేశాడు. అందులో 9 అర్ధ సెంచరీలు ఉన్నాయి. కిర్‌స్టన్ వన్డేల్లో 6 సార్లు అజేయంగా నిలిచాడు. వన్డేల్లో కిర్‌స్టన్ అత్యధిక స్కోరు 97 పరుగులు. దక్షిణాఫ్రికాకు చెందిన కెప్లర్ వెస్సెల్స్ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా రెండింటి తరపున క్రికెట్ ఆడాడు. కెప్లర్ తన 10 సంవత్సరాల కెరీర్‌లో 109 వన్డేలు ఆడాడు. అందులో 1 సెంచరీ, 26 అర్ధ సెంచరీల సహాయంతో 3367 పరుగులు చేశాడు. కెప్లర్ వన్డేల్లో అత్యధిక స్కోరు 107 పరుగులు. కెప్లర్ తన వన్డే కెరీర్‌లో ఎప్పుడూ సున్నాతో అవుట్ కాలేదు. కెప్లర్ కూడా వన్డేల్లో 7 సార్లు నాటౌట్‌గా నిలిచాడు. ఇక దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ జాక్వెస్ రుడాల్ఫ్ 45 వన్డేల్లో 1174 పరుగులు చేశాడు. ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. జాక్వెస్ రుడాల్ఫ్ వన్డేల్లో 6 సార్లు నాటౌట్‌గా నిలిచాడు. వన్డేల్లో జాక్వెస్ రుడాల్ఫ్ అత్యధిక స్కోరు 81 పరుగులు. జాక్వెస్ రుడాల్ఫ్ ఇప్పటివరకు వన్డేల్లో ఎప్పుడూ సున్నాకి అవుట్ కాలేదు.



## గ్లోబల్ చెస్ టోర్నీలో..

# ప్రణవ్‌కు టైటిల్

**న్యూఢిల్లీ:** ఫుజైరా గ్లోబల్ చెస్ 2025 కిరీటాన్ని ప్రణవ్ వెంకటేష్ గెలుచుకున్నాడు. భారత వర్ధమాన స్టార్, ప్రస్తుత ప్రపంచ జూనియర్ ఛాంపియన్ ప్రణవ్ వెంకటేష్ ఫుజైరా గ్లోబల్ చెస్ 2025 సూపర్ స్టార్స్ టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా తన యువ కెరీర్‌లో మరో మైలురాయిని జోడించాడు. చెన్నైకి చెందిన 18 ఏళ్ల ఈ యువకుడు 9కి 7 పాయింట్లు సాధించాడు. తొమ్మిది రౌండ్లలో అజేయంగా నిలిచి తన సమీప ప్రత్యర్థుల కంటే పూర్తి ఆధిక్యతను సాధించాడు.స్పెయిన్ గ్రాండ్‌మాస్టర్ అలాన్ పిచోట్‌పై మంగళవారం జరిగిన నిర్ణయాత్మక చివరి రౌండ్ విజయంతో ప్రణవ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నాడు. ఈ పోటీలో, అతను నిహాల్ సరిన్, ఎడ్వర్డో ఇటురిజాగా బోనెల్లి, జోస్ ఎడ్వర్డో మార్టినెజ్ అల్కాంటారా, అమిన్ టబాటబాయి వంటి హెవీవెయిట్లను కూడా ఓడించాడు. అదే సమయంలో సనన్ స్జుగిరోవ్, అభిమన్యు మిశ్రా వంటి ఇతర అగ్ర పోటీదారులతో డ్రా చేసుకున్నాడు. పోటీలో ఉన్న ఇతర భారతీయులలో, ఆదిత్య మిట్టల్ బలమైన ముగింపుతో ఆకట్టుకున్నాడు, 5.5 పాయింట్లతో ఐదవ స్థానంలో మరియు టైబ్రేక్‌లలో ఆరవ స్థానంలో నిలిచాడు. ప్రణవ్‌తో జరిగిన మొదటి రౌండ్‌లోనే ఎదురుదెబ్బ తగిలిన గ్రాండ్‌మాస్టర్ నిహాల్ సరిన్, స్థిరమైన ఆటతో కోలుకుని 5.5 పాయింట్లతో ముగించాడు, కానీ 12వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

## ఆస్ట్రేలియాకు వరుస షాక్‌లు..

# పాట్ కమిన్స్ ఔట్



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ఒకేరోజు వరుసగా షాక్‌ల మీద షాక్‌లు తగిలాయి. ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టి20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కొద్దిసేపట్లోనే టెస్టు జట్టు కెప్టెన్, పరిమిత ఓవర్ల ఫార్మాట్లలో కీలక ప్లేయర్ అయిన పాట్ కమిన్స్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఆస్ట్రేలియా జట్టు వచ్చే నెలలో తొలుత న్యూజిలాండ్ పర్యటనకు వెళ్తుంది. అక్టోబర్ తొలి వారంలో 3 టి20లు, ఆ తరువాత అదే నెల 19నుంచి భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటి స్తుంది. ఈ పర్యటనలో 3 వన్డేలు, 5 టి20 మ్యాచ్‌లు జరుగుతాయి. నవంబర్ 21 నుంచి స్వదేశంలో ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల యాషెస్ సిరీస్ ప్రారంభమవుతుంది. అయితే, పాట్ కమిన్స్ న్యూజిలాండ్, భారత జట్టుతో జరిగే సిరీస్‌లకు అందుబాటులో ఉండడని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన చేసింది. కమిన్స్‌కు వెన్నెముక కింద భాగంలో సమస్య ఉన్నట్లు తెలిపింది. కమిన్స్ తిరిగి నవంబర్ 21 నుంచి జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో పాల్గొంటారు. ఆస్ట్రేలియా కీలకబౌలర్ మిచెల్ స్టార్క్ అంతర్జాతీయ టి20 క్రికెట్ రిటైర్మెంట్ ప్రకటించిన కొద్ది గంటలకే పాట్ కమిన్స్ వచ్చే రెండు సిరీస్‌లకు అందుబాటులో ఉండడని ఆస్ట్రేలియా తెలిపింది. వీరిద్దరూ ఆస్ట్రేలియా జట్టులో ప్రధాన బౌలర్లు. దీంతో ఇద్దరూ తుది జట్టులో లేకపోవటం ఆ బౌలింగ్ విభాగానికి ఇబ్బందికరమైన విషయమనే చెప్పొచ్చు.

# యుఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌కు ఒసాకా

## కోకో గౌఫ్ సంచలన ఓటమి



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2025లో ప్రపంచ ర్యాంకర్ కోకో గౌఫ్ సంచలన ఓటమి పాలయింది. అగర్ అలియాసిమ్‌లను కూడా ఓడించి నవోమి ఒసాకా విజయం సాధించింది. మంగళవారం జరిగిన యుఎస్ ఓపెన్ టెన్నిస్‌లో, రెండుసార్లు ఛాంపియన్ అయిన నవోమి ఒసాకా ప్రపంచ నంబర్ 3 కోకో గౌఫ్‌ను ఓడించి మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. ఆమె గౌఫ్‌ను 6-3, 6-2 తేడాతో ఓడించి ఫైనల్ ఎనిమిదో స్థానానికి చేరుకుంది. ఈ విజయంతో ఒసాకా నాలుగున్నర సంవత్సరాల తర్వాత గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు తిరిగి వచ్చింది. ఆమె విజయంతో, 27 ఏళ్ల ఒసాకా డబ్ల్యూటిఎ ర్యాంకింగ్స్‌లో టాప్ 20లో తన స్థానాన్ని తిరిగి పొందింది. క్వార్టర్స్ ఫైనల్‌లో ఆమె చెక్ రిపబ్లిక్‌కు చెందిన కరోలినా ముచోవాతో తలపడనుంది, ఆమె ఉక్రెయిన్‌కు చెందిన 27వ సీడ్ మార్టా కోస్ట్యుక్‌పై విజయంతో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో, ఫెలిక్స్ అగర్ అలియాసిమ్ ఆండ్రీ రుబ్లెవ్‌ను వరుస సెట్లలో ఓడించాడు. 25వ సీడ్ కెనడియన్ మూడు సంవత్సరాల తర్వాత తన మొదటి గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. అగర్ అలియాసిమ్ చివరి ఎనిమిది మందిలో ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డిమినార్‌తో తలపడతాడు. ఈ నెల 3న జరిగే క్వార్టర్ ఫైనల్లో నోవాక్ జొకోవిచ్ టేలర్ ఫ్రిట్జ్‌తో తలపడనున్నాడు. 24 సార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ అయిన ఈ జొకోవిచ్, జర్మనీకి చెందిన జాన్‌లెన్నార్డ్ స్ట్రఫ్‌పై 6-3, 6-3, 6-2 తేడాతో విజయం సాధించి రౌండ్ ఆఫ్ 16లో తన స్థానాన్ని బుక్ చేసుకున్న తర్వాత ఒకే సీజన్‌లో నాలుగు మేజర్‌లలో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న అతి పెద్ద వయస్కుడిగా నిలిచాడు.

# నేషన్స్ కప్‌లో.. భారత్‌కు పరాభవం



**న్యూఢిల్లీ:** సిఎఎఫ్ఎ నేషన్స్ కప్-2025లో ఇరాన్ చేతిలో భారత్ పరాభవం చెందింది. తజికిస్తాన్‌లోని హిసోర్‌లో జరిగిన నేషన్స్ కప్ గ్రూప్ దశ మ్యాచ్‌లో భారత్ జట్టు బ్లూ టైగర్స్ ఇరాన్‌తో 0-3 తేడాతో ఓడిపోయింది. తొలి నిమిషాల్లోనే భారత్ ప్లేయర్ ముహమ్మద్ ఆషిక్ కురునియన్ ఉత్సాహంగా ప్రారంభించినా, ఇరాన్ తమ ఆధీనంలోకి తెచ్చుకుని వరుస కార్నర్‌లను కొట్టింది. 23వ నిమిషంలో నిఖిల్ ప్రభు కొట్టిన షాట్ కార్నర్ తర్వాత వైడ్ అవ్వడంతో భారతదేశం అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకోగలిగింది. ఇరానియన్ ఒత్తిడి పెరుగుతున్నప్పటికీ, సందేశ్ జింగాన్ మరియు గుర్‌ప్రీత్ విరామ సమయానికి ఆట గోల్ లేకుండానే ఉండేలా చూసుకున్నారు. రెండవ అర్ధభాగంలో ఇరాన్ తన ఆధిపత్యాన్ని గోల్స్‌గా మార్చుకుంది. 59వ నిమిషంలో మొహమ్మద్ అమిన్ హజ్బావి ఇచ్చిన క్రాస్‌ను అమిర్‌హోస్సేన్ హుస్సేన్జాదేహ్ అందుకున్నాడు. అతను బాక్స్ లోపల నియంత్రణ సాధించి, గుర్‌ప్రీత్‌ను దాటి తక్కువ దూరం గోల్ చేసి స్కోరును 1-0తో ముగించాడు. భారత్ మరింత దాడి చేసే సెటప్‌కు మారే ప్రయత్నం చేసినా ఇరాన్ బెంచ్ బలం ఆటను వారికి అనుకూలంగా మార్చింది. 90వ నిమిషంలో అలిరేజా జహాన్‌బక్ష్ కొట్టిన షాట్‌ను గుర్‌ప్రీత్ సేవ్ చేశాడు, ఆ తర్వాత మెహదీ తరేమి మరో బ్లాక్ చేశాడు. కానీ అలీ అలిపూర్ చివరికి నెట్‌ను కనుగొని ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. కొన్ని క్షణాల తర్వాత, స్టాపేజ్ టైమ్‌లో, తరేమి స్కోర్‌షీట్‌ను సాధించాడు, పర్ఫెక్ట్ థ్రెడ్ పాస్‌ను పొంది ఇరాన్‌కు 3-0 విజయాన్ని అందించాడు.

## చారిత్రక కనిష్టానికి

# రూపాయి

## డాలర్ వర్సెస్ రూపాయి 88.14



**ముంబయి, సెప్టెంబరు 2:** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. విదేశీ పెట్టుబడులు భారీగా తరలిపోతుండటం, అమెరికా టారిఫ్‌ల ప్రభావంతో రూపాయి తీవ్ర ఒత్తిడికి గురవుతోంది. మంగళవారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి మరో 6 పైసలు బలహీనపడి 88.16 వద్ద సరికొత్త రికార్డు కనిష్ఠ స్థాయికి చేరింది.

ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి 88.14 వద్ద ప్రారం భమై, వెంటనే 88.16 స్థాయికి పడిపోయింది. నిన్న కూడా రూపాయి 88.10 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలోనే ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో 88.33 అనే అత్యంత కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. అమెరికా విధిస్తున్న అధిక టారిఫ్‌లు, విదేశీ పెట్టుబడిదారులు వెనక్కి తగ్గడం వంటి అంశాలు రూపాయి పతనానికి ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. ఈ పరిణామాలపై సిఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ ఎండి అమిత్ పబారి మాట్లాడుతూ, అమెరికా టారిఫ్‌ల వల్ల భారత ఎగుమతుల పోటీతత్వం దెబ్బతింటోంది. దీంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు వేచిచూసే ధోరణిలో లేరు. కేవలం గత మూడు ట్రేడింగ్ సెషన్లలోనే భారత ఈక్విటీల నుంచి 2.4 బిలియన్ డాలర్లు వెనక్కి వెళ్లిపోయాయి. ఇది కరెన్సీ, ఈక్విటీ మార్కెట్లలో తీవ్ర అస్థిరతకు కారణమవుతోందని వివరించారు.

సోమవారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) రూ.1,429.71 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించినట్లు ఎక్స్ఛేంజ్ డేటా స్పష్టం చేస్తోంది.

అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ 0.08 శాతం పెరగ్గా, బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 68.45 డాలర్ల వద్ద ఉంది.

నిపుణుల అంచనా ప్రకారం రూపాయికి 88.50 వద్ద నిరోధం, 87.50 వద్ద మద్దతు లభించే అవకాశం ఉంది.

# టెస్లాకు భారత్ మార్కెట్లో నిరాశే!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లాకు నిరాశే ఎదురైంది. ఆశించిన స్థాయిలో బుకింగ్స్ జరగలేదని సమాచారం. ఎన్నో అంచనాలతో భారత విపణిలోకి అడుగుపెట్టిన ఈ కార్లకు బుకింగ్స్ ఏమాత్రం పెరగలేదు. జులై నుంచి ఇప్పటి వరకూ మొత్తం 600 బుకింగ్స్ మాత్రమే వచ్చాయి. కంపెనీ అంచనాల కంటే ఇవి చాలా తక్కువ. భారత్‌లో టెస్లాకు అనుకున్నంత స్పందన రాలేదని కంపెనీభావిస్తోంది. టెస్లా భారత్‌లో ఈ ఏడాది 350 నుంచి 500 కార్లను డెలివరీ చేయాలని ప్లాన్ చేసుకుంది. ఇందు కోసం మొదటి బ్యాచ్ షాంఘై నుంచి ఈ నెల మొదట్లో భారత్‌కు చేరుకోవచ్చని సమాచారం. ఈ వాహనాల డెలివరీలను ప్రస్తుతానికి ముంబై, ఢిల్లీ, పుణే, గురుగ్రామ్ నగరాలకే పరిమితం చేయాలని కంపెనీ భావిస్తోంది. పూర్తి చెల్లింపుల తర్వాతే కార్లను డెలివరీ చేయనుంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్‌రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్ వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్ రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్‌రేంజ్ వెర్షన్ ఆన్‌రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. అయితే, భారత్‌లో సగటు ఎలక్ట్రిక్ కారు ధర రూ.22 లక్షలు ఉంది. టెస్లా మోడల్ వై ధర దాదాపు రూ.60 లక్షల వరకు ఉంది. టెస్లాకు బ్రాండ్ పేరు ఉన్నప్పటికీ ఎక్కువ ధర కారణంగా భారత మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతోంది.




# ఒక్కరోజులోనే లాభాల ఆవిరి!

**ముంబయి, సెప్టెంబరు 2:** భారత్ ఈక్విటీమార్కెట్లు మంగళవారం రెడ్‌సిగ్నల్ చూపించాయి. ఫ్యూచర్స్ ఆప్షన్స్ కాంట్రాక్టుల ముగింపు సమీపించడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఎన్ఎస్ఇ సూచీలన్నీ దిగువనే ముగిసాయి. గ్లోబల్ అనిశ్చితికి తోడు జిఎస్టీ మండలి ఈనెల 4వ తేదీ జరగనుండటంతో ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఎన్ఎస్ఇ 24650 మార్కువద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో 24,756.10కి చేరింది. తర్వాత అమ్మకాల వత్తిడి పెరగడంతో 24,600స్థాయిలోనే ముగిసింది. బ్యాంకులు, ఆర్థికరంగ కంపెనీల ఒత్తిళ్లు పెరగడం ఒకవైపు అయితే ఎఫ్ఎంసిజి, మెటల్ కౌంటర్లు కొంతమేర కొనుగోళ్ల మద్దతిచ్చాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెనెక్స్ 206.61 పాయింట్లు క్షీణించింది. 80,157.88 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ 45.45 పాయింట్లు క్షీణించి 24, 579.60 పాయింట్లవద్ద ముగిసింది. ఎంఅండ్ఎం 4.25శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.15శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.66 శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.27శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.64శాతం పెరిగాయి. బిఎస్ఇలో 2531 కంపెనీల షేర్లుపెరిగితే 1614 కంపెనీల షేర్లు క్షీణించాయి. మొత్తం 147 షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక పదేళ్ల బెంచ్‌మార్క్ రాబడులు 0.11శాతం క్షీణించి 6.578గానిలిచాయి. ఇక విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో భారత్ రూపాయి మరింత క్షీణించింది. 88.1650కి చెలామణి అయింది. చివరకు 88.10 వద్ద ముగి సింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ అక్టోబరు 3తేదీ నాటివి 0.16శాతం పెరిగి 104,949వద్ద స్థిరపడ్డాయి. యుఎస్ పదేళ్ల బాండ్లు 0.92శాతం పెరిగి 4.283శాతంగా ఉన్నాయి.కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు 2.02 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 69.50డాలర్లుగా నడిచింది. సెన్సెక్స్‌లో పవర్‌గ్రిడ్, ఎన్‌టిపిసి, టాటాస్టీల్, రిలయన్స్, బిఇఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎటర్నల్, ఐటిసి, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ లాభాల్లో ముగియగా.. టిసిఎస్, మారుతి, హెచ్‌సిఎల్ టెక్, ఎస్‌బిఐఎన్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ట్రెంట్, టాటా మోటార్స్, కొటక్ బ్యాంక్, ఏషియన్ పేయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్ఎం నష్టాల్లో ముగిశాయి.




# సీనియర్ సిటిజన్లకు ఎయిరిండియా సూపర్ ఆఫర్!

వాణిజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా సీనియర్ సిటిజన్లకు సూపర్ ఆఫర్ తెచ్చింది. 60 సంవత్సరాలు, ఆ పైన వయసు పైబడిన సీనియర్ సిటిజన్ ప్రయాణికులకు రాయితీలు ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలుకు ఈ డిస్కౌంట్లు వర్తిస్తాయమని పేర్కొంది. విమాన టికెట్లపై గరిష్ఠంగా 25 శాతం వరకు రాయితీలు ఇస్తామని తెలిపింది. అయితే, దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు వేరు వేరుగా ఉంటుంది. దేశీయ మార్గాల్లో విమాన ప్రయాణాలు చేసే సీనియర్ సిటిజన్లు ఫ్లైట్ టికెట్ బేస్ ధరలో 25 శాతం తగ్గింపు పొందవచ్చు. ఇందుకోసం సీనియర్ సిటిజన్ ఆప్షన్ ఎంచుకుని డిస్కౌంట్ పొందవచ్చు. ఒకసారి తేదీ మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది. 15 కిలోల వరకు అదనపు బ్యాగేజీ అనుమతిస్తారు. అలాగే ప్రోమో కోడ్ ఉపయోగించి యూపీఐ ద్వారా పేమెంట్లు చేస్తే దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలలో ఒక్కో ప్రయాణికుడికి అదనపు లబ్ధి చేకూరుతుంది. ఎయిరిండియా అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ఈ ప్రయోజనాలు పొందవచ్చు. అంతర్జాతీయ ప్రయాణాలకుసీనియర్ సిటిజన్ స్కీమ్ ద్వారా విమాన టికెట్ బేస్ ధరపై 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఎయిరిండియా తెలిపింది. ఎకానమీ నుంచి ఫస్ట్ కాస్ వరకు అన్నింట్లో ఈ రాయితీ వర్తిస్తుంది. ఒకసారి ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు. అయితే, ఛార్జీలు మారితే అదనపు ఛార్జీ చెల్లించాలి. అలాగే 10 కేజీల వరకు అదనపు లగేజీ అనుమతిస్తారు. లేదా ఎకానమీ, ప్రీమియం ఎకానమీల్లో23 కిలోలు ఉన్న రెండు బ్యాగులను తీసుకెళ్లవచ్చు. ఇక బిజినెస్ క్లాస్‌లో వెళ్లా వారు 32 కిలోల ఉన్న రెండు బ్యాగేజీలను తీసుకెళ్లవచ్చు. ఎయిర్ ఇండియా సిటీ లేదా ఎయిర్ పోర్ట్ టికెటింగ్ ఆఫీసులు, కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, ఎయిరిండియా వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా టికెట్లు కొనుగోలు చేయవచ్చు. సీనియర్ సిటిజన్ ఆప్షన్ ఎంచుకుని డేట్ ఆఫ్ బర్త్ నిరూపించే ఫోటో ఐడీ కార్డును చూపించాల్సి ఉంటుంది. టికెటింగ్, చెక్ ఇన్, బోర్డింగ్ వంటి సమయాలల్లో ఐడీ కార్డును సమర్పించాల్సి ఉంటుంది. ఐడీ కార్డులు లేకపోవడం, వయసు నిరూపించుకోలేకపోతే పెనాల్టీలు పడే అవకాశం ఉంటుంది. వన్ వే, రిటర్న్ బుకింగ్స్‌కు ఈ డిస్కౌంట్లు వర్తిస్తాయి.





## సిఇఒను తొలగించిన నెస్లే!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచ దిగ్గజ ఆహార ఉత్పత్తుల సంస్థ నెస్లే సంస్థ తమ సిఇఒ లారెంట్ ఫ్రీక్స్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించింది. తన కింద పనిచేసే ఒక ఉద్యోగితో రహస్యంగా ప్రేమాయణం నడిపినందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ స్పష్టంచేసింది. కిట్‌క్యాట్, మ్యాగీ, నెస్కేఫ్ వంటి బ్రాండ్లతో సుపరిచితమైన నెస్లే కంపెనీ అంతర్గతంగా విచారణ జరిపింది. ఛైర్మన్ పాల్ బల్కే, లీడ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ పాబ్లో ఇస్లా పర్యవేక్షణలో జరిగిన ఈ విచారణ అనంతరం, ఫ్రీక్స్‌ను తొలగించాలని బోర్డునిర్ణయించింది. కంపెనీ ప్రవర్తనా నియమావళిని (కోడ్ ఆఫ్ బిజినెస్ కండక్ట్) ఆయన ఉల్లంఘించినట్లు తేలిందని నెస్లే తెలిపింది. ఫ్రీక్స్ స్థానంలో కొత్త సిఇఒగా ఫిలిప్ నావ్రాటిల్‌ను నియమిస్తున్నట్లు బోర్డు వెంటనే ప్రకటించింది. ఇప్పటివరకు ఆయన నెస్లే అనుబంధ సంస్థ అయిన నెస్ప్రెస్సో బ్రాండ్‌కు సిఇఒగా బాధ్యతలునిర్వర్తిస్తున్నారు. కంపెనీ వృద్ధిప్రణాళికలను ముందుకు తీసుకెళ్లడంలో నావ్రాటిల్ సరైన వ్యక్తి అని బోర్డు విశ్వాసం వ్యక్తం చేసింది.

## ఉద్యోగుల వేతనాలు పెంచిన టిసిఎస్




**ముంబయి, సెప్టెంబరు 2:** దేశీయ ఐటీ సేవల కంపెనీల్లో అతిపెద్దదైన టాటా గ్రూప్ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తమ ఉద్యోగుల వేతనాలు పెంచింది. ఉద్యోగి పని తీరు, కేటగిరీని బట్టి 4.5 శాతం నుంచి 7 శాతం వరకూ వేతనాలు పెంచినట్లు కంపెనీ వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు సంబంధించిన ఇంక్రిమెంట్ లెటర్లను తమ సిబ్బందికి సోమవారం సాయంత్రం నుంచే టిసిఎస్ పంపించడం మొదలు పెట్టింది. ఈ పెంపు సెప్టెంబర్ నెల నుంచే వర్తిస్తుందని కంపెనీ తెలిపింది. ఈ ఏడాదిలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12 వేల మంది ఉద్యోగులను తొలగిస్తామని ఇటీవలే టిసిఎస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఐటీ, టెక్ రంగంలోని ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. అయితే, లేఆఫ్స్ ప్రకటనల వేళ తమ ఉద్యోగులకు జీతాలు పెంచుతూ వెంటనే అమలులోకి తీసుకురావడం గమనార్హం. సి3ఎ, దానికి సమానమైన గ్రేడ్లలో పని చేస్తున్న ఉద్యోగుల్లో అర్హులైన అసోసియేట్స్‌కు ఈ వేతన పెంపు ఉంటుందని ఉద్యోగులకు పంపించిన ఇంక్రిమెంట్ లెటర్లు, ఇమెయిల్స్‌లో టీసీఎస్ ఉన్నతాధికారులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ఏకంగా 12,261 మంది సిబ్బందిని తొలగించేందుకు సన్నాహాలు చేపట్టినట్లు టీసీఎస్ సీఈఓ కృతివాసన్ కొద్ది రోజుల క్రితమే వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా తమ ఆఫీసుల్లో పని చేస్తున్న ఉద్యోగులపై ఈ వేటు ఉంటుందని పేర్కొన్నారు. ఆతర్వాత 30 వేల మందికిపైగా తొలగిస్తున్నారని, కొత్త వారిని ఆన్‌బోర్డింగ్ జాప్యం చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. 12 వేల మంది వరకు మాత్రమే ఈ తొలగింపులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ అనిశ్చితులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలో మార్పుల కారణంగానే ఈ తొలగింపులు చేయాల్సి వస్తున్నట్లు టీసీఎస్ సిఇఒ కృతివాసన్ తెలిపారు. ఇతర ఐటీ, టెక్ కంపెనీలు సైతం టిసిఎస్ దారిలోనే నడిచి భారీ ఎత్తున లేఆఫ్స్ చేపట్టవచ్చని చెబుతున్నా ఇప్పటి వరకు దేశీయ కంపెనీల నుంచి లేఆఫ్స్ ప్రకటనలు రాకపోవడం గమనార్హం.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.